దిక్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

ఆదివారం, ఆగస్టు 09, 2026 | సంపుటి - 20 | సంచిక 312 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## మహిళా బిల్లుపై మాటల యుద్ధం

### కేంద్రమంత్రి కిరణ్ రిజిజుకు రాహుల్ కౌంటర్


న్యూఢిల్లీ : మహిళా రిజర్వేషన్ అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. 'ఎక్స్' సోషల్ మీడియా వేదికగా పరస్పరం స్పందించారు. మహిళా శక్తిపై రాహుల్ వ్యాఖ్యలను స్వాగతించిన రిజిజు.. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా మద్దతివ్వాలని కోరారు.



2

# ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

## 15 ఆగస్టున ప్రారంభించనున్న సిఎం



**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి జిల్లా పౌర సరఫరాల శాఖ సన్నద్ధమవుతోంది. స్మార్ట్ కార్డు విషయంలో దాదాపు 8 నెలల నుంచి ప్రభుత్వం చేసిన ఆలోచన ఎట్టకేలకు కార్యరూపం దాల్చనుంది. ఆగస్ట్ 15న సంగారెడ్డిలో సిఎం వీటిని ప్రారంభిస్తారు. ఈ స్మార్ట్ కార్డులతో బోగస్ కార్డుల ఎత్తివేత సులువవుతందని భావిస్తున్నారు. జిల్లాల వారిగా స్మార్ట్ కార్డు పంపిణీ అంశంపై శ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పౌర సర ఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పౌరసరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.**

నిజామాబాద్ : స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 15 నుంచి స్మార్ట్ కార్డులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభిస్తారు. అదేరోజున మిగతా జిల్లాల్లో కూడా ప్రజా ప్రతినిధులు కార్డుల పంపిణీని లాంఛనంగా చేపడతారు. అయితే పంపిణీ వేదికలు, ఏర్పాట్లు తదితర అంశాలపై ఈనెల 11 వరకు స్పష్టత రానుంది. 2లో



## నిరుద్యోగులంటే ఎందుకింత కక్ష

### సరూర్ నరగ్ ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే
### రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ హామీ మోసానికి నిదర్శనం
### ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్ : హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను ప్రభుత్వం అవమానించిందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. విద్యార్థులు, నిరుద్యోగులు అంటే ప్రభుత్వానికి ఎందుకింత కక్ష అంటూ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ.. 32 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు.

## సాగునీటి ప్రాజెక్టులకు 5వేల కోట్లు మంజూరు



### పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యం
### తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ : సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, ఆర్‌ఆర్ కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి 2లో

## హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాలు

### వేలదిగా తరలివచ్చిన నిరుద్యోగులు
### సరూర్ నగర్ స్టేడియంలో తోపులాట

హైదరాబాద్ : నగరంలోని సరూర్‌నగర్ స్టేడియం వద్ద తోపులాట జరిగింది. హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు పోటెత్తారు. శనివారం, ఆదివారం డ్రైవర్ల ఎంపిక ఉంటుందని హైడ్రా ప్రకటించింది. దీంతో ఇందులో పాల్గొనేందుకు నిరుద్యోగులు భారీగా తరలిరావడంతో తోపులాట జరిగింది. ఇటీవల హైడ్రా విడుదల చేసిన 150 డ్రైవర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ ప్రక్రియ తీవ్ర గందరగోళానికి దారి తీసింది. 2లో

## నిరుద్యోగ యువతపై ఇంత కాఠిన్యమా

### కాంగ్రెస్ అణచివేతకు ఇదే నిదర్శనం
### సరూర్‌నగర్ ఘటనపై మండిపడ్డ రాంచంద్రరావు



హైదరాబాద్ :

సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగ యువతపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం తీవ్ర బాధాకరమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ ఢిల్లీలో 'మొహబ్బత్ కీ దుకాణ్' అని గొప్పలు చెప్తూ, తెలంగాణలో మాత్రం ఉపాధి కోరిన యువతపై లాఠీలు ఝుళిపిస్తున్నారని విమర్శించారు. హైడ్రాలో కేవలం 150 ఖాళీల కోసం వేలాది మంది యువత తరలిరావడం రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ తీవ్రతకు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి సాక్ష్యమని రామచందర్ రావు అన్నారు. అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్, నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి, స్వయం ఉపాధికి రూ.10 లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని గుర్తు చేశారు.

తరువాయి 2లో



## ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

### సాగర్ నీళ్లు తాగడానికే సరిపోవు
### రైతులు ఆరుతడి పంటలనే వేయాలి
### సలహామండలి సమావేశంలో కోమటిరెడ్డి

నల్గొండ : ఎల్‌నినో కారణంగా ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీరు తాగునీటికే సరిపోతుందని, అంతేకాక పైనుంచి నీరు వచ్చే అవకాశం కూడా లేనందున రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి వేయకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఒకవేళ నాగార్జునసాగర్ నిండినప్పటికీ చెరువులు నింపే పరిస్థితి లేదని, ఇప్పటికే బోర్లలో కూడా గ్రౌండ్ వాటర్ తగ్గిపోతున్నందున కష్టకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు అండగా నిలబడి ఆరుతడి పంటలు వేసుకునేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్‌స్టోరేజీలో ఉందని, శ్రీశైలం నుంచి నీరు వచ్చినప్పటికీ పంటలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని, ఉన్న నీరు జూన్ 2027 వరకు తాగునీటికే సరిపోతుందని తెలిపారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు. ఏఎంఆర్‌పీ కూడా సగమే నిండిందని, గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని మంత్రి అన్నారు. కరువు వచ్చినప్పటికీ నల్గొండ జిల్లాకు శాశ్వతంగా 2లో

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



కలిదిండి : కైకలూరు నియోజకవర్గం కలిదిండి గ్రామంలో ఈ నెల 10వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందస్తు ఏర్పాట్లను శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి పార్థసారధి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండు హెలిప్యాడ్ , అగ్రికల్చర్ మార్కెటు కమిటీ కార్యాలయం ప్రక్కన ఖాళీస్థలంలో ప్రజావేదిక, అగ్రికల్చర్ మార్కెటు కమిటీ కార్యాలయం క్యాడరు మీటింగు సభాస్థలి, తదితర ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. రాష్ట్ర మంత్రితో పాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ముఖ్యమంత్రి భద్రతా అధికారులు, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన కలిదిండి మండలంలో "మీ భూమి-మీహక్కు'రాజముద్రతో రూపొందించిన పట్టదారు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు.

తరువాయి 2లో

## సాగునీటి కోసం రోడ్డెక్కిన కృష్ణా డెల్టా రైతులు

### రైతు సంఘం ఆధ్వర్యంలో కొత్తూరులో రైతుల రాస్తారోకో
### కృష్ణా డెల్టా ఆయకట్టు భూములకు గోదావరి జలాలు అందించాలి
### కృష్ణా డెల్టాను ఎడారిగా మార్చవద్దు. - కృష్ణా డెల్టా రైతుల డిమాండ్..

పెదపాడు : సాగునీటి కోసం కృష్ణా డెల్టా రైతాంగం రోడ్డెక్కారు.. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెదపాడు మండలం కొత్తూరులో పెదపాడు, దెందులూరు,ఏలూరు మండలాల కృష్ణా డెల్టా రైతులు, కౌలు రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. సాగునీరు ఇచ్చి పంటలు సాగు చేసుకునే అవకాశం కల్పించాలంటూ నినాదాలు చేశారు. రాస్తారోకోతో ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా పరిధిలోని కృష్ణా డెల్టా ఆయకట్టు భూములకు గోదావరి జలాలు అందించే అవకాశం ఉన్నా ప్రభుత్వం,అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదని విమర్శించారు. కృష్ణా డెల్టా ఆయకట్టు భూములకు గోదావరి జలాలు అందించాలని డిమాండ్ చేశారు. గోదావరి ప్రధాన కాలువకు అదనపు జలాలు విడుదల చేసి పోణంగి పుంత కాలువ ద్వారా ఏలూరు రూరల్ మండలం కృష్ణా డెల్టాకు 10 వేల ఎకరాలకు 2లో

## మహిళా బిల్లుపై మాటల యుద్ధం

దీనికి ఘాటుగా బదులిచ్చిన రాహుల్.. మహిళలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచేందుకు అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు.వీడియోపై రిజిజు స్పందిస్తూ.. 'కాంగ్రెస్ పార్టీలో ఇది సానుకూల సందేశంగా కనిపిస్తోంది. రాహుల్ వైఖరిలో మహిళల విషయంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది' అని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఇదే సమయంలో మహిళా రిజర్వేషన్ అంశాన్ని ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఎలాంటి షరతులు లేకుండా మద్దతివ్వాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. రిజిజు వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ వెంటనే స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును 2023లోనే పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించిందని గుర్తుచేశారు. 'పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా మీకంటే ఈ విషయం బాగా ఎవరికి తెలుస్తుంది? మహిళా రిజర్వేషన్ చట్టం–2023 కాంగ్రెస్ పూర్తి మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదమైంది. అయినా మూడేళ్లు గడిచినా ఎందుకు అమలు చేయలేదు? ఇప్పుడు దాన్ని డీలిమిటేషన్‌తో అనవసరంగా ఎందుకు ముడిపెడుతున్నారు?' అని ప్రశ్నించారు. మహిళలకు రిజర్వేషన్ కల్పించే 2023 చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ విడుదల చేసిన ఈ వీడియోలో మహిళల సామర్థ్యంపై విస్తృతంగా ప్రసంగించారు. దేశంలోని మహిళల శక్తి ఇంకా పూర్తిస్థాయిలో బయటకు రాలేదన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే మహిళలు తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తం చేయాలని, తమకు నచ్చిన రంగాల్లో ముందుకు సాగేందుకు అవకాశం ఉండాలని పేర్కొన్నారు. మహిళలు.. వ్యాపారం, రాజకీయాల్లో రాణించడమే కాకుండా.. ఇళ్లలోనూ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పగలగాలని, సమాజంలో ఎలాంటి భయం లేకుండా తిరగగలగాలని చెప్పారు. పితృస్వామ్య భావజాలం, మహిళలపై ఉండే కఠిన నియంత్రణ నుంచి కొంత విముక్తి అవసరమని రాహుల్ అభిప్రాయపడ్డారు. మహిళా శక్తి, మహిళా రిజర్వేషన్ అంశాలపై రాహుల్ చేసిన వరుస వ్యాఖ్యల నేపథ్యంలో.. కేంద్రంతో కాంగ్రెస్ మధ్య రాజకీయ వాగ్వాదం మరోసారి తెరపైకి వచ్చింది.

## సాగునీటి ప్రాజెక్టులకు 5వేల కోట్లు మంజూరు

అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు. 2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణెళి లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

## అరుణాచల్‌పై చైనా కుట్రలకు చెక్

### అరుణాచల్ మ్యాప్‌ను విడుదల చేసిన భారత్

న్యూఢిల్లీ,ఆగస్ట్8 : భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్‌లో పలు ప్రాంతాలను తమవిగా చెప్పుకునే చైనాకు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది. ఆ రాష్ట్రంలోని నాలుగు మౌంటెయిన్ పాస్‌లు, ఒక సరస్సు సహా 27 కీలక ప్రాంతాలతో కూడిన సవివరమైన ప్రామాణిక మ్యాప్‌ను సర్వే ఆఫ్ ఇండియా విడుదల చేసింది. ఇరు దేశాల మధ్య సరిహద్దుకు సంబంధించి పూర్తి క్లారిటీతో ఈ మ్యాప్‌ను విడుదల చేసింది. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపుల తరువాత ఈ మ్యాప్‌ను ఖరారు చేసినట్టు హోంశాఖ తెలిపింది. తాజా మ్యాప్‌తో ప్రజలకు మరింత అవగాహన పెరుగుతుందని సర్వే ఆఫ్ ఇండియా చెప్పింది. మ్యాప్‌లో తాజాగా చేర్చిన 27 ప్రాంతాల్లో సరిహద్దున ఉన్న మూడు ప్రాంతాలకు (సుబన్‌సిరి జిల్లా) వ్యూహాత్మక ప్రాధాన్యం ఉంది. అదే జిల్లాలోని నాలుగు మౌంటెయిన్ పాస్‌లను కూడా మ్యాప్‌లో చూపించారు. ఈ ప్రాంతాలన్నీ మిలిటరీ మ్యాపుల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్నప్పటికీ సర్వే ఆఫ్ ఇండియా మ్యాపులో వీటిని స్పష్టంగా చూపించడమంటే చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చినట్టేనని సంబంధిత వర్గాలు తెలిపాయి. మ్యాపులో చూపించిన పలు ప్రాంతాల్లో చైనా, భారత్ దళాల మధ్య ఘర్షణలు జరిగాయి. అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ అని పిలిచే చైనా ఆ రాష్ట్రంలోని 23 ప్రాంతాలకు కొత్త పేర్లను ఖరారు చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ చర్యలతో క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పులు ఉండవని చైనాకు భారత్ అప్పట్లోనే గట్టి కౌంటర్ ఇచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగంగానే ఉంటుందని స్పష్టం చేసింది. చైనా, భారత్‌ల మధ్య సరిహద్దు రేఖ మెక్‌మెహన్ లైన్ టిబెట్, అరుణాచల్ ప్రదేశ్‌ను వేరు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అరుణాచల్ ప్రదేశ్‌లో 27 ప్రదేశాలకు భారత్ కొత్త పేర్లను పెట్టింది.  కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెడుతున్న నేపథ్యంలో.. దానికి కౌంటర్‌గా ఇండియా కూడా కొత్త పేర్లను ఖరారు చేసింది. భారతీయ మ్యాప్‌లో సుమారు 27 ప్రదేశాలను గుర్తించి .. వాటికి ఇండియా కొత్త పేర్లను పెట్టింది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లో ఆ ప్రదేశాలను గుర్తించారు. స్థానికులు గుర్తుపట్టే రీతిలో ఆ పేర్లను పెట్టినట్లు ప్రకటనలో తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెట్టడాన్ని భారత్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. వాస్తవాధీన రేఖ వెంట ఉన్న లాంగ్ జూ ప్రాంతం కూడా కొత్తగా పేరు పెట్టిన ప్రదేశంలో ఉన్నది. ఇక్కడే 1959లో ఇండియా, చైనా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ప్రాంతంలోకి చైనా దళాలు ఎంటర్ అయ్యాయి. లాంగ్ జూ సమీపంలో ఉన్న మాజా అనే గ్రామాన్ని కూడా కొత్త మ్యాప్‌లో మార్క్ చేశారు. ఇది అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో ఉన్నది. పర్వత ప్రాంతాలైన జో లా, రిజా లా, పుకుర్ లాతో పాటు బిసా గ్రామం కూడా కొత్త లిస్టులో ఉన్నది. హై ఆల్టిట్యూడ్ పాసేజ్‌లో థాగ్ లా ఉన్నది. 1962లో ఇదే ప్రాంతంలో భారత్, చైనా మధ్య ఘర్షణ జరిగింది. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని కూడా అధికారికంగా మ్యాప్‌లో గుర్తించారు. చాంగ్‌లాంగ్ జిల్లాలో ఉన్న జైరాంపూర్‌ను కూడా లిస్టులో పెట్టారు. సాంబో సరోవర్, బారా కుందన్, చోటా కుందన్, దాన్ బారి, ప్రిత్‌నగర్, తెరిత్నగర్, రామ్‌నగర్, జశ్వంత్ ఘర్, సాగర్, పద్మ, జ్యోతినగర్, బైసాకి ప్రాంతాలు కొత్త లిస్టులో ఉన్నాయి. షేర్ ఏ తప్పా స్మారకం, చోటా రూపక్, బారా రూపక్, శివాజీ నగర్, సున్పురా, కమలాంగ్ నగర్, కమలాంగ్ సాంక్చరీ, బుద్ధామందిర్ కూడా జాబితాలో ఉన్నాయి. అరుణాచల్ ప్రదేశాన్ని .. జాంగ్‌నాన్ అని చైనా పిలుస్తున్నది.

## మళ్లీ బంగారం ధరల పరుగు

హైదరాబాద్,ఆగస్ట్8 : గత కొద్దిరోజుల నుంచి బంగారం ధరలు మళ్లీ వరుసగా పెరుగుతూ పోతున్నాయి. కూడా బంగారం ధరలు పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 1090 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 1000 రూపాయలు.. 18 క్యారెట్ల బంగారంపై 820 రూపాయలు పెరిగింది. గుడ్ రిటర్న్ వెబ్‌సైట్ ప్రకారం.. ఉదయం 10 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,52,350 రూపాయల వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర 1,39,650 రూపాయల వద్ద.. 18 క్యారెట్ల బంగారం ధర 1,14,260 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

# ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

స్మార్ట్ రేషన్ కార్డు ఆకర్షణీయంగా ఉండనుంది. డ్రైవింగ్ లైసెన్స్, క్రెడిట్, డెబిట్ కార్డు సైజులో ఈజీగా వాలెట్‌లో పెట్టుకు నేలా ప్రభుత్వం రూపొందించింది. ఆధునిక సాంకేతిక విలువాలతో కార్డు ఆకర్షణీయంగా ఉంటుందని అధికా రులు అంటున్నారు. కొత్త కార్డుల దరఖాస్తు నిరంతర పక్రియ కావడంతో కార్డుల సంఖ్య పెరుగుతూనే ఉంటుంది.  నిజామాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న కార్డుల స్థానే కొత్త కార్డులను అందిస్తారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా అధికారులు జాబితాను సిద్దం చేశారు.

## నిరుద్యోగులంటేనే ఎందుకింత కక్ష

రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్ అయ్యిందంటూ ఫైర్ అయ్యారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకున్నారు. ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారు. ఇది నిరుద్యోగుల తప్పా లేక ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన మీ ప్రభుత్వం తప్పా అని అన్నారు. ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులను ముఖ్యమంత్రి స్థాయిలో 'క్రిమినల్ వేస్ట్' అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే 'యథా రాజా.. తథా అధికారులు' అన్న సామెత గుర్తుకొస్తోంది. అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరం. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు అని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా అని అన్నారు. నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్. నీ జాబ్ క్యాలెండర్ బోగస్. నిరుద్యోగులకు నువ్వు ఇచ్చిన హామీలు బోగస్. మీ పాలనలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతలో నిరాశ పెరుగుతోంది. నోటిఫికేషన్లు సక్రమంగా రాకపోవడం తో పీజీ, పీహెచ్డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీ పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.  ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులపై అనుచితంగా, అసభ్యంగా మాట్లాడిన అధికారులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. వారిని అవమానించినందుకు విద్యార్థి, నిరుద్యోగలోకానికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి' అంటూ ఎక్స్‌లో హరీశ్ రావు పోస్ట్ చేశారు. హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీ సందర్భంగా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద జరిగిన ఘటనలపై  హరీశ్ రావు 'ఎక్స్'వేదికగా స్పందించారు.  ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని.. ఉద్యోగాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు.

## ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

సాగునీరు అందించే ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు ఆగస్టు 2028 నాటికి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.  పనులు కొనసాగుతున్నాయని, ఏఎంఆర్‌పీ, ఎస్ఎల్‌బీసీ, బ్రాహ్మణ వె÷–లలెంల ద్వారా జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ కోసం ఎంతైనా ఖర్చు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. కరువు వచ్చినా, శ్రీశైలం డెడ్‌స్టోరేజీలో ఉన్నప్పటికీ ఎస్ఎల్‌బీసీ నుంచి సాగునీరు అందించవచ్చున్నారు. రాబోయే రోజుల్లో సూపర్ ఎల్‌నినో కారణంగా దక్షిణ తెలంగాణలో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. అందువల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా కష్టపడి పనిచేయాలని, ఇలాంటి కరువు పరిస్థితుల్లో రైతులకు అందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పంట మార్పిడిలో భాగంగా 33 వేల ఎకరాల్లో వరికి బదులు ఆరుతడి పంటలు వేయడం జరిగిందని మంత్రి తెలిపారు. అయితే దీన్ని లక్షన్నర ఎకరాల లక్ష్యంగా తీసుకుని రైతులతో ఆరుతడి పంటలు వేయించాలని ఆదేశించారు. జిల్లాలో 9 వేల ట్రాన్స్‌ఫార్మర్లపై ఉన్న ఓవర్‌లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన విద్యుత్ సామగ్రిని తెప్పిస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని, ఆరుతడి పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇకపై జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద రైతులు రెండు పంటలు వరి వేస్తున్నారని, దీనివల్ల భవిష్యత్తులో భూములు సారం కోల్పోయి ఎందుకూ పనికిరాకుండా పోతాయని మంత్రి అన్నారు. విపరీతంగా ఎరువులు వాడటం, నిరంతరం వరి సాగు చేయడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి పంటలు వేసుకోలేని పరిస్థితి వస్తుందన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా కూరగాయల పంటలు, ఉద్యాన పంటలు పండించాలని, ఆర్గానిక్ వ్యవసాయం చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాకు 5 వేల యూనిట్ల స్పిం÷–రక్లర్లు కావాలని అధికారులు కోరగా.. తక్షణమే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## సాగునీటి కోసం రోడ్డెక్కిన కృష్ణా డెల్టా రైతులు

పెదపాడు మండలం ఆయకట్టు భూములకు తూర్పు లాకులు వద్ద మోటార్లు పెట్టి తోడి సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దెందులూరు మండలం సీతంపేట ఛానల్ కు గోదావరి జలాలు మళ్లించాలని కోరారు. పట్టిసీమ,పులిచింతల నుండి కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయాలని కోరారు.కృష్ణా కేఈ కెనాల్, గోదావరి ప్రధాన కాలువలు సాగునీటి పారుదలకు ఇబ్బందులు ఉంటే యుద్ధ ప్రాతిపదికిన పూడిక తీసి గోదావరి జలాలు కృష్ణా నల్లా శివారు భూములకు అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో గోదావరి జలాలను కేఈ కెనాల్ ద్వారా కృష్ణాజిల్లాలోని తేలప్రోలు వరకు మళ్లించి కృష్ణా డెల్టాకు సాగునీరు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. చిత్తశుద్ధితో ప్రభుత్వం,అధికారులు వ్యవహరించి ఎల్ నినో తీవ్రత తగ్గుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్న నేపథ్యంలో కృష్ణా డెల్టాలో పంటల సాగుకు అవకాశం కల్పించాలని కోరారు. రైతులు, కౌలు రైతులు ఎకరాకు రూ. 10వేలు నుండి రూ. 15వేలు వరకు పెట్టుబడి పెట్టి వేసిన వరి నారుమళ్లు నాట్లను కాపాడాలన్నారు. కృష్ణా డెల్టాకు సాగునీరు ఇచ్చేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చి రైతులు,కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు సుదూర ప్రాంతాలకు వలస పోవాల్సిన దుస్థితి కల్పించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా రైతులు ఆవాల మోహన రావు, పల్లపోతు రెడ్డియ్య, బండి శ్రీనివాసరావు, తలారి జయరాజు, శలా సూరిబాబు, పంది వెంకటేశ్వరరావు, కడిమి సాంబశివరావు, చెదుగొండి సూర్యనారాయణ, ఆవాల వరప్రసాద్, శనగల సత్యనారాయణ, అలుగులు హనుమంతరావు, మల్లవరపు రాంబాబు, కడిమి రాజు, గోపాల వెంకటేశ్వరరావు, ప్రసాద్  తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు హైదరాబాద్ బోనాలు

### పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్,ఆగస్ట్8 : హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాలు ఆగస్టు 9, 10 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. లాల్ దర్వాజా, కార్వాన్ దర్బార్ మైసమ్మ, అంబర్‌పేట్ మహంకాళి, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు వెల్లడించారు. లాల్ దర్వాజా బోనాల నేపథ్యంలో పాతబస్తీలో ఆగస్టు 9వ తేదీన ఉదయం 6 గంటల నుంచి, 10వ తేదీన ఉదయం 9 గంటల నుంచి ఊరేగింపు ముగిసే వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. మదీనా ఎక్స్ రోడ్డు నుంచి ఇంజిన్ బౌలి (చార్మినార్, నాగుల్ చింతా మీదుగా) రహదారి బోనాల ఊరేగింపు పూర్తయ్యే వరకు పూర్తిస్థాయిలో ఈ రోడ్డును మూసివేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వివరించారు. ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలకు చార్మినార్, ఫలక్‌నుమా వైపు నో ఎంట్రీ ఉంటుందని తెలిపారు. వాహనదారులను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించినట్లు వెల్లడించారు. కార్వాన్ దర్బార్ మైసమ్మ బోనాల సందర్భంగా ఆగస్టు 8వ తేదీ రాత్రి 9 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ ఉదయం వరకు పురానాపూల్, జియాగూడ, టప్పాచబుత్రా పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. అంబర్‌పేట్ మహంకాళి ఆలయం వద్ద ఆగస్టు 9వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ మధ్యాహ్నం 12గంటల వరకు మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. బస్సులు, భారీ వాహనాలు అంబర్‌పేట్ ÷÷–లఓల్ల÷వర్ మీదుగా వెళ్లాలని సూచించారు. చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయం వద్ద ఆగస్టు 9, 10వ తేదీల్లో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. సీతాఫల్‌మండి, పద్మారావు నగర్ వైపు వాహనాలను మళ్లిస్తున్నట్లు చెప్పారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఎంతోకాలం యుద్ధంతో తీవ్ర నష్టం

### ఇరాన్ యుద్ధం నుంచి బయటపడడమే మేలు

### ట్రంప్‌నకు జనరల్ డాన్ కేన్ సహా ఇచ్చినట్లు ప్రచారం

వాషింగ్టన్,ఆగస్ట్8 :  గత ఐదు నెలలుగా ఇరాన్‌తో సాగిస్తోన్న యుద్ధం కారణంగా అమెరికా ఆయుధ నిల్వలు తరిగిపోతున్నాయని పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘర్షణలకు త్వరగా ముగింపు పలకాలని స్వదేశంలో డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే అగ్రరాజ్య జాయింట్ చీఫ్స్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్ ట్రంప్కార్యవర్గానికి కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో యుద్ధం నుంచి ఇకనైనా బయటపడాలని.. లేదంటే ప్రతికూల ఫలితాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. ఇరాన్‌తో యుద్ధం స్వల్పకాలికంగా ఉండాల్సింది. ఇప్పటికే అది ఆ దశను దాటేసింది. పశ్చిమాసియాలో ఘర్షణలు తీవ్రతరం చేయడానికి మనకు అందుబాటులో ఉన్న సైనిక చర్యలు ప్రతికూల ఫలితాలు ఇచ్చే ప్రమాదం ఉంది. కేవలం వైమానిక శక్తితోనే నిర్దేశిత లక్ష్యాలను మనం సాధించలేం. అందుకే ఇకనైనా, ఈ యుద్ధం నుంచి బయటకు వచ్చే మార్గాలను అన్వేషించాలని ట్రంప్ సలహాదారులకు డాన్ కేన్ ప్రైవేటుగా చెప్పినట్లు తెలుస్తోంది. ఇదే విషయం గురించి ఆయన పలువురు క్యాబినెట్ అధికారులు, సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తోనూ చర్చలు జరిపారట. ఇరాన్‌లో భూతల దాడులకు విముఖత చూపుతోన్న అధ్యక్షుడు ట్రంప్.. దానికి బదులుగా వైమానిక దాడులను మరింతగా పెంచుతామని ఇటీవల కాలంలో పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. ఈ హెచ్చరికలతో ఇరాన్‌ను ఒప్పందానికి తీసుకురావొచ్చని ఆయన విశ్వసిస్తున్నారు. అయితే, సుదీర్ఘకాలంగా వైమానిక దాడులు చేపడుతుండటంతో అగ్రరాజ్య ఆయుధ నిల్వలు భారీగా తగ్గిపోతున్నాయి. ఇప్పటికే 80 శాతం మిసైల్ డిఫెన్స్ సిస్టమ్ ఇంటర్‌సెప్టర్లు, దాదాపు సగం పేట్రియాట్ క్షిపణులు కరిగిపోయినట్లు ఇటీవల కథనాలు వచ్చాయి. అయితే, వీటిని ట్రంప్ కొట్టిపారేశారు. తమ వద్ద పెద్ద ఎత్తున ఆయుధ నిల్వలు ఉన్నట్లు పేర్కొన్నారు. అంతేగాక, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా.. భారీ సంఖ్యలో ఎ÷–లాంట్లు, ఫ్యాక్టరీలను రక్షణ రంగ కంపెనీలు నిర్మిస్తున్నాయని తన ట్రూత్ ఖాతాలో పోస్ట్ చేశారు. అయితే, క్షిపణుల సంఖ్య గురించి మాత్రం ఆయన కచ్చితమైన లెక్క చెప్పకపోవడం గమనార్హం.

## హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాలు

డ్రైవర్ పోస్టుల కోసం రాష్ట్రంలోని నలుమూల నుంచి వేలాది మంది నిరుద్యోగ యువత శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భారీగా సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకున్నారు. కేవలం 150 పోస్టులు ఉండగా.. ఊహించిన రీతిలో వేలాది మంది పోటెత్తడంతో స్టేడియం మొత్తం నిరుద్యోగులతో కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత, తోపులాట చోటుచేసుకుంది. గంటల తరబడి లైన్లలో వేచి ఉన్నప్పటికీ అధికారుల వైపు నుంచి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. కనీసం తాగడానికి మంచి నీరు కూడా ఏర్పాటు చేయకపోవడంతో లైన్లలో వేచి ఉన్న యువత.. నిర్వాహకుల తీరుపై ఆందోళనకు దిగారు. ఉద్యోగం కోసం జిల్లాలు దాటి వస్తే అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తించారంటూ నిరుద్యోగులు వాపోతున్నారు. వెంటనే స్థానిక పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం అభ్యర్థులకు టోకెన్ ఇచ్చి వెనక్కి పంపిస్తున్నట్లు తెలుస్తోంది. టోకెన్‌లో చెప్పిన టైమ్ ప్రకారం అక్కడకు వచ్చి ఈవెంట్స్‌లో పాల్గొనాలని నిర్వాహకులు చెబుతున్నారు.

## నిరుద్యోగ యువతపై ఇంత కాఠిన్యమా

అయితే రెండేళ్లు గడిచినా ఒక్క హామీనీ నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు. హామీలను నమ్మి ఓటేసిన యువతను రోడ్లపాలేసి, కనీసం ఆశతో వచ్చిన వారిపై పోలీసులతో దౌర్జన్యం చేయించడం అన్యాయమని రామచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ యువత ఆకాంక్షలపై అధికారంలోకి వచ్చారో, అదే యువత భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టివేసిందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం వచ్చిన అభ్యర్థులపై పోలీసుల ప్రయోగంపై కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు, యువతకు సమాధానం చెప్పాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారది

ముఖ్యమంత్రి  రాష్ట్రంలోని  ఏ గ్రామం పర్యటించినా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పట్ల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గత పాలకులు రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా విధ్వంసం సృష్టించారన్నారు.   రాష్ట్రంలో అందరి సంక్షేమం, అన్ని ప్రాంతాలు అభివృద్ధి, సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చి ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.  రెవెన్యూ శాఖలో చేసిన విధ్వంసం కారణంగా దానిని పునరుద్ధరించడానికి ఇన్ని నెలలు పట్టిందని, ప్రజలు ఆస్తులకు భరోసా, ప్రజలు జీవితాలకు విశ్వాసం కల్పించాలన్న కారణంగా రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు మీ ఆస్తిపై వారి బొమ్మలు వేసుకున్నారని, ఆస్తిమీది,  ఫోటో ఆయనది అన్నారు.  సరిహద్దు రాళ్లపై కూడా ఆయన బొమ్మ చెక్కించుకున్నారని, 77 ఏళ్ల చరిత్రలో ఇలాంటి వ్యక్తిని ఎప్పుడూ చూడలేదని అన్నారు. 2019–24 మధ్య జరిగిన వ్యవహారాలు కారణంగా పెద్ద ఎత్తున భూవివాదాలు వచ్చాయని, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలు నుంచి వచ్చిన అర్జీల్లో ఎక్కువ శాతం భూ సమస్యలేనని అన్నారు. అందుకే శాశ్వతంగా భూసమస్యల్ని పరిష్కారం చేసి భూమిని హక్కుగా మీకు కల్పించాలనే ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు.  గతపాలకులు ల్యాండు టైటిలింగు యాక్టు ద్వారా బెదిరించి మీ ఆస్తుల్ని కాజేయాలని చూశారని, మేము అధికారంలోకి వస్తూనే ఆ చట్టాన్ని రద్దుచేసి న్యాయం చేశామని అన్నారు. సచివాలయం లోనే భూమి రికార్డులకు సంబంధించిన వివరాలను సరిచేసుకునే అవకాశాన్ని కూడా స్వర్ణవార్డు, స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో చేసుకోవచ్చునని అన్నారు.  ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, జిల్లా, డివిజన్, మండల వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు,తదితరులు  పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం

### కార్పోరేట్‌కు దాసోహమంటున్న మోడీ

### సిపిఐ ప్రచారజాతాలో చాడ విమర్శలు

కరీంనగర్,ఆగస్టు8 : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ పెట్టుబడుదారులను ప్రోత్సహిస్తూ సామాన్య ప్రజలను పెనుభారం మోపుతుందని సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి అన్నారు. సీపీఐ ప్రచార జాతలో భాగంగా చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి, ఉల్లంపల్లి, కొండాపూర్, నవాబుపేట, సుందరగిరి గ్రామాల్లో ప్రచార జాతలో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్తో కలిసి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించి దేశ అభివృద్ధి ఉపాధి అవకాశాలు, ప్రజా సంక్షేమం సుపరిపాలన అందిస్తామని వాగ్దానం చేసినప్పటికీ ఏ ఒక్కటి అమలు చేయడం లేదని అన్నారు. నిత్యాసరాల పెంపు, పెట్రోలు డీజిల్ వంటగ్యాస్ ధరల పెంపుతో సామాన్యాలకు భారంగా మారిందన్నారు. రైతులకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకొస్తే దేశ వ్యాప్తంగా ఆందోళన నిర్వహించి కేంద్ర ప్రభుత్వం విధానాలను ఎండగడతామన్నారు. రైతులకు కనీసం మద్దతు ధర చట్టం తెస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. పండించిన పంటలకు కనీసం మద్దతు చట్టబద్ధత కల్పించాలని, మహిళా రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని, ధరల పెంపులను నియంత్రించాలని, నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల చట్టాలను పరిరక్షించుకోవాలని స్వయంగా సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ సమాన పనికి సమాన వేతనం కార్మికులకు అందించడంలో కేంద్ర విఫలమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అందే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# లోయలో పడ్డ బొలెరో వాహనం

## ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం

నైనిటాల్,ఆగస్ట్8 : ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బొలెరో వాహనం లోయలో పడ్డ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. శుక్రవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. దేవ్‌ప్రయాగ్ నుంచి పౌరీ వెళుతున్న బొలెరో వాహనం శుక్రవారం సాయంత్రం సబ్దర్‌ఖల్ వద్ద ప్రమాదానికి గురైంది. రోడ్డు పక్క ఉన్న లోయలో పడిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే దేవ్‌ప్రయాగ్ పోలీసులు, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బొలెరోలో ఒకే కుటుంబానికి చెందిన 7 మంది ఉన్నారు. వాహనం లోయలో పడగానే తీవ్రగాయాలపాలై ఐదుగురు అక్కడికక్కడే చనిపోయారు. తీవ్రంగా గాయపడ్డ మరో ఇద్దరిని సహాయక సిబ్బంది దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఓ బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తున్నారు.

# మంగాపురం వద్ద వాచ్‌మెన్ దారుణ హత్య

## ఇంట్లోకి దూరి గొంతు కోసిన దుండగులు

చిత్తూరు,ఆగస్ట్8 : చిత్తూరు రూరల్ మండలం మంగాపురం వద్ద దారుణ హత్య కలకలం రేపింది. ఎన్‌ఆర్‌ఐ పట్టాభి నాయుడు ఇంటి వద్ద వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న ఆనందరావు (50)ను గుర్తుతెలియని దుండగులు కత్తితో గొంతు కోసి హత్య చేశారు. ఇంటి అద్దాలను నాటుబాంబుతో పగలగొట్టి లోపలికి చొరబడిన దుండగులు.. వాచ్‌మెన్‌పై దాడికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. చిత్తూరు డీఎస్పీ వెంకటనారాయణ ఘటనాస్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అసలు దుండగులు ఇంట్లోకి ఎందుకు చొరబడ్డారన్నది దర్యాప్తు చేస్తున్నారు. వాచ్‌మెన్ ఆనందరావును ఎందుకు హత్య చేయడం దొంగతనం కోసమే వచ్చారా  లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు గల కారణాలను నిగ్గు తేల్చేందుకు ఆధారాలను సేకరిస్తున్నారు. నిందితులను గుర్తించి పట్టుకునేందుకు పోలీసుల దర్యాప్తు ముమ్మరం చేశారు.

# చనిపోయిన ఏడాది తరవాత అస్తిపంజరం గుర్తింపు

## ఒంటరి మహిళ మృతిని గుర్తించని బంధువుల

బెంగళూరు,ఆగస్ట్8 : ఓ డూప్లెక్స్ ఇంట్లో మహిళ అస్థిపంజరం వెలుగుచూసిన సంఘటన కర్ణాటకలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బెంగళూరులోని బాగలగుంటే ఏరియాకు చెందిన 52 ఏళ్ల దాక్షాయణి హవనూర్ లేఅవుట్‌లోని డూప్లెక్స్ ఇంట్లో ఒంటరిగా ఉంటోంది. ఆమె భర్త ఉమేష్ 10 సంవత్సరాల క్రితం యాక్సిడెంట్‌లో చనిపోయాడు. కుమారుడు క్యాన్సర్‌తో ప్రాణాలు కోల్పోయాడు. దాక్షాయణికి ఓ కూతురు ఉంది. ఆమెకు చాలా కాలం క్రితమే పె÷-ళ్లైంది. ఒంటరిగా ఉంటున్న దాక్షాయణి సంవత్సరం క్రితం చనిపోయింది. ఈ ఏడాది కాలంలో కూతురు, అల్లుడు ఆ ఇంటికి రాకపోవటంతో దాక్షాయణి చనిపోయిన సంగతి బయటపడలేదు.  సమాచారం అందుకున్న బాగలగుంటే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆస్థిపంజరాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మహిళ మరణానికి గల కచ్చితమైన కారణాలు తెలుసుకునే పనిలో పడ్డారు. అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీటీడీసీ ఆధ్వర్యంలో టూర్ ప్యాకేజీ

## విజయవాడ - వాడపల్లి- విజయవాడ ఒక రోజుటూర్

## జండా ఊపి ప్రారంభించిన ఏపీటీడీసీ జనరల్ మేనేజర్ టి.ఎస్.వి. నారాయణ

విజయవాడ, ఆగస్టు 8 : రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ఆధ్వర్యంలో  విజయవాడ- వాడపల్లి - విజయవాడ వాహన బస్సును శనివారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా  ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ కేంద్రం వద్ద ఏపీటీడీసీ జనరల్ మేనేజర్  టి.ఎస్.వి. నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. భక్తులకు, పర్యాటకులకు అధునాతన సౌకర్యవంతమైన రవాణా, ఆహార వసతులతో ప్రణాళికాబద్ధమైన తీర్థయాత్ర అనుభవాన్ని అందించటంలో భాగంగా ప్యాకేజీని రూపకల్పన చేసినట్లు ఆయన అన్నారు. ప్రతీ శనివారం ఉదయం 4 గంటలకు ప్రారంభమై రాత్రి 7 గంటలకు తిరిగి విజయవాడ చేరుకుంటామన్నారు. ప్యాకేజీ ధర పెద్దలకు రూ. 1,160/-, పిల్లలకు రూ. 1,000/- గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రుసుములో బస్సు రవాణా ఛార్జీలతో పాటు ఉదయం అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన వసతి కలిగి ఉంటాయని అన్నారు. ఆలయ దర్శనం టికెట్ ఛార్జీలను పర్యాటకులే స్వయంగా భరించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రత్యేక యాత్రను సద్వినియోగం చేసుకోవాలనుకునే భక్తులు మరియు పర్యాటకులు  ఞఞ.ఖజ్ఞ్ఎ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో గానీ, లేదా విజయవాడ బందర్ రోడ్, లెమన్ ట్రీ హోటల్ పక్కన ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ వద్ద నేరుగా సంప్రదించి  తమ సీట్లను ముందుగానే బుక్ చేసుకోవాలని జనరల్ మేనేజర్  టి ఎస్ వి నారాయణ తెలిపారు.

# క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

**తెలంగాణ కోసం కొట్లాడిన మాకు తెలియదు**

**నీటి వాటాల విఽషయంలో తేడా వస్తే తెలంగాణ భగ్గుమంటది**

**నీళ్లు ఎత్తిపోయడం కూడా చేతకాని సిఎం రేవంత్ రెడ్డి**

## మీడియా సమావేశంలో మండిపడ్డ  బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,ఆగస్టు8 : క్షుద్రపూజలు అని చెప్పి క్షుద్ర రాజకీయాలు చేస్తున్నది కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్లం. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన వాళ్లం. క్షుద్ర రాజకీయాలు చేయవలసిన అవసరం తమకు లేదని వెల్లడించారు. అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ బాగుండాలని కోరుకుంటాం. కాంగ్రెస్ లాగా పార్టీ క్షుద్ర రాజకీయాలు మాకు తెలియదని పేర్కొన్నారు. హరీష్ రావు గుడికి పోతే తప్పా? ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయవచ్చా? కాంగ్రెస్ పార్టీలాగా మేడిగడ్డకు, చెక్ డ్యామ్‌లోనూ ధ్వంసం చేసి ఓట్లు దండుకోవాలని చూడలేదని ఆరోపించారు. నీళ్లు ఉన్నా కూడా రైతులను ఎండబెట్టే కాంగ్రెస్ సంస్కృతి బీఆర్‌ఎస్‌ది కాదని అన్నారు. కరెంటు ఉండి కూడా వ్యవసాయదారుడికి 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదు. ఏ సబ్ స్టేషన్‌కైనా రావడానికి మేము సిద్ధం. 24 గంటల కరెంట్ వస్తే ఇంకా ఎక్కడ ఉందో చెప్పాలి. కనీసం ఐదు, ఆరు సార్లు ప్రతిరోజూ కరెంట్ కోతలు అవుతున్నాయని విమర్శించారు. కోర్టులు చెప్పినా హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిని ప్రజాస్వామిక వాదులు గుర్తించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనా విధానాన్ని గుర్తించాలని, రేవంత్ రెడ్డి హిట్లర్ అని చెప్పుకున్నట్లే రాజ్యాంగ వ్యవస్థలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర లక్షల మందికి 58 జీవో ద్వారా పట్టాలు ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క పట్టా అయినా ఇవ్వలేదని, పైగా వేలాది మంది ఇళ్లను కూలగొట్టిందని ఆరోపించారు. హైదరాబాద్ లోని 10,000 ఎకరాల విలువైన భూమి పారిశ్రామిక భూముల విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్న 5 లక్షల కోట్ల స్కామ్ పైన రాష్ట్ర ప్రజలను జాగృతం చేస్తామని కేటీఆర్ వెల్లడించారు.



హిల్ట్ పాలసీ ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జేబులో వేసుకుంటుందో ప్రజలందరికీ అర్థమయ్యేలా లేఖల రూపంలో, ప్రజెంటేషన్ ల రూపంలో ప్రజల ముందు ఉంచుతామన్నారు. రైతులపై రేవంత్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదని తెలిపారు. తాము డిమాండ్ చేస్తేగానీ పంప్‌లు ఎందుకు ఆన్ చేయలేదని ప్రశ్నించారు. సీఎంకు ఎప్పుడు నీళ్లు ఎత్తిపోయాలో కూడా తెలియదని విమర్శించారు. హరీశ్‌రావు ఈ విషయంపై ప్రశ్నించినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సీఎం రేవంత్ దృష్టిలో భూమి అంటే రియల్ ఎస్టేట్ అని ఎద్దేవా చేశారు.కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదని  కేటీఆర్  హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వాన్ని అద్దు పెట్టుకొని తెలంగాణకు నీటి వాటాల్లో అన్యాయం చేస్తే, తెలంగాణ ఉద్యమానికి మించి మరొక ఆందోళన తెలంగాణలో వస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని నందినగర్‌లో మీడియాతో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. వచ్చేవారం జరిగే జీఆర్ఎంబీ సమావేశం ఎజెండా ఎందుకు అంగీకరించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం ఎజెండా పూర్తిగా తెలంగాణ హక్కులను కాల రాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కులను ఏ విధంగా కాపాడతారో రేవంత్, ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ వ్యతిరేకి ఆదిత్యనాథ్ దాస్ ని సలహాదారుగా పెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. తెలంగాణలో ఒక్క ఇంజనీర్ కూడా లేరా? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చెప్పుచేతల్లోకి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది. చంద్రబాబు చెప్పు చేతల్లో రేవంత్ రెడ్డి నడుస్తున్నాడు. రేవంత్ రెడ్డికి సిగ్గుంటే ఆదిత్యనాథ్ దాస్ ని తొలగించాలని డిమాండ్ చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలతో కొట్లాడిన తెలంగాణలో మరోసారి నీళ్ల దోపిడీకి తెలంగాణ గురవుతున్నదని, ఇదే జరిగితే కచ్చితంగా బీఆర్ఎస్ మరోసారి నీళ్ల కోసం ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉంటే ఈ సమావేశాన్ని బహిష్కరించాలని సూచించారు. నార్లాపూర్‌ను ముట్టడించి పంపులను ఆన్ చేస్తామని బీఆర్ఎస్ హెచ్చరికలకు ప్రభుత్వం దిగివచ్చి పంపులని ఆన్ చేసిందని వెల్లడించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి పాలమూరు నీళ్లు ఇచ్చే సోయి లేదు. వర్షాలు పడి పక్క రాష్ట్రం నీళ్లు ఎత్తి పోసుకుంటే ముఖ్యమంత్రికి పట్టింపు లేదు.

# సిఎన్‌జికి ప్రత్యామ్నాయంగా బయోగ్యాస్

## దేశీయంగా ఉత్పత్తి పెంచాలన్న లక్ష్యంలో కేంద్రం

## ఇంధన అవసరాలు తీర్చుకునేలా ప్రణాళికలు

న్యూఢిల్లీ,ఆగస్ట్8 : దేశంలో పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమాన్ని ప్రోత్సహించిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో సీఎన్‌జీలో కూడా బయోగ్యాస్‌ను మిళితం చేసి వినియోగదారులకు అందించేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం కేంద్ర మంత్రివర్గం రూ.23,731 కోట్ల వ్యయంతో గోబర్ధన్ పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా దేశీయంగా కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తిని పెంచడంతో పాటు, దిగుమతి చేసుకునే సహజ వాయువుపై ఆధారపడటాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం. గోబర్ధన్ అంటే సేంద్రియ గ్యాస్.  ఈ పథకాన్ని 2027 నుంచి 2036 ఆర్థిక సంవత్సరాల మధ్య అమలు చేయనున్నారు. దేశవ్యాప్తంగా సేంద్రీయ వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ ఉత్పత్తిని భారీగా పెంచడం, ఆ గ్యాస్‌ను సీఎన్‌జీ నెట్‌వర్క్‌లో వినియోగించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. కంప్రెస్డ్ బయోగ్యాస్ ను పశువుల పేడ, పంట అవశేషాలు, పురపాలక వ్యర్థాలు, ఆహార వ్యర్థాలు, చెరకు కర్మాగారాల వ్యర్థాలు వంటి సేంద్రీయ పదార్థాల నుంచి ఉత్పత్తి చేస్తారు. శుద్ధి ప్రక్రియ అనంతరం ఈ గ్యాస్ రసాయనికంగా సహజ వాయువుకు చాలా దగ్గరగా ఉంటుంది. అందువల్ల ఇప్పటికే ఉన్న సీఎన్‌జీ, పీఎన్‌జీ  పంపిణీ వ్యవస్థల ద్వారానే దీన్ని సరఫరా చేయవచ్చు. ప్రభుత్వం ప్రకటించిన ఈ నిర్ణయంతో ప్రస్తుతం ఉపయోగిస్తున్న సిఎన్‌జి కార్ల యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బయో-గ్యాస్ రసాయనిక లక్షణాలు సహజ వాయువుకు సమానంగా ఉండటంతో వాహనాల్లో ఎలాంటి ఇంజిన్ మార్పులు లేదా హార్డ్‌వేర్ అప్‌గ్రేడ్ అవసరం ఉండదు. పెట్రోల్‌లో ఇ20 వినియోగానికి ప్రత్యేక ఇంజిన్ అవసరమైనట్లు గా, బయో-అఔఉ విషయంలో అలాంటి నిబంధనలు ఉండవు. ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం నగర గ్యాస్ పంపిణీ సంస్థలకు బయోగ్యాస్ మిశ్రమం తప్పనిసరి కానుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో 3 శాతం బయోగ్యాస్ మిశ్రమంతో ప్రారంభించి, 2027-28లో 4 శాతానికి, 2028-29 నుంచి 5 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.  పథకం అమలుతో దేశీయంగా బయో-గ్యాస్ ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. రాబోయే దశాబ్దంలో బయోగ్యాస్ ఉత్పత్తి దాదాపు 10 రెట్లు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో విదేశాల నుంచి సహజ వాయువు దిగుమతులపై ఆధారపడటం తగ్గి, దేశ విదేశీ మారక వ్యయాన్ని కూడా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.్గ÷ింద్రీయ వ్యర్థాలను వినియోగించి ఇంధనం ఉత్పత్తి చేయడం వల్ల వ్యర్థాల నిర్వహణ మెరుగుపడటమే కాకుండా, పర్యావరణ కాలుష్యం కూడా తగ్గే అవకాశం ఉంది. అదే సమయంలో రైతులకు పంట అవశేషాలు, పశువుల పేడ వంటి వనరుల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశాలు కూడా ఈ పథకం ద్వారా ఏర్పడనున్నాయి. దేశంలో స్వచ్ఛమైన ఇంధన వినియోగాన్ని పెంచే దిశగా గోబర్ధన్ పథకం కీలక అడుగుగా భావిస్తున్నారు.

# డిలిమిటేషన్‌పై తమిళనాట ఆసక్తికర సన్నివేశం

## సిఎం విజయ్ నేతృత్వంలో అఖిలపక్ష ఎంపిల భేటీ

## ఉన్న ఎంపి సీట్లను అలాగే కొనసాగించాలని డిమాండ్

చెన్నై,ఆగస్టు8  : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 'డీలిమిటేషన్'  పక్రియపై తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర రాజకీయ ప్రాతినిధ్యం తగ్గకుండా అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ శనివారం చెన్నైలోని కలైవానర్ అరంగంలో తమిళనాడు ఎంపీలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. అయితే, రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన డీఎంకే, అన్నాడీఎంకేలతో పాటు పీఎంకే, డీఎండీకే ఈ భేటీని బహిష్కరించడం చర్చనీయాంశమైంది. పార్టీ రాజకీయాలకు అతీతంగా తమిళనాడు హక్కుల పరిరక్షణెళి లక్ష్యంగా కాంగ్రెస్, విసికె, సిపిఐ సిపిఎం, ఎండిఎంకె, ఐయూఎంఎల్ పార్టీలకు చెందిన దాదాపు 21 మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఈ భేటీలో పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా లోక్‌సభ స్థానాల సంఖ్యను 543 వద్దే ఉంచాలని ఈ సందర్భంగా ఎంపీలు డిమాండ్ చేశారు. తమిళనాడుకు ప్రస్తుతం ఉన్న 39 లోక్‌సభ స్థానాల కేటాయింపులో ఎలాంటి మార్పులు చేయకూడదని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా తమిళనాడు, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేశాయని ఎంపీలు గుర్తుచేశారు. ఇప్పుడు కేవలం జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల సంఖ్యను పెంచితే, జనాభా పెరిగిన ఉత్తరాది రాష్ట్రాలకు లబ్ది చేకూరి, దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం తీవ్రంగా తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమిళనాడు పాత్రను పార్లమెంట్‌లో తగ్గించే ఏ డీలిమిటేషన్ సూత్రాన్నైనా తీవ్రంగా నిరసిస్తామని, లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచితే అది ప్రభావవంతమైన పార్లమెంట్ కాబోదని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం పేర్కొన్నారు. తమిళనాడును ఇన్నేళ్లు పాలించిన డీఎంకే, అన్నాడీఎంకేలు రాష్ట్ర హక్కుల కోసం నిర్వహిస్తున్న భేటీకి రాకపోవడం విచారకరమని, వారికి రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యమని కాంగ్రెస్ ఎంపీలు ప్రవీణ్ చక్రవర్తి, విష్ణు ప్రసాద్ విమర్శించారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన 57 మంది ఎంపీలలో 36 మంది ఈ భేటీకి దూరంగా ఉండటం, విజయ్ ప్రభుత్వానికి స్పష్టమైన ఎజెండా లేదంటూ డీఎంకే ఆరోపించడం.. తమిళనాడు రాజకీయ సమీకరణాలను మరింత ఆసక్తికరంగా మార్చాయి.

# కార్మికుడి మృతదేహంతో ఆందోళన

బూర్గంపహాడ్,ఆగస్టు8 :    లారీ ప్రమాదంలో మృతి చెందిన ఐటీసీపీఎస్పీడీ కర్మాగారం కాంట్రాక్టు కార్మికుడు గుగులోత్ శ్రీరామ్  కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ కుటుంబ సభ్యులు, బంధువులు శనివారం ఐటీసీ గేటు వద్ద ఆందోళనకు దిగారు. విధులు ముగించుకుని వాహనంపై ఇంటికి వస్తున్న సమయంలో ఐటీసీ సమీపంలో లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొని అక్కడికక్కడే శ్రీరామ్ మృతిచెందాడు. యాజమాన్యం నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని మృతదేహంతో ఆందోళన చేపట్టారు. ఈ సంఘటన విషయం తెలుసుకున్న సర్పంచ్ గుగులోత్ కిషోర్‌నాయక్ ఐటీసీ గేటు వద్ద శ్రీరామ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబానికి అండగా ఉంటానని, ఐటీసీ యాజమాన్యం న్యాయం చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# మరింత విషమంగా మెడికో ప్రియాంక ఆరోగ్యం

## వెంటిలేటర్‌పై కొనసాగుతున్న చికిత్స

హైదరాబాద్,ఆగస్ట్8 : రాజమండ్రి మెడికో విద్యార్థిని ప్రియాంక ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. ప్రస్తుతం వెంటిలేటర్‌పై వైద్యులు ఆమెకు చికిత్స అందజేస్తున్నారు. ఇటీవల రాజమండ్రిలోని ప్రసాద్ ఆదిత్యామాల్‌లో స్కూటీపై వెళ్తున్న మెడికోలు డాక్టర్ ప్రియాంక, దుర్గవెంకటసాయిలను మద్యం సేవించిన కొందరు యువకులు కారుతో బలంగా ఢీకొట్టారు. ఈ నేపథ్యంలో ప్రియాంక తలపై నుంచి కారు వెళ్లడంతో బ్రెయిన్ డెడ్‌కు గురైంది. దీంతో విద్యార్థినిని హుటాహుటిన రాజమండ్రి నుంచి హైదరాబాద్‌కు తరలించగా.. కిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స కొనసాగుతోంది. గడిచిన ఆరో రోజులుగా ప్రియాంక మృత్యువుతో పోరాడుతోంది. మెడికో ప్రియాంక చికిత్సలో చివరి ప్రయత్నంగా నేడు అప్నియా పరీక్ష చేయనున్నారు. కోమాలో ఉన్న ప్రియాంక మెదడు పూర్తిగా పనిచేయడం ఆగిపోయిందా.. లేదా అని నిర్ధారించడానికి డాక్టర్లు కీలకమైన పరీక్ష చేయనున్నారు. ప్రియాంక బ్రెయిన్ డెడ్ అయిందా.. లేదా అనేది అప్నియా పరీక్షతో తెలుసుకోనున్నారు. ఆప్నియా పరీక్ష అనంతరం చివరి రిజల్ట్‌ను విద్యార్థిని తల్లిదండ్రులకు తెలియజేయనున్నారు. అంతేకాకుండా, ప్రియాంక ఆర్గాన్ డొనేషన్ చేసే విషయంపై తల్లిదండ్రులకు ఇప్పటికే పలు మార్లు కిమ్స్ వైద్యులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మెడికో చనిపోయిందని నిర్ధారిస్తే ఆర్గాన్స్ డొనేట్ చేసి ఇతరుల ప్రాణాలు కాపాడాలనే ఆలోచనలో ప్రియాంక కుటుంబం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఔటర్ వద్ద పిల్లర్‌ను ఢీకొన్న కారు

## ఇద్దరు టైల్స్ కార్మికుల దుర్మరణం

హైదరాబాద్,ఆగస్ట్8 : నగరంలో ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి గచ్చిబౌలి సమీపంలోని నియోపోలీస్ బ్రిడ్జ్ పిల్లర్‌ను టవేరా కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతులు రాజస్థాన్‌కు చెందిన కనైయాలాల్ (25), దేరామ్ (24)గా గుర్తించామని తెలిపారు. వీరిద్దరు టైల్స్ కార్మికులుగా పని చేస్తున్నారని చెప్పారు. ఇంద్రారెడ్డి నగర్ నుంచి నానక్‌రామ్‌గూడ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు.

# శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద

## పూర్తిస్థాయి జలమట్టానికి చేరువలో నీటిమట్టం

శ్రీశైలం,ఆగస్ట్8 : ఎగువన కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం ప్రాజెక్ట్‌కు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల నుంచి శ్రీశైలానికి 2,32,308 క్యూసెక్కుల వరద ప్రవహిస్తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 876.20 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 169.46 టీఎంసీలకు చేరింది. ఈ క్రమంలో అధికారులు కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుదుత్పత్తి చేసి 66,460 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,133 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 8 వేల క్యూసెక్కులు, హంద్రీనీవా ఎత్తిపోతల పథకానికి 875 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కాగా, కృష్ణా నదిలో వరద ప్రవాహం పరవళ్లు తొక్కుతున్నా సాగర్‌కు విడుదల కావడం లేదు. ఒకవైపు కృష్ణా, భీమా నదులు పొంగిపొర్లుతూ శ్రీశైలం వైపు పరుగులు తీస్తుంటే రాష్ట్ర సర్కార్ పాలమూరు ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులకు నీటిని ఎత్తిపోయకుండా దోబూచులాడుతున్నదన్న విమర్శలు ఉన్నాయి. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి నాలుగు మోటర్లు సిద్ధంగా ఉన్నాయి. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో మరో నాలుగు మోటర్లతో కూడా నీటిని ఎత్తిపోయొచ్చు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రెండు ప్రాజెక్టులకు నీటిని వదలకుండా కృష్ణా జలాలను వృథాగా దిగువకు వదిలిపెడుతున్నదని పాలమూరు నేతలు మండిపడుతున్నారు. ఇదిలావుంటే తుంగభద్ర జలాశయానికి  వరద ప్రవాహం తగ్గుముఖం పట్టిందని టీబీ డ్యాం బోర్డు అధికారులు తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు 42,114 క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో కొనసాగింది. ప్రస్తుతం డ్యాంలో 1,623.68 అడుగులకు గాను 72.26టీఎంసీల నీటి నిల్వ ఉందన్నారు. తాగునీటి అవసరాలు కోసం వివిధ కాల్వలకు 1,514 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగునీటి విడుదలపై ఈనెల 11 తేదీన కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

# గూఢచర్యం కేసులో పోలీసుల అదుపుతో వింగ్ కమాండర్

## హనీట్రాప్‌త్‌ఓ లోబర్చుకున్న పాక్ మహిళ

## ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

న్యూఢిల్లీ,ఆగస్ట్8 : పాక్ కోసం గూఢచర్యానికి పాల్పడ్డ భారత ఎయిర్‌ఫోర్స్ వింగ్ కమాండర్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం మే నెలలోనే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉదంతం వెనుక భారీ గూఢచర్య నెట్‌వర్క్ ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. పాక్ నిఘా ఆఫీసర్లు పన్నిన హనీట్రాప్‌లో వింగ్ కమాండర్ పడ్డాడని చెప్పాయి. నిందితుడిపై అప్పటికే కొంతకాలంగా నిఘా పెట్టి ఆపై పోలీసులకు సమాచారం అందించామని ఎయిర్‌ఫోర్స్ ప్రతినిధి తెలిపారు. వ్యక్తిగత జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న వింగ్ కమాండర్ హనీట్రాప్‌లో పడ్డట్టు పోలీసులు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో పరిచయమైన ఒక మహిళ అతడి పరిస్థితిని ఆసరాగా చేసుకుని గుఢచర్యానికి ఉసిగొల్పింది. 'చాటింగ్‌తో వాళ్ల పరిచయం మొదలైంది. ఆ తరువాత వీడియో కాల్స్ చేసుకున్నారు. అతడికి నమ్మకం కలిగించాక ఆమె మిలిటరీ కదలికల సమాచారం, ఫొటోలను కోరిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మహిళ కోరిక మేరకు కీలకమైన సమాచారం, డాక్యుమెంట్స్‌ను వింగ్ కమాండర్ డిజిటల్ మాధ్యమాల ద్వారా షేర్ చేశాడు. ఆ తరువాత ఆమె సూచనలతో అతడు తన సహోద్యోగి ఫోన్‌లో స్పైవేర్ కూడా ఇన్‌స్టాల్ చేశాడు. రిమోట్‌గా డివైజ్‌లోని సమాచారాన్ని తస్కరించేందుకు, లోకేషన్ డేటాను తెలుసుకునేందుకు, ఫోన్ కాల్స్‌ను వినేలా స్పైవేర్‌ను డిజైన్ చేశారు. పాక్‌లోని హ్యాండ్లర్ల సూచనల ప్రకారం మహిళ ఆ వింగ్ కమాండర్‌ను ఉచ్చులోకి దింపినట్టు గుర్తించారు.

# సంపాదకీయం

## బొద్దింకల వేటలో రాహుల్ !

బొద్దింకలను బుట్టలో వేసుకోవడమెలా? ఇప్పుడు ఇదే ఆలోచనతో కాంగ్రెస్ అప్రకటిత అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రయత్నంలో తను ఉన్నారని చెప్పాలి. బొద్దింకలకు మద్దతుగా ఆయన కార్యక్రమాలు చేస్తున్నారు. నిజానికి ఈ బొద్దింకల వెనక కాంగ్రెస్ పార్టీ కూడా ఉందన్న టాక్ ఒకటి రాజధానిలో చక్కర్లు కొడుతోంది. మోడీని పడగొట్టాలంటే రాహుల్‌తో కావడం లేదు. ఆయన జనం దగ్గర పెద్దగా ప్రతిష్టను సంపాదించలేకపోయారు. యూపిఎ ప్రభుత్వం ఓడినప్పటి నుంచి నానా కష్టాలు పడ్డా లాభం లేకుండా పోతోంది. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని బాగా ప్రచారం చేయడంతో గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కొంత పుంజుకుంది. అయితే ఇది రాహుల్ నాయకత్వాన్ని పుంజుకునేంతగా మాత్రం కాదు. ఇప్పుడు ఇటీవల దేశంలో ఓ కుదుపు కుదిపిన బొదింకలను బుట్టలో వేసుకునే ప్రయత్నం లో ఉన్నారు. వారి ఆందోళనకు మద్దతుగా పార్లమెంట్‌లో పోరాడుతున్నారు. అలాగే వారితో కలసి పని చేసేందుకు ఉత్సాహ పడుతున్నారు. ఇటీవల ఉద్యమంలో పాల్గొన్న కొందరు విద్యార్థులతో కలసి మీడియా ముందుకు వచ్చారు. ప్రయాగ్ రాజ్‌లో జెన్‌జీలతో కలసి ఆందోళనకు పిలుపునిచ్చారు. ఇవన్నీ కూడా ఓ క్రమపద్ధతిలో మోడీని ఢీకొనేందుకు చేస్తున్న ప్రయత్నాలుగా గుర్తించాలి. తాజాగా రైతులు కూడా మళ్లీ రోడ్డెక్కబోతున్నారు.ఈ ఇద్దరిని కలిపితే వాలిలా తన బలం కూడా పెరుగుతుందని భావిస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే ఇటీవల రాహుల్ తన ఆహార్యాన్ని కూడా మార్చారు. జీన్స్, టి షర్ట్‌తోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఖద్దరు బట్టలను ఉత్తికి అవతల పడేశారు. యువతరం మనసులో ఏముందో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీ విధానాలు, నినాదాలను సవరించుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితందీనిని రుజువు చేస్తోంది. ఎన్నికలు రాగానే సరికొత్త సంక్షేమ పథకాలను ప్రకటించి ఓటర్లకు డబ్బు పంచితే చాలన్న భావన ఇప్పటివరకు ఉండేది. తమిళనాడు ఎన్నికలు ఇందుకు భిన్నంగా ఫలితాలను ఇచ్చాయి. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ డబ్బు పంచకుండాఇ, పెద్దగా ప్రకటనలు చేయకుండా ద్రవిడ పార్టీలను దెబ్బతీసారు. తమిళనాడులో యువతను ఆకట్టుకోవడం ద్వారా విజయ్ అధికారంలోకి వచ్చారు. విజయ్ కూడా ద్రవిడ పార్టీలతో పోటీపడి సంక్షేమ పథకాలు ప్రకటించినా ప్రజలు వాటి గురించి పట్టించుకోలేదు. నిజానికి నేటి తరానికి చెందిన యువత కేవలం సంక్షేమ పథకాలను మాత్రమే కోరుకోవడం లేదు. ప్రభుత్వంలో జవాబుదారీతనం కోరుకుంటున్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం ఇప్పుడు లోపించింది. అధికార దుర్వినియోగం పెచ్చరిల్లింది. పాలకులు విలాసాలు పెరిగాయి. ప్రభుత్వాలలో ఏ స్థాయిలో కూడా జవాబుదారీతనం కనిపించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్క ఫైలు కూడా దానంతట అది కదిలే పరిస్థితి లేదు. లంచం ఇవ్వనిదే కాగితం కదలని పరిస్థితి. ఈ కారణంగానే ఈ దేశ యువతలో ఆశలు, ఆకాంక్షలతో పాటు నిరాశా నిస్పృహలు చోటుచేసు కుంటున్నాయి. అందుకే అవకాశం రాగానే మార్పును ఆహ్వానిస్తున్నారు. పరీక్షా పేపర్ల లీక్ విషయంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. తాము చేసే పనులే మంచివనే పరిస్థితికి మోడీ వచ్చేశారు. అందుకే ఆయన ప్రజల గుండెచప్పుడు వినలేకపోతున్నారు. జెన్‌జీ లంతా బొద్దింకల రూపంలో నిరసనలు తెలపడంతో కొంత సర్దుకున్నా, పూర్తిగా సర్దుకునేందుకు సిద్ధం కావడం లేదు. దీన్ని అవకాశంగా తీసుకుని రాహుల్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. అందుకే దేశంలోని రాజకీయ పార్టీలు బొద్దింకల పేరు ఎత్తగానే భయపడుతున్నాయి. నిన్నటి తరం ఆలోచనలతో, పాత చింతకాయ పచ్చడి విధానాలతో నడుస్తున్న పార్టీలకు ఎన్నికలలో నవతరం నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. యువతరంలో ఆశలు,ఆకాంక్షలు పెరుగుతున్న సమయంలోనే నిరాశా నిస్పృహలు కూడా వారిని కమ్మేస్తున్నాయి. బొద్దింకల ఢిల్లీ ఆందోళన ఇందుకు తాజా ఉదాహరణ. ఈ బొద్దింకలను పట్టేస్తే..మనకు తిరుగు లేదని అందరూ ఆలోచన చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఓ అడుగు ముందుకు వేసి వారికి మద్దతుగా పోరాట పంథా అవలంబిస్తున్నారు. పార్లమెంట్ లోపలా, బయటా ఇప్పుడు, విద్యార్థులు, యువత గురించి గట్టిగా మాట్లాడు తున్నారు. యవతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతాయని గుర్తించారు. ప్రధాని మోదీ కూడా సామాజిక మాధ్యమాల్లో యువతరం వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తదనుగుణంగా వ్యూహాలు రూపొందించుకోవాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుండి నడిపించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తర్వాత దేశాన్ని సుదీర్ఘ కాలం పరిపాలించింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానమంత్రులుగా పనిచేశారు. కాంగ్రెస్ నాయకుల పెడ ధోరణులు కారణంగా నేటి తరానికి దూరం అయ్యారు. పార్టీని ఎప్పటికప్పుడు యువతతో కనెక్ట్ చేసుకునే పనిని కాంగ్రెస్ నాయకులు చేయలేదు. విధానాలను, ఆలోచనలను సవరించుకొని నవీకరించుకోవడంలేదు. డెబ్బై అయిదేళ్లు పైబడిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్‌గాంధీ యువతను ఆకట్టుకోలేకపోయారు. ఆలస్యంగా అయినా ఇప్పుడు రాహుల్ యువత గురించి ఆలోచి స్తున్నారు. అయితే బొద్దింకల పార్టీ రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. కేవలం ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తామని అభిజిత్ దీప్కే ప్రకటించారు. ఈ క్రమంలో రాహుల్ బుట్టలో పడతారా లేక సొంతగా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తారా అన్నది మున్ముందు తేలనుంది. ఓ వైపు రాజ్యాంగం బుక్, మరోవైపు బొద్దింకల ఎజెండాతో ముందుకు సాగడం ద్వారా జాతీయ స్థాయిలో విజయం సాధించి అధికారం చేపట్టాలన్న లక్ష్యంతో రాహుల్ సాగుతున్నారు.

# రాష్ట్రంలో ముమ్మరంగా వ్యవసాయ పనులు



**పలుచోట్ల ఇప్పటికే దుక్కులు దున్నిన రైతులు**

**మరిన్ని వర్షాలు పడితే జోరుగా నాట్లకు అవకాశం**

నిజాబాద్ : ప్రస్తుత వాతావరణం చూస్తుంటే ఇంకా ఎండాకాలం కొనసాగుతున్నట్లుగా ఉంది. అడపాదడపా వర్షాలు పడుతున్నా పూర్తిస్థాయిలో వర్షాలు ఇంకా ప్రారంభం కాలేదు. తొలకరి సకాలంలో వచ్చినా విస్తృతంగా వర్షాలు పడడంలేదు. దీంతో ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు రైతులు సిద్దంగా ఉన్నారు. కొన్నిచోట్ల పత్తి నాటుకున్నారు. తొలకరి వర్షాలతో విత్తనాలు మొలకెత్తాల్సిన సమయమిది. మృగశిర కార్తె ప్రారంభంలోనే వర్షాలు కురియడం ఆనవాయితీ. అప్పుడే విత్తనాలు వేస్తారు. దుక్కులు దున్ని చాలా మంది రైతులు విత్తనాలు నాటుకునేందుకు సమాయత్తం అవుతున్నా తరుణంలో వర్షాలు మరింతగా పడాలని చూస్తున్నారు. కాల్వలు, ప్రాజెక్టుల్లోకి అప్పుడే నీరు చేరడం లేదు. చాలాచోట్ల ఎక్కువ మంది రైతులు వాణిజ్య పంట అయిన పత్తి పంటనే సాగు చేస్తారు. వర్షాకాలం ప్రారంభంలోనే రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్‌కు సిద్ధమయ్యారు. రైతులకు సాగునీరు, పెట్టుబడి పథకం,బీమా పథకం అమలు చేయడం, పండిన ధాన్యం కొనుగోలు చేయడం వంటి పథకాలు పక్కాగా అమలయితే దేశంలో కరువు కాటకాలు ఉండవంటున్నారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడరని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించుకుని, అమలు చేసుకుంటున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులను అధిగమించి ముందుకు సాగుతుంటే బిఆర్ఎస్ వాళ్లు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో మాదిరిగా రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా విత్తనాలు, ఎరువులు ముందుగానే స్టాక్ పెట్టుకుంటున్నామని పేర్కొన్నారు. పండిన పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నమని పేర్కొన్నారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని జూన్ మొదటి వారంలోనే తాకాయి. ఈ సారి రుతుపవనాలు త్వరగానే వచ్చాయి. ఈసారి జూన్ నుంచి సెప్టెంబర్ వరకు వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే చాన్స్ ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. జూన్‌లో నెలలో మాత్రం సాధారణ వర్షపాతమే నమోదు కానుందని తెలిపింది. వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో రాష్ట్రంలో ఉష్ణోగ్రలకు కాస్త తగ్గాయి. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల రాకతో పలు జిల్లాల్లో వానలు పడ్డాయి. ఉరుములు, మెరుపుతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి.

# ఇందిరమ్మ ఇళ్లకోసం లబ్ధిదారుల ఎదురుచూపు



**ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటామన్న మంత్రి**

**ఇల్ల నమూనాలను పరిశీలిస్తున్న ప్రభుత్వం**

ఖమ్మం,జూన్14 : తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రకటించినా, ఎన్నికల కారణంగా ఇంకా పట్టాలకు ఎక్కించలేదు. దీంతో ఇప్పుడు ప్రజలు తమకు ఇల్లు ఎప్ఉడు వస్తాయని ఎదురు చూస్తున్నారు. పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం కూడా కసరత్తు ప్రారంభించింది. ఇన్నాళ్లూ ఎన్నికల కోడ్ కారణంగా ముందు కదలని పక్రియను ఇప్పుడు వేగవంతం చేసి ప్రజలకు ఇచ్చిన హామీని ఇలబెట్టుకోవాలని చూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో పేదలకు ఇల్లు ఒకటి. ఇప్పటికే ప్రజాపాలన పేరుతో అర్హుల నుంచి అప్లికేషన్లు తీసుకున్నారు. అయితే ఇచ్చిన హామీని అమలు చేస్తామని గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పదేపదే హామీ ఇస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు కూడా ఇస్తామని అంటున్నారు. ఇందిరమ్మ ఇళ్లు కావాలని అభ్యర్థిస్తూ 83 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. వాటిని ఇప్పటి వరకు స్క్రూటీనీ చేయలేదు. ఇప్పుడు వాటిని వడపోసి అసలైన లబ్దిదారుల జాబితాను సిద్ధం చేయాల్సి ఉంది. ఓవైపు ఈ పక్రియ సాగుతుండగానే మరో వైపు అసలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎలా ఉండాలనే అంశంపై అధ్యయనం ప్రారంబిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డబుల్ బెడ్రూమ్ పేరుతో ఇళ్లు నిర్మించి ఇచ్చారు. ఇప్పుడు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. తాత్కాలిక బడ్జెట్‌లో కూడా దీనికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ పథకం కోసం రూ.7740 కోట్లు కేటాయించారు. అంతే కాకుండా ఈ పథకాన్ని కూడా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మంలో ప్రారంభించారు. ఈ పథకానికి హడ్కో వెయ్యికోట్ల రుణాన్ని కూడా మంజూరు చేసింది. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు ముందుక సాగలేదు. ఇప్పుడు వాటిని త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో వివిధ రాష్టాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ల నమూనాలు పరిశీలించనున్నారు. ఆయా రాష్టాల్లో లబ్దిదారుల ఎంపిక, ఇళ్ల నిర్మాణం, వాటి కోసం చెల్లిస్తున్న నిధులు అన్నింటిపై అధ్యయనం చేసి ఓ సరికొత్త మోడల్‌ను తయారు చేయనున్నారు. దాని ప్రకారం పథకాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ సర్కారు భావిస్తోంది. దీని కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ఏడాదికి నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన. దానికి తగ్గట్టుగానే నిధులు కేటాయిస్తోంది. ఐదేళ్లలో ఇరవై లక్షలకుపైగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నది ప్లాన్. ఒక్కో నియోజకవర్గానికి ఒక ఏడాదిలో 3500 ఇళ్లు నిర్మించనున్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తే వివాదాలు లేకుండా పక్రియ పూర్తి చేయవచ్చనే లోచన ప్రభుత్వం ఉంది. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను స్క్రూటీనీ చేసి లబ్దిదారులను ఎంపిక, ఇటు ఇళ్లపై అధ్యయనం అన్నీ మూడు నెలల్లో పూర్తి చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిశ్చయించింది. తాము ఇచ్చిన హామీ మేరకు ఇల్లను నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. జాగా ఉంటే 5 లక్షలు, లేనివారికి ఇళ్లు నిర్మించి ఇస్తామని అన్నారు.


# గ్రామాల్లో రాజకీయ సందడి

**ప్రజలకు కృతజ్ఞతలు చెప్పే పనిలో నేతలు**

హైదరాబాద్/అమరావతి : సార్వత్రిక ఎన్నికల ఘట్టం ముగియడంతో ఇరు తెలుగు రాష్టాల్లో మళ్లీ రాజకీయ సందడి మొదలయ్యింది. వచ్చేది స్థానిక ఎన్నికల కాలం కావడంతో ఛోటామోటా నేతలు ఇప్పటికే హడావిడి చేస్తున్నారు. ఎపిలో కొత్తగా ఎంపికయిన ఎమ్మెల్యేలు కూడా గ్రామాల బాట పడుతున్నారు. ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు. దీంతో తెలంగాణతో పాటు ఎపిలోనూ రాజకీయ సందడి మొదలయ్యింది. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో రాజకీయ పార్టీల సందడి జోరుగా కనిపించింది. అయితే అది ప్రచారమే కావడం వల్ల ఇప్పుడు అసలుసిసలుగా రాజకీయం ఉండబోతున్నది. ఇచ్చిన హామీల మేరకు ప్రజలు కూడా నిలదీసే పరిస్థితి కనిపిస్తోంది. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్, ఎంపిలు, ఎమ్మెల్యేలు ప్రజలకు దన్యవాద కార్యక్రమాలల్లో ఉన్నారు. జిల్లాల్లో ప్రజాక్షేత్రంలోకి వెళ్లి బలోపేతం కావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఒక్కో పార్టీ ఒక్కో పేరిట ప్రజల్లోకి వెళ్లి తమ వాణిని వినిపిస్తు న్నాయి. తెలంగాణ మొత్తం అభివృద్ధి చెందిందన్న ప్రచారంతో ప్రజలను బురిడీ కొట్టించిన బిఆర్ఎస్ నేతలు గ్రామాల్లో తలెత్తుకునే పరిస్థితి లేదు. ఎమ్మెల్యేలు జనంలో ఉండాలన్న అధికార పక్షం ఆదేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తున్నారు. తమ ప్రభుత్వాల పాలన, పార్టీ కార్యక్రమాలు, లక్ష్యాలు, పనితీరును వివరించడానికి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనపై వివరిస్తూ బీజేపీ నేతలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. గెలిచిన వారు ఎపిలో ప్రజలను నేరుగా కలుసుకునేలా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నారు.

# ధ్యానయోగం.. దైవమార్గం

ఆలోచనా ప్రవాహాన్ని ఒక ప్రత్యేకమైన వస్తువు మీద గానీ, ఒక భావం మీద గానీ,అవిచ్ఛిన్నమైన తైలధారగా స్థిరంగా ఉంచగలిగితే దానిని 'ధ్యానం' అంటారు.ధ్యానమంటే మనసు లోతును కొలిచే సాధనంగా నిర్వచిస్తారు తాత్త్వికులు. ఆలోచనల వెనుక అంతర్నిహితంగా దాగిఉన్న శక్తిని పరిశీలించటమే ధ్యాన లక్ష్యం. మరి ఈ ఆలోచనల వెనుక ఉన్నది ఏమిటి? అసలు ఎటువంటి ఆలోచనలు లేని మనసును ఊహించగలమా? ఎప్పుడూ మంచి చెడులు, తప్పు ఒప్పులనే పరస్పర విరుద్ధాలైన ద్వంద్వాల చుట్టూ పరిభ్ర మించే ఈ మనసు వెనుక ఉన్నది ఏమిటి? మనసును శోధించటం ద్వారా ఆలోచనలను పరిష్కరించటం, సమాధానపరచటం.. ఇదే ధ్యానం. క్రమక్రమంగా ధ్యానంలో పురోగమిస్తూ ఉన్నత స్థాయిని అందుకున్నప్పుడు ఈ మనసు మనం అనుకున్నంత చెడ్డదేమీ కాదని అవగతమవుతుంది. ధ్యానం సిద్ధించినప్పుడు మనసు నుంచి విషయవాసనలన్నీ తొలగిపోతాయి. అప్పుడు మనసు శుద్ధమై ఆధ్యాత్మిక పరిధిలోకి వస్తుంది. 'ధ్యానం చేసేవారికి దేహాభిమానం తొలగుతుంది. భగవంతుని సాక్షాత్కారం కలుగుతుంది. ఈ జన్మలోనే ముక్తిని పొందుతారు' అంటోంది వేదాంత పంచదశి. హృదయంలో బొటనవేలు పరిమాణంలో ఆత్మ ఉందని కఠోపనిషత్తు చెబుతుంది. నిరాకార నిర్గుణ పరమాత్మ ధ్యానం ఈ హృదయంలో చేయాలి. ఈ హృదయాకాశంలో జ్యోతిని పరమాత్మగానూ, ఆ జ్యోతి మధ్యలో ఉన్న చిన్న జ్యోతిని తన ఆత్మగానూ ధ్యానించాలని స్వామి వివేకానంద ఉద్ఘాటించారు. అలాంటి మహాత్ములు ఆత్మ, పరమాత్మలు ఒకటని చెప్పారు. అందుకే ఏకత్వాన్ని ధ్యానించాలి. హృదయాకాశంలో ద్వాదశ దళాల కమలంపై ఇష్టదేవత చిన్మయమూర్తి ఆసీనుడై ఉన్నట్లుగా భావించి ధ్యానించాలి. సగుణ ధ్యానం చేసేవారు అయిదు విషయాలు గుర్తుంచుకోవాలని ధ్యానసాధకులు చెబుతారు.



ఆధ్యాత్మికం

# దొంగల బీభత్సం.. తాళం వేసిన ఇళ్లల్లో చోరీలు

● వ్యాపారం పేరుతో పొద్దంత రెక్కి ● వరుస దొంగతనాలకు పాల్పడిన నిందితుడు అరెస్ట్ ● మంథని సీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం, రామగిరి పోలీసులు నిందితుడిని అరెస్ట్ ● అభినందించిన ఏసీపీ ఎం.రమేష్



రామగిరి, ఆగస్టు 08(ది క్రైమ్ న్యూస్):- తాళం వేసి ఉన్న ఇళ్లను పగటిపూట రెక్కీ చేసి,రాత్రి సమయంలో తాళాలు పగులగొట్టి బంగారు ఆభరణాలు, నగదును దొంగిలిస్తూ వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని మంథని సీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం, రామగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ మంథని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 08-08-2026న తాళం వేసి ఉన్న ఇళ్లను పరిశీలిస్తూ నడుచుకుంటూ తిరుగుతున్న నిందితుడిని రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్ తన సిబ్బందితో గస్తీ నిర్వహిస్తున్న సమయంలో గుర్తించారు. పోలీసులను చూసి నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు పట్టుకుని విచారించారు.అతని ప్రవర్తనపై అనుమానం రావడంతో తనిఖీ చేయగా,అతని వద్ద ఒక బటన్ కత్తి లభించింది. నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా, తాళం వేసి ఉన్న ఇళ్లలో దొంగతనాలు చేసేందుకు వచ్చినట్లు అంగీకరించడంతో పాటు గతంలో తాను, తన సహచరులతో కలిసి పాల్పడిన పలు దొంగతనాల వివరాలను వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు వనం రాము (36), తండ్రి: నరసింహ,తారక రామనగర్, జగిత్యాల జిల్లాకు చెందిన వ్యక్తి. ఇతనికి కందెల ఏ వనం కవితతో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.గతంలో గ్రామాల్లో తిరుగుతూ తల వెంట్రుకలు సేకరించి విక్రయిస్తూ జీవనం సాగించేవాడు. ఆ ఆదాయం కుటుంబ పోషణకు, ఇతర ఖర్చులకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడినట్లు ఏసీపీ తెలిపారు.నిందితుడు తన భార్య కవిత, జగిత్యాల రామనగర్‌కు చెందిన దాసరి రవి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన వనం పాపయ్య, అశ్వారావుపేటకు చెందిన తన తమ్ముడు వనం నగేష్‌తో కలిసి తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడేవాడని తెలిపారు.పగటిపూట వివిధ వాహనాల్లో గ్రామాల్లో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి,రాత్రి సమయంలో ఆయా ఇళ్లకు వెళ్లి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడేవారని పోలీసులు తెలిపారు. గతంలో రాయికల్, జగిత్యాల ప్రాంతాల్లో కూడా దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చినట్లు వెల్లడించారు. **పలు ప్రాంతాల్లో వరుస చోరీలు:** 10-10-2025: కల్వచర్లలో తాళం వేసి ఉన్న ఇంటి తాళం పగులగొట్టి రెండు బంగారు ఉంగరాలు,ఒక్కొక్కటి సుమారు ఒక తులం బరువున్నవి,ఒక చిన్న ఉంగరం,ఒక బంగారు కడియం,ఒక జత చెవి కమ్మలు,రూ.40,000 నగదును దొంగిలించారు. అనంతరం ఓడేడు వైపు వెళ్తూ మరో తాళం వేసి ఉన్న ఇంటిలోకి ప్రవేశించి బంగారు గాజులు, నల్లపూసల దండ,ఒక బంగారు పెద్దగొలుసు, మరో బంగారు గొలుసు తదితర ఆభరణాలతో పాటు రూ.1లక్ష నగదును దొంగిలించారు. 18-11-2025: ముత్తారం ప్రాంతంలో తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీకి ప్రయత్నించినప్పటికీ ఎలాంటి ఆభరణాలు లేదా నగదు లభించలేదు. అనంతరం కల్వచర్లలో మరో ఇంటి కబోర్డ్ తాళం పగులగొట్టి రూ.15,000 నగదును దొంగిలించారు. 25-01-2026: ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని బంగారు ఆభరణాలను దొంగిలించారు. 31-01-2026: ఖా 18 జ 8739 నంబర్ గల కిరాయి బెలోనో కారులో కల్వచర్లకు వెళ్లి తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీకి ప్రయత్నించినప్పటికీ ఆభరణాలు,నగదు లభించలేదు. 06-02-2026: ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిలోకి ప్రవేశించి బీరువాలోని వెండి, బంగారు ఆభరణాలను దొంగిలించారు. 13-03-2026: రత్నాపురం గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిలోకి ప్రవేశించి సుమారు 6 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.9,500 నగదును దొంగిలించారు. 15-04-2026: దొంగతనం చేయాలనే ఉద్దేశంతో పెద్దపల్లి ప్రాంతంలో తిరుగుతుండగా పోలీసులు గుర్తించడంతో నిందితుడు,అతని భార్య కవిత పారిపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా,రవి, పాపయ్య,నగేష్‌లు కల్వచర్లలో పోలీసులకు చిక్కేందుకు ప్రయత్నించిన సమయంలో ప్రధాన నిందితుడు అక్కడి నుంచి పారిపోయినట్లు విచారణలో వెల్లడించాడు. 02-06-2026: జూలపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిలోకి ప్రవేశించి బీరువాలోని బంగారు ఆభరణాలను దొంగిలించినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. దొంగిలించిన ఆభరణాలను తాకట్టు,విక్రయం ఓడేడు గ్రామంలో దొంగిలించిన నల్లపూసల గొలుసు, కల్వచర్లలో దొంగిలించిన బంగారు ఆభరణాలను జగిత్యాలలోని ముత్తూట్ పిన్‌కార్ప్ తన పేరుతో తాకట్టు పెట్టినట్లు నిందితుడు తెలిపాడు. వాటి ద్వారా వచ్చిన నగదును ఎన్నికల సమయంలో ఖర్చు చేసినట్లు వెల్లడించాడు.మరికొన్ని బంగారు ఆభరణాలను జగిత్యాల టవర్ సర్కిల్‌లో నగల దుకాణం నిర్వహించే గంగారం అనే వ్యక్తికి విక్రయించినట్లు, అయితే గంగారం కొన్ని నెలల క్రితం మృతి చెందినట్లు తెలిపాడు. ఆభరణాల విక్రయం ద్వారా వచ్చిన నగదులో కొంత మొత్తాన్ని రవి, పాపయ్య,నగేష్‌లకు ఇచ్చి, మిగిలిన మొత్తాన్ని తన భార్య ఖర్చులు,జల్సాలకు వినియోగించినట్లు వెల్లడించాడు.అలాగే ఓడేడు గ్రామంలో దొంగిలించిన రూ.1 లక్షతో పాటు గతంలో దొంగిలించిన నగదును కలిపి, ఆంధ్రప్రదేశ్‌లోని జంగారెడ్డిగూడెంకు చెందిన జగన్నాథం లక్ష్మణరావు వద్ద సెప్టిక్ ట్యాంకర్ కొనుగోలు కోసం రూ.రెండు లక్షలు చెల్లించినట్లు తెలిపాడు.నిందితుడి నుంచి మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని, దొంగతనాలకు సంబంధించిన ఆస్తి రికవరీతో పాటు ఇతర నిందితుల పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు.నిందితుడిని చాకచక్యంగా పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన మంథని సీఐ బి. స్వామి,రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ భార్గవ్, పోలీస్ కానిస్టేబుళ్లు డి.రమేష్,వి.అభిషేక్, బి.రాజ్‌కుమార్లను ఏసీపీ ఎం.రమేష్ అభినందించారు.

# యుఐడిఎఫ్ రుణం మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది....

**- యుసిఎఫ్ 840 కోట్లలో 630 కోట్లు రాష్ట ప్రభుత్వానివే - కరీంనగర్ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**కరీంనగర్ టౌన్, ఆగస్టు8(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్‌లో అభివృద్ధి పనులన్నీ కేంద్రం నిధులతోనే జరుగుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక సుడా మాజీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులలో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ 50 కోట్లలో మొత్తం నేషనల్ హౌసింగ్ బ్యాంక్ కు రుణం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని అందులో కేంద్రంది ఒక్క రూపాయి కూడా వాటా లేదని అర్బన్ చాలెంజ్ ఫండ్ 840 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వం 210 కోట్లు ఇవ్వగా హడ్కో రుణం 420 కోట్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని కేవలం 25 శాతం వాటా 210 కోట్లు మాత్రమే కేంద్రం ఇస్తుందని మొత్తం 840 కోట్లు కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్నట్టు పదే పదే ప్రచారం చేసుకుంటున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.స్మార్ట్ సిటీ బ్యాలన్స్ 140 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వ వాటా 70 కోట్లు జమ చేసిందని కేంద్ర ప్రభుత్వ వాటా 70 కోట్లు ఇవ్వకుండా మొండి చేయి చూపిందని వీటన్నింటి పై బండి సంజయ్ కుమార్ చర్చకు సిద్ధమా అని నరేందర్ రెడ్డి సవాల్ విసిరారు.యుఐడిఎఫ్ మార్గదర్శకాల కాపీని బండి సంజయ్ కి ఇస్తానని, తన కార్యాలయానికి వస్తే కేంద్ర బలగాలతో అడ్డుకునే ప్రయత్నం చేస్తారేమో అని, అందుకే వాటిని పోస్టులో పంపిస్తానని తెలిపారు. వాస్తవాలు ఈ విధంగా ఉంటే మొత్తం తామే అభివృద్ధి చేసుకుంటున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.గతంలో ఐదేళ్లపాటు బీఆర్ఎస్ లో ఉన్న ఓ నేతతో తిరిగి తనను విమర్శించడానికి ప్రయత్నిస్తే కుదరదు అని, గత ఐదేళ్లలో బండి సంజయ్ కరీంనగర్ కు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదు అంటూ విమర్శించిన విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. యుసిఎఫ్ కింద మొదటి విడత ఎంపికలో కరీంనగర్ ఉండేట్టు కృషి చేయడాన్ని తాము అభినందిస్తున్నామని కానీ మొత్తం నిధులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది అని చెప్పటాన్ని ఖండిస్తున్నామని నరేందర్ రెడ్డి అన్నారు.ఇప్పటికైనా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీల మేరకు కేంద్ర ప్రభుత్వం నుండి కరీంనగర్ అభివృద్ధికి నిధులు తీసుకురావాలని యువతకు నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా ఏదైనా ప్రాజెక్ట్ తీసుకరావాలని లేకపోతే కరీంనగర్ ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించు కున్నట్లుగా భావించవలసి వస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్, కార్పోరేటర్లు వరాల నర్సింగం, పర్వతం మల్లేశం, జగన్ రెడ్డి, నాయకులు పిట్టల రవీందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, లాయక్, కుర్ర పోచయ్య, ఎండి చాంద్, మామిడి సత్యనారాయణ రెడ్డి, బషీర్, భారీ, హనీఫ్, సాయిరాం, రమణా రెడ్డి,రాజ్ కుమార్, ఖలీల్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ డిపో నిర్మాణంలో నాణ్యత ఎక్కడ?

**నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణ పనులు...**

**నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి**

**సిపిఎం జిల్లా నాయకుడు కామ్రేడ్ కల్లెపల్లి అశోక్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బస్ డిపో నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని నాసిరకం మెటీరియల్‌తో నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకొని కాంట్రాక్టును రద్దు చేయాలని సిపిఎం జిల్లా నాయకులు కల్లేపల్లి అశోక్ డిమాండ్ చేశారు.శనివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న బస్ డిపో నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల్లో అనేక లోపాలు తమ దృష్టికి వచ్చినట్లు అశోక్ పేర్కొన్నారు.నిర్మాణంలో నాణ్యమైన కంకర, రాడ్లు, సిమెంట్‌ను నిబంధనల ప్రకారం ఉపయోగించాల్సి ఉండగా, పాత ఎంపీడీవో కార్యాలయం కూల్చివేతలో వచ్చిన కట్టుబడి వ్యర్థాలను నిర్మాణ పనుల్లో ఉపయోగిస్తున్నట్లు ఆరోపించారు. సిమెంట్, కంకర, రాడ్లను సరైన నిష్పత్తిలో ఉపయోగించకుండా బెడ్ నిర్మాణ పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు.పిల్లర్ల నిర్మాణంలోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, బెడ్ నుంచి రాడ్లు బయటకు కనిపిస్తున్నప్పటికీ వాటిని సరిచేయకుండా సిమెంట్ పూత పూసి లోపాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ప్రజల సొమ్ముతో నిర్మిస్తున్న బస్ డిపో పనుల్లో ఇలాంటి నిర్లక్ష్యం, నాణ్యతా లోపాలు చోటుచేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. బస్ డిపో నిర్మాణ పనులను సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే పరిశీలించి, ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యతను పరీక్షించాలని డిమాండ్ చేశారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా లోపాలు ఉన్నట్లు తేలితే బాధ్యులైన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కాంట్రాక్టును రద్దు చేయాలని కోరారు. నిబంధనలకు అనుగుణంగా, నాణ్యతతో పనులు పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల పన్నుల సొమ్ముతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆస్తుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదని, నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని అశోక్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సిపెల్లి రవీందర్, జిల్లాల ప్రశాంత్, మోదుంపల్లి శ్రవణ్, ఆది కృష్ణ, కుమ్మరి నవీన్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కిరణ్ కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందచేత

**ఆపదలో అండగా నిలిచిన ఉపాధ్యాయులు**



**రామగిరి, ఆగస్టు 08(ది క్రైమ్ న్యూస్):-** కల్వచర్ల ఆపదలో ఉన్న విద్యార్థిని కుటుంబానికి అండగా నిలిచి కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మానవత్వాన్ని చాటుకున్నారు. కల్వచర్లకు చెందిన మైలగని కిరణ్ ఆకస్మికంగా మృతి చెందడంతో, ఆయన కుమార్తె శాన్విక కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎంపీపీఎస్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు ముందు కొచ్చారు. శాన్విక ప్రస్తుతం కల్వచర్ల ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తోంది. ఆమె కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రెండు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు సమష్టిగా రూ.15,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విద్యార్థుల చదువుతో పాటు వారి కుటుంబాల సంక్షేమం పట్ల కూడా తాము బాధ్యతగా ఉంటామని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కష్టకాలంలో విద్యార్థిని కుటుంబానికి చేయూతనందించిన ఉపాధ్యాయుల సేవాభావాన్ని పలువురు అభినందించారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకు ఉన్న ఆత్మీయతకు ఈ సహాయం నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, దేవేందర్, వేణుగోపాల్, రవి, కిష్టయ్య, పద్మావతి, సాధన, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత.....!

**మానకొండూర్, ఆగస్టు8 (ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీని టాస్కోర్స్ అధికారి శ్రీనివాస్ రెడ్డి పట్టుకున్నారు. పక్కా సమాచారం మేరకు వరంగల్ జిల్లా నుండి మహారాష్ట్ర నాగపూర్ వైపు 284 క్వింటాళ్ల లోడుతో వెళుతున్న లారీని ఆపి డ్రైవర్ సుమీర్ సింగ్,క్లీనర్ రామ్ గుజ్జర్ పై కేసు నమోదు చేసి లారీని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పి.శ్రీలత తెలిపారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీలను వెంటనే మూసివేయాలి



**బెజ్జంకి, ఆగస్టు8(ది క్రైం న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రంలో అఖిలపక్ష నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు.నాయకులు మాట్లాడుతూ.... ఇథనాల్ ఫ్యాక్టరీలను మూసివేయాలని ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించి మండల బంద్ నిర్వహించినా అధికారుల నుండి స్పందన రాకపోవడంతో ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యం, వ్యవసాయం, భూగర్భ జలాలు మరియు పర్యావరణ పరిరక్షణే లక్ష్యంతో "మా భూమి -మా ఆరోగ్యం - మా ఊరు"నినాదంతో పోరాటాన్ని మరింత బలోపేతం చేసి ఈనెల 11న సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు.బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు, సీపీఐ మండల కార్యదర్శి భువనగిరి రూపేష్, సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ లింగాల లక్ష్మణ్, బీజేపీ నేత కరివేద మహిపాల్ రెడ్డి, సీపీఎం, బిఆర్ఎస్ నాయకులు ఏల శేఖర్ బాబు, బొమ్మిడి సాయికృష్ణ,బోనగిరి లింగయ్య, లింగాల వెంకటేష్, సాయి కనగండ్ల శంకర్,లింగాలసురేష్,ధర్మసమాజ్‌పార్టీనియోజకవర్గం ఇంచార్జిలు సమావేశంలో పాల్గొన్నారు.

## అంగన్వాడీలో తల్లులకు అవగాహన కార్యక్రమం



**తిమ్మాపూర్, ఆగస్టు8(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ అంగన్వాడీ-3 కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముర్రుపాల ప్రాముఖ్యత, బ్రెస్ట్ ఫీడింగ్ బిడ్డకు ఇచ్చే విధానం, తల్లిపాలు సమృద్ధికై తీసుకునే ఆహారపు అలవాట్లను వివరించారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తర్వాత కాంప్లిమెంటరీ ఫీడింగ్ అందించాలని, డబ్బా పాలతో అనార్థాలు, ప్రసవానంతరం ఐరన్, కాల్షియం సప్లిమెంట్స్ తీసుకోవాలని తెలిపారు.అనంతరం పిల్లలకు అన్నప్రాసనను నిర్వహించారు.కార్యక్రమానికి అంగన్వాడి టీచర్లు యమున, కవిత, లత, అన్నపూర్ణ అంగన్వాడి ఆయా, ఆశా, గర్భిణీలు, బాలింతలు తల్లులు పాల్గొన్నారు.ది

## మాజీ ఎమ్మెల్యేకు మండల నాయకుల ఘన స్వాగతం



**బెజ్జంకి, ఆగస్టు8(ది క్రైం న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల బిఆర్ఎస్ నాయకులు అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కి పార్టీ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి అథిది గృహం వద్ద ఘన స్వాగతం పలికారు. రసమయిని శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. రసమయి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమై, ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ శ్రేణులు సమష్టిగా పనిచేస్తారని నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి,లింగాల లక్ష్మణ్, ఎలా శేఖర్ బాబు, స్వామి, రాజు, వెంకటేష్ స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు తప్పనిసరి

**సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విజయాలను సులభంగా సాధించవచ్చు**

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ టౌన్, ఆగస్టు8(ది క్రైమ్ న్యూస్):** విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల విస్తృతమైన అవగాహన కల్పించాలని, వాటిలో పాల్గొనేందుకు సరైన ప్రోత్సాహంతో పాటు ఉత్తేజ పరచాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ప్రతిష్టాత్మక తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల చక్కటి అవగాహన ఉండడమే కాకుండా వాటిలో పాల్గొని పై చేయి సాధించాలని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు చాలా ప్రాముఖ్యత ఇస్తారని, వాటి నిర్వహణకు తోడ్పాటునందిస్తుందని వారు గుర్తు చేస్తూ, ఇటీవల కాలంలో హైదరాబాద్ లోని శ్రీ త్యాగరాజ గాన సభ వారు నిర్వహించినటువంటి కార్యక్రమంలో 12 గంటల పాటు నిర్విరామంగా కొనసాగిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఎం స్నేహిత 9వ - తరగతి అదిత్రీ - 3వ తరగతి చోటును కైవసం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు.విజేతలందరికీ పుష్పగుచ్ఛాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి రానున్న రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాగి శశాంక్‌కి ఆర్థిక సహాయం....

**కష్టపడి చదివి సివిల్స్ సాధించాలి**



**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాల్లో 10కి 9.60 సి జీపీఏ సాధించి కళాశాల సెకండ్ ర్యాంక్ సాధించిన పాగి శశాంక్కి ఎంఈ డబ్ల్యూ ఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రముఖ డాక్టర్ గంగరాజు మాట్లాడుతూ శశాంక్ కష్టపడి చదివి సివిల్స్ సాధించాలని ఆయన ఆకాంక్షించారు. డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఖమ్మం ఉమెన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ చదువు పేదరికానికి అడ్డు కాదని ఆమె తెలిపారు. అనంతరం శశాంక్ కి ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని ఆయన తండ్రి పాగి బాలస్వామికి అందజేశారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 08:** దేశంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ స్వదేశీ కార్పొరేట్ కి విదేశీ బహుళ జాతి కంపెనీలకు గులాం గిరి చేస్తూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న విధానానికి నిరసనగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 2026 ఆగస్టు 10వ,తేదీన చలో జైలు భరో కార్యక్రమం జయప్రదం కొరకు శనివారం ఇల్లందు ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో రైతు, కార్మిక సంఘాల సంయుక్త సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి కిరణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు,అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్)జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఏ.నబి, ఏఐటీయూసీ నాయకులు భాస శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసి రైతాంగాన్ని రోడ్డుపాలు చేయడానికి స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల పేరుతో కుట్రలు చేస్తుందని విమర్శించారు.స్వదేశీ కార్పొరేట్ శక్తులను వ్యవసాయ రంగంలోకి చొప్పించడానికి పూనుకుందని వారు విమర్శించారు. విదేశీ బహుళ జాతి కంపెనీలను దేశంలో రప్పించడానికి కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడు లను తీసుకొచ్చి కార్మికులకు హక్కులు లేకుండా చేశారని వారు విమర్శించారు.గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని రద్దుచేసి జిరాంజీ అని కొత్త పేరుతో పథకం తీసుకొచ్చి వ్యవసాయ కార్మికుల సంక్షేమం నుండి పక్కకు తప్పుకోవాలని చూస్తుందని వారు అన్నారు. అదేవిధంగా పార్లమెంట్లో విద్యుత్ సవర్ణ చట్టం పేరుతో కొత్త చట్టం తీసుకొచ్చి ప్రజల పైన రైతాంగం పైన తీవ్ర బారాలు మోపుతుందని వారు పేర్కొన్నారు.అటవీ హక్కుల చట్టం 2006 ఉన్నప్పటికీ దాని స్థానంలో అటవీ పరిరక్షణ యాక్ట్ పేరుతో కొత్త చట్టం తీసుకొచ్చి పోడు భూములను కాజేయడానికి ప్రణాళికలు రూపొందిస్తుందని వారు పేర్కొన్నారు.



విదేశీ వ్యవసాయ ఉత్పత్తులను మన దేశంలోకి కారు చవకగా దిగుమతి చేసుకొని దేశంలో పండుతున్న పంటలకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తున్నారని దానివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు.ఈ విధానాలకు నిరసనగా ఆగస్టు 10న ఇల్లందులో జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొక్కు సారంగపాణి,జె. సీతారామయ్య, టి యు సి ఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.కె.యాకుబ్ షావలి, ఇల్లెందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు వలీ, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు ఎండి.రాసుద్దిన్, తోడేటి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కొప్పుల శ్రీనివాస్, డి.మోహన్ రావు, ఏఐకెఎమ్ఎస్ మండల నాయకులు గుర్రం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు షాపులే సక్రమం: నిలబడి అనుమతులు ఇప్పిస్తాను అన్న ఎమ్మెల్యే ఎక్కడ

- అసలు అనుమతులే లేవంటూ నోటీసులు పంపించిన సింగరేణి



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎల్బీనగర్ ప్రాంతంలో నిర్మాణం జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయంటూ నిన్న మున్సిపల్ యంత్రాంగం వచ్చి నిర్మాణాలను ధ్వంసం చేసి ఇక్కడ 6 షాపులు సక్రమమని మిగతా పిల్లర్లను తొలగించడం జరిగింది. అనుమతులున్న ఆర్ షాపులకు ఎమ్మెల్యే దగ్గరుండి అనుమతులు ఇప్పిస్తాడు అని చెప్పి చెప్పడం జరిగింది కానీ వారు చెప్పి కొన్ని గంటలు గడవక ముందే ఎల్బీనగర్ లో జరుగుతున్న కాంప్లెక్స్ నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేవంటూ సింగరేణి అధికారులు పిల్లర్లకు నోటీసులు అంటించి వెళ్లడం జరిగింది మీరు కట్టుకోండి నేనున్నానంటూ నమ్మబలికిన ఎమ్మెల్యే ఎక్కడ అని ప్రశ్నించిన సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేనున్నా కట్టుకొమ్మని ఓవైపు స్నేహ హస్తమిస్తూనే మరోవైపు కట్టుకున్న కాంప్లెక్స్ లను నిర్ధాక్షిణ్యంగా కూల్చివేయడం సరైన పద్ధతి కాదని సూర్య దుయ్యబట్టారు ఈరోజు ఎల్బీనగర్ కాంప్లెక్స్ లో లబ్ధిదారులకు మించి అక్రమార్కులు నిర్మాణం చేసుకోవడం వల్లనే ఈ నిర్మాణాలను కూల్చివేయడం జరిగిందని ఒకవేళ నిజంగానే ఇక్కడ లబ్ధిదారులు ఉంటే వాళ్ల యొక్క పేర్లను



బహిరంగపరచాలని లేకపోతే వీళ్ళ చెప్పులు మెడకు వేసుకుంటావు అని ఒక దళిత కార్పొరేటర్ ఐన నన్ను ఇక్కడ ప్రశ్నించడం జరిగింది మరి ఇప్పుడు అసలు కాంప్లెక్స్ కి అనుమతులే లేవంటూ సింగరేణి అధికారులు నోటీసులు అంటించి పోయారు . మరిప్పుడు చెప్పులు ఎమ్మెల్యే మెడకి వేసుడా లేక ఆయన చెంచాల మెడికేసుడా మరి ఆయనే చెప్పాలని చెప్పి సూర్య డిమాండ్ చేశారు. మొదటి నుండి చెప్పినట్టుగానే 41వ డివిజన్ కు సంబంధించిన బాధితులకు ఏ ఒక్కరికి దుకాణం కేటాయించకున్న వాళ్లని ఇబ్బందుల గురిచేసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు టెంట్ ఏసుకొని కూర్చుంటానని చెప్పి సూర్య హెచ్చరించారు.

# అవి కూల్చివేతలు కావు అక్రమ నిర్మాణాల తొలగింపులు

## - ఎవరి పేరుమీద ఐతే షట్టర్లు కడుతున్నారో వారికే తెలియని వైనం, అసలు బాధితుల ఆందోళన

**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని ఎల్ బి నగర్ లో 12 షాపులు నిర్మాణానికి ప్రయత్నించగా మున్సిపల్, సింగరేణి అధికారులు అందులో అక్రమ నిర్మాణాలు జరిగిన దుకాణాలు కూల్చి వేసిన క్రమంలో అక్కడి ఓ కార్పొరేటర్ చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మెంటం ఉదయరాజు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎల్బీనగర్ కూడలి విస్తరణ కోసం అర్జీలు పెట్టిన వారే ఈరోజు కూల్చివేతలు అని మాట్లాడడం సరికాదు అని అన్నారు. శుక్రవారం రోజు జరిగినటువంటి అక్రమ నిర్మాణ కూల్చివేతల సమయంలో బాధితులు ఎవరు కూడా అక్రమ నిర్మాణాలను తొలగింపును అడ్డుకోలేదని దళారులే విచక్షణ కోలిపోయి ప్రవర్తిస్తున్నారని మెంటం ఉదయ రాజ్ ధ్వజం ఎత్తారు. దళారులు చెప్పినట్టే నిజంగా అక్కడ 12 దుకాణాలు ఉన్నట్లయితే షాపుల నిర్మాణాల కోసం ఒక షాపుకు మూడు లక్షల ఇరవై వేల రూపాయల నుండి అడ్వాన్స్ పేమెంట్ తీసుకొని బాండ్ పేపరు రాపిచ్చుకున్నటువంటి వారిలో నుండి 12 మంది పేర్లను బహిరంగంగా ఏర్పాటు చేసినటువంటి బోర్డు మీద రాయాలని ఒక్క షాపు తక్కువ వచ్చిన ఆక్రమానికి పూర్తి బాధ్యత ఆ దళారి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్డుమీద చిరు వ్యాపారాలు చేసుకొని ఎటువంటి స్థిరాస్తి లేనివారికి ఒక పర్మినెంట్ స్ట్రక్చర్ ఉండే విధంగా చిరు వ్యాపారులు బాగుపడాలని నగరం కూడా సుందరి కరంగా కనిపియాలని నిరంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంత్రి శ్రీధర్ బాబుతో వేం నరేందర్ రెడ్డి ల సహకారంతో స్పెషల్ జీవో కోసం నిరంతరం తపిస్తున్నటువంటి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని కొందరు వారి అక్రమాలకు అడ్డుకట్టు వేశాడనే కక్షతో విచక్షణ కోల్పోయి ఎమ్మెల్యే ని తిడితే గొప్పవాళ్ళం అయిపోతామని కొందరు పనికిరాని వెధవలు మాట్లాడడం ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. గతంలో ఒక హోటల్ యజమాన్యం అక్రమ కట్టడాలు కడుతున్నారని సింగరేణి భూములను కాపాడాలని ఇదే దళారి



ఎమ్మెల్యే కి వినతి పత్రం అందించినప్పుడు నువ్వు సంసారివైనవ్ ఇప్పుడు నీ అక్రమాలను ఇంకొకరు ప్రశ్నిస్తుంటే వాళ్లు వ్యభిచారులు అవుతారా అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. కూల్చివేతల పేరుతో రాజకీయంగా మనుగడ లేక ఏదో ఒక విషయాలలో ఎమ్మెల్యే ని బదనాం చేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్న వారు ఇక్కడ ఏర్పాటు చేసినటువంటి బోర్డు మీద మీ వివరాలు తెలిపి నీకు చిత్తశుద్ధినీ నిరూపించుకోవాలని లేనియెడల ఆ అక్రమ కట్టడాలకు పూర్తి బాధ్యత వహించాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నమిండ్ల ఎల్లేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కోల సుమంత్, చరణ్, ప్రసంగి, దినేష్, అసలు బాధితులు పూల భద్రయ్య, మొగిలి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చేనేత సంఘాల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి

### సీనియర్ కార్మికులకు ఘన సన్మానం





**కమలాపూర్ ( ది క్రైమ్ న్యూస్):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని, సంఘాలు బలపడితేనే చేనేత కార్మిక కుటుంబాలు బాగుపడతాయని కమలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్ప శివ శంకర్ వ్యాఖ్యానించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కమలాపూర్, మర్రిపెల్లి గూడెం, గోపాల్ పూర్ గ్రామాల్లోని చేనేత సహకార సంఘాల్లో పనిచేస్తున్న సీనియర్ కార్మికులను చేనేత కండువాతో ఘనంగా సన్మానించి, ప్రశంసాపత్రాలను అందించారు. ఈ సందర్భంగా బొప్ప శివశంకర్ మాట్లాడుతూ ఎంతో ప్రఖ్యాతి కాంచిన చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారని, ఇంకా చేనేత వస్త్రాలను ఆదరించాల్సిన అవసరం మనపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పులికంటి రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి పోరండ్ల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ శోభన్ బాబు, ఉపాధ్యక్షులు దాసి శంకరయ్య చేరాల సారంగం, చేనేత సంఘాల అధ్యక్షులు బైరి జనార్ధన్, మామిడాల రమేష్, చేనేత కార్మికులు హాజరు.

## ప్రభుత్వ పాఠశాలలో బోనాల ఉత్సవాలు



**మానకొండూర్, ఆగస్టు8 (ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని పియంశ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆషాఢమాసం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థినిలు బోనాలు ఎత్తుకోగా విద్యార్థులు పోతరాజు వేషాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా పాఠశాల ఆవరణలో సందడి చేశారు. డాన్స్ మాస్టర్ దీపక్ రాజు నృత్య శిక్షణలో విద్యార్థుల నృత్యాలు కార్యక్రమాన్ని ఆకట్టుకోగా విద్యార్థులకు స్థానిక పండగలను విద్యార్థులకు పరిచయం చేసినట్లు ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్ తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## ఆగస్టు 28న హలో..! కార్మికా...! చలో సుల్తానాబాద్ జిల్లా 4వ మహాసభకు తరలి రండి..!

### ఎఐటియుసి జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ పిలుపు




**రామగిరి, ఆగస్టు 08(ది క్రైమ్ న్యూస్):-**ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా నాలుగవ మహాసభ సుల్తానాబాద్ లో ఆగస్టు 20న యశోద నరహరి ఫంక్షన్ హాల్లో జరుగుతున్న సందర్భంగా మహాసభల విజయవంతం కొరకై మధ్యాహ్న భోజన వర్కర్స్ సుల్తానాబాద్ మండల సమావేశం తోడేటి లావణ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ హాజరైమాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికుల హక్కులపై కనీస వేతనాలు అమలు చేయక ఇబ్బందులు చేస్తున్నాయని ప్రభుత్వాలు మారిన ప్రజా ప్రతినిధులు మారిన కార్మికుల బ్రతుకులు మారడం లేదని అన్నారు. సంఘటిత అసంఘటిత కార్మికుల హమాలీ బ్రతుకులు అంగన్వాడి ఆశ ఏఎన్ఎం కాంట్రాక్టు కార్మికులు స్కీమ్ వర్కర్ల బ్రతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహాసభలో భవిష్యత్తు పోరాటాలు రూపకల్పన జరుగుతుందని ఈ మహాసభకు యూనియన్ పార్టీ జాతీయ రాష్ట్ర నాయకులు హాజరు అవుతున్నారని దీనికి కార్మికులు ఉద్యోగం హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం సునీత, జే రచన, చంద్రకళ, మల్లేశ్వరి, ఆవునూరి స్వరూప, వేణు, గౌతమ్, ముండయ్య, పూసల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య భాధితులను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**ఇల్లంతకుంట, ఆగస్టు8(ది క్రైం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మామిండ్ల కనకరాజు, యువజన నాయకుడు ఎంద్ర చందన్ కుమార్తె అనారోగ్యంతో బాధపడుతుండగా పార్టీ మండలాధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వూట్కూరి వెంకటరమణారెడ్డి శనివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. సర్పంచ్ నవీన్ రెడ్డి, ఉపసర్పంచ్ అవినాష్, మాజీ ఉపసర్పంచ్ సోల్లు కిష్టస్వామి, నాయకులు నారెడ్డి భాగ్యరెడ్డి, సోల్లు ప్రశాంత్, చంద్రమౌళి, సోల్లు అంజయ్య, శ్రీకాంత్, సంపత్, శ్రీహరి, తదితరులు పరామర్శలో పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడా స్ఫూర్తికి వేదికగా కరీంనగర్: నేడు 'ఈశా గ్రామోత్సవం' తెలంగాణ డివిజన్ స్థాయి ఫైనల్స్




**కరీంనగర్ టౌన్, ఆగస్టు8(ది క్రైమ్ న్యూస్):** ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక 18వ 'ఈశా గ్రామోత్సవం' తెలంగాణ డివిజన్ స్థాయి క్రీడా పోటీలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. "ఒక బంతి ప్రపంచాన్ని మార్చగలదు" అనే ఉద్దేశంతో, భారత్‌లో క్రీడా స్ఫూర్తిని రగల్చడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. తెలంగాణలోని 8జిల్లాల నుంచి విజేతలుగా నిలిచిన అత్యుత్తమ జట్లు ఈ పోటీలలో తలపడనున్నాయి. ఆగస్టు 9వ తేదీన కరీంనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లు జరగనున్నాయి. సాయంత్రం 4:30 గంటల నుంచి ముగింపు వేడుకలు.ఆగస్టు 9 సాయంత్రం 4:30 గంటల నుంచి ఫైనల్ మ్యాచ్‌లతో పాటు గ్రాండ్ ముగింపు వేడుకలు ప్రారంభమవుతాయి. ఈ వేడుకల్లో విజేతలకు బహుమతుల ప్రధానం, రంగురంగుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయి. సద్గురు టీమ్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ క్రీడా సంబరాలకు సంబంధించి అన్ని మీడియా సంస్థల క్రీడా, సాంస్కృతిక విభాగాల విలేకరులు,ప్రతినిధులు విచ్చేసి, ఈ కార్యక్రమాన్ని కవర్‌చేసి జయప్రదం చేయాల్సిందిగా నిర్వహకులు కోరుతున్నారు.

## కేశవపట్నంలో ఆరోగ్య శ్రీ సాధన దినోత్సవం.....!



**కేశవపట్నం, ఆగస్టు8(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలకేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఆరోగ్యశ్రీ పథకం సాధన దినోత్సవాన్ని ఎంఆర్పిఎస్,ఎంఎస్పి ఆధ్వర్యంలో కేక్ కోసి ఘనంగా నిర్వహించారు. ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జి దేవునూరి రవీందర్ మాదిగ మాట్లాడుతూ.... పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాలు రాజీలేని పోరాటం చేసి ఎస్సి వర్గీకరణతో పాటు అనేక సంక్షేమ పథకాలు సాధించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేడు మత దురహంకారం, కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడు తుందన్నారు.పూలే, అంబేద్కర్, జగజీవన్ రామ్, కాన్షిరామ్ ల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు శ్రమించాలన్నారు.ఎంఆర్పిఎస్ నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి విద్యావంతులను కమిటీలోకి తీసుకోవాలని, ఎమ్మార్పీఎస్ తో పాటు అన్ని అనుబంధ విభాగాలను సంస్థగతంగా పునర్నిర్మాణానికి నూతన విద్యార్థి, యువ తరాన్ని ఉద్యమంలోకి తీసుకోచ్చి క్షేత్రస్థాయిలో శ్రమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆడెపు నర్సయ్య మాదిగ. మండల మాజి కనుకుంట్ల శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పి మాజి అధ్యక్షుడు కలకోట సమ్మయ్య మాదిగ కోడూరి మహేష్ మాదిగ. రామగిరి భూమన్న మాదిగ. సముద్రాల శెంకర్ మాదిగ. మెరుగు సురేష్. శెనిగరపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి డంపులను సీజ్ చేసిన అధికారులు



**మానకొండూర్, ఆగస్టు8(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం రంగంపేట శివారులో నిల్వ ఉంచిన మట్టి డంపులను ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు.పోచంపల్లి చెరువు నుండి పరిమితికి మించి మట్టిని తీసి నిల్వ ఉంచిన 3మట్టి డంపులను సీజ్ చేశామని,అనంతరం మట్టికి వేలంపాట నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. తహశీల్దార్ విజయ్ కుమార్, ఇరిగేషన్ డిఈ. వేణు గోపాల్,ఏఈ, గిర్ధావార్ అశోక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మన్నెంపల్లిలో ఆషాడ మాస బోనాల వేడుకలు



**తిమ్మాపూర్, ఆగస్టు8(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా శనివారం బోనాల వేడుకలు నిర్వహించారు. సర్పంచుల ఫోరం మండలాధ్యక్షురాలు, సర్పంచ్ పొన్నం సునీత గౌడ్ వేడుకలకు హాజరవగా విద్యార్థినులు, ఉపాధ్యాయులు మట్టి కుండలను పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించి, డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో కోలాహలంగా ఊరేగింపు తీశారు. విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసేందుకు పాఠశాలలో బోనాల వేడుక నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రామమోహన్, ఉపసర్పంచ్ బూడిద కిషోర్, ఉపాధ్యాయులు తిరుపతి, రాజయ్య, శివ, సత్యనారాయణ, సుజాత, నరసింహస్వామి, విద్యార్థులు తదితరులు వేడుకలో పాల్గొన్నారు.

## కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తాను

### గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు చెరుకూరి జంగయ్య



**మహేశ్వరం ఆగస్టు 08, (ది క్రైమ్ న్యూస్),** :గురుకుల కళాశాల పాఠశాలలో నెలకొన్న సమస్యల కోసం తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని మహేశ్వరం బాలికల గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు చెరుకూరి జంగయ్య పేర్కొన్నారు. శనివారం మహేశ్వరం గురుకుల పాఠశాల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీకిరణ్ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో నూతన పేరెంట్స్ కమిటీని ఎన్నుకున్నారు. (ప్రస్తుతం వనస్థలిపురంలో గురుకుల పాఠశాల నడుస్తుంది) కళాశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడిగా చెరుకూరి జంగయ్య, ఉపాధ్యక్షులుగా సిహెచ్ అంజయ్య, ఎం చంద్రశేఖర్, ట్రెజరర్స్ గా పి శేఖర్, వత్తుల భాస్కర్, జాయింట్ సెక్రటరీగా జి కల్పన అడ్వైజర్స్ గా వి శ్రీరాములు, కె మాధవిని, ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకొని పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించే దిశగా పేరెంట్స్ కమిటీ తరఫున పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిజ నిర్ధారణ యాత్రతో కదులుతున్న అధికార పీఠాలు

● కూలేశ్వరం పేరుతో కాలయాపన ● బిఆర్ఎస్ దూకుడు ● కాంగ్రెస్‌కు తప్పని డిఫెన్స్
● కాళేశ్వరం నీళ్లలో తేలుతున్న రాజకీయ లెక్కలు ● ది క్రైమ్ న్యూస్ ప్రత్యేక కథనం..

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** "కాళేశ్వరం కూలేశ్వరం" అంటూ ఇంతకాలం రాజకీయ విమర్శలతో ముందుకు వచ్చిన అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పుడు అదే కాళేశ్వరం కొత్త రాజకీయ సవాలుగా మారిందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సారథ్యంలో మరో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దాసరి మనోహర్ రెడ్డి, కోరు కంటి చందర్, కౌశిక్ రెడ్డి లతోపాటు ఇంకా అనేకమంది అగ్ర నాయకులు పార్టీ శ్రేణులతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టులోని వివిధ పంప్‌హౌస్‌లను సందర్శిస్తూ చేపట్టిన నిజ నిర్ధారణ యాత్ర అధికార పక్షాన్ని ఇరకాటంలో పడేసిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

కాళేశ్వరం పనికిరాదని, ప్రాజెక్టు దెబ్బతిందని, ఎత్తిపోతల అవసరం లేదని ప్రభుత్వం చెప్పినా... రైతుల దృష్టిలో ఒక్కటే ప్రశ్న నిలిచిందని విశ్లేషకులు అంటున్నారు.



"మాకు రాజకీయాలు కాదు... పొలాలకు సాగునీరు కావాలి" అన్న రైతుల డిమాండ్ ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచిందని చెబుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన వర్షాలు కురవకపోవడంతో ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందించాలని రైతులు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. దీనిని బీఆర్ఎస్ ఉద్యమంగా మలిచి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టింది. అయితే మోటార్లు ఆన్ చేస్తే గేట్లు మూయాల్సి వస్తుందని, అలా చేస్తే ప్రాజెక్టుకు ప్రమాదమని, ఖమ్మం జిల్లాలో గ్రామాలు మునిగిపోతాయని, భద్రాచలం వరకు ప్రభావం ఉంటుందని ప్రభుత్వం వివిధ కారణాలు చెబుతూ వచ్చింది.

ఎన్‌డీఎస్ఏ అధికారులు కూడా మోటార్లు ఆన్ చేయొద్దని నివేదిక ఇచ్చారని ప్రభుత్వం ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసేందుకు వాదిస్తూ వచ్చింది.

అయితే రైతుల ఒత్తిడి, ప్రతిపక్ష ఉద్యమం తీవ్రత పెరగడంతో ప్రభుత్వం చివరకు వెనక్కి తగ్గి పలు పంప్‌హౌస్‌లలో బాహుబలి మోటార్లను ఆన్ చేయక తప్పలేదు.

ప్రస్తుతం ఎత్తిపోతల ద్వారా నీరు ప్రవహిస్తున్న ప్రాంతాలను బీఆర్ఎస్ నాయకులు సందర్శిస్తూ నిజ నిర్ధారణ యాత్ర నిర్వహిస్తున్నారు. పొంగిపొర్లుతున్న నీటిని చూపిస్తూ, "కాళేశ్వరం పనిచేస్తే ఇంతకాలం ఎందుకు నిలిపివేశారు? రైతులకు నీళ్లు ఇవ్వడంలో ప్రభుత్వ చిత్తశుద్ధి ఎక్కడ?" అంటూ అధికార పక్షాన్ని ప్రశ్నిస్తున్నారు.

ఈ పరిణామాలతో కాళేశ్వరం అంశం మళ్లీ తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. ఒకప్పుడు "కూలేశ్వరం" అంటూ విమర్శలకు వేదికైన ఈ ప్రాజెక్టు... ఇప్పుడు రాజకీయంగా ప్రతిపక్షానికి ఆయుధంగా మారిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికార కాంగ్రెస్ ఎంత వివరణ ఇచ్చినా, రైతులకు కావాల్సింది పొలాల్లోకి చేరే నీరేనని, అదే రాబోయే రోజుల్లో రాజకీయ చర్చలకు కేంద్రబిందువుగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, నిజ నిర్ధారణ యాత్రతో కాళేశ్వరం వద్ద రాజకీయ వేడితో పాటు అధికార పీఠాలకు వణుకు మొదలైందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

## ధర్మన్న నగర్ గిరిజన ప్రాంతంలో అంగన్వాడీ కేంద్రం ప్రారంభోత్సవం : ఎమ్మెల్యే జారే

ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 08: ధర్మన్న నగర్ గిరిజన మరియు గొత్తికోయ నివాస ప్రాంతంలో డైనాటా సంస్థ సి ఎస్ ఆర్ నిధులు (2026-2027) మరియు సమారిటన్స్ - ఫర్ ది నేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కంటెయినర్ ఆధారిత అంగన్వాడీ కేంద్రాన్ని శనివారం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి వందన గౌడ్ మరియు డైనటా ఎన్ జి ఓ సభ్యులు తో కలిసి అత్యంత ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే గ్రామానికి చేరుకున్న సందర్భంలో గిరిజన ప్రజలు, గొత్తికోయ సోదరులు తమ సాంప్రదాయ నృత్యాలు, వాయిద్యాలు, ఆచార వ్యవహారాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఇదే వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తల్లిపాలవారోత్సవం కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తూ లబ్ధిదారులకు ఫలాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల్లోని చిన్నారులకు ప్రాథమిక విద్య, పౌష్టికాహారం మరియు సరైన సంరక్షణ అందించడమే లక్ష్యంగా ఈ ఆధునిక కంటెయినర్ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధులతో ముందుకు వచ్చిన డైనాటా సంస్థకు, సమారిటన్స్ ఎన్ జి ఓ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నూతన అంగన్వాడీ కేంద్రం ఏర్పాటుతో తమ పిల్లలకు మెరుగైన వసతులు సమకూరాయని గిరిజన ప్రజలు ఎన్ జి ఓ సభ్యులకు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంజా రవి, మాజీ జడ్ పి టి సి బత్తుల అంజి, మాజీ సర్పంచ్ కారం సుధీర్, యూత్



కాంగ్రెస్ నాయకులు సుమిత్, వంశీ, సేవాదళ్ నాయకులు తిరపతి రెడ్డి, పిడి మేడం, సీడీపీఓ మేడం, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్ జి ఓ ప్రతినిధులు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఎక్కడ కనపడటం లేదు

● పోస్టర్లతో నిరసన చేసిన బీజేపీ నాయకులు

**ధర్మపురి, ఆగస్టు 8, (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ధర్మపురి నియోజకవర్గశీలో ఎక్కడ కనపడటం లేదని ప్రజలను ఎంపీ చిత్ర పటాన్ని చూపిస్తూ పోస్టర్లతో బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత నుంచి ఇప్పటివరకు పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ ధర్మపురి ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని పట్టణ బీజేపీ నాయకులు ఎంపీ పోస్టర్లతో నిరసన చేశారు. కేంద్ర నిధులలో ఇప్పటివరకు ధర్మపురిలో ఏ అభివృద్ధి పనులు చేశారనేది శ్వేత పత్రం విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం పెద్దపెల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ ధర్మపురిలో కనపడటం లేదు అనే పోస్టర్లతో బీజేపీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల నుంచి పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ ధర్మపురికి రాకపోవడం కారణం ఏమిటని మరి కేంద్రం ఇచ్చే నిధులతో ఇప్పటివరకు ధర్మపురిలో ఏ అభివృద్ధి పనులు, ఎన్ని పూర్తి చేశారనేది ప్రజల ముందు పెట్టాలని ధర్మపురి ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ధర్మపురిలో శాశ్వత పోస్ట్ ఆఫీస్ కార్యాలయం కొరకు ఎంపీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అది ఇచి 2 సం గడిచిన మరి ఇప్పటివరకు దాని గురించి చర్యలు తీసుకోకపోవడం పై పట్టణ ఆగ్రహం వ్యక్తంచేశారని తెలిపారు. ఈ కార్యక్రమం వ్యక్తిగత విమర్శల కోసం కాదని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని కోరడానికే ఈ నిరాశనం వ్యక్తం చేయడం జరిగిందని వారు స్పష్టంచేశారు. కేంద్ర మద్దతుతో 2024 నుంచి జూలై 2026 వరకు మా అంచనా ప్రకారం సుమారు 250 కోట్ల విలువైన కేంద్ర మద్దతు, నిధులు మరియు ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి సంబంధించినవిగా భావిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ నిధుల వినియోగంపై పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాల్సిన బాధ్యత ఎంపీ పై ఉందని వారు తెలిపారు.

ఎం.పి.ఎల్.ఎ.డి.ఎస్ సుమారు 12--15 కోట్ల ఏ గ్రామాల్లో పనులు జరిగాయో పూర్తి చేసిన పనుల జాబితా ఏమిటో ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులు ఎన్నో గ్రామీణ అభివృద్ధి పీ.ఎం.ఓ.వై 40--60 కోట్లు అంచనా ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయ, ఎన్ని పూర్తయ్యాయి లబ్ధి దారుల పూర్తి జాబితా ఎందుకు బహిరంగంగా ఉంచలేదనేది ప్రజల ముందు ఉంచాలని తెలిపారు. జల్ జీవన్ మిషన్ 30--50 కోట్లు అంచనా ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్ అందిందా, ఇంకా నీటి సమస్యలు ఎందుకు కొనసాగుతున్నాయి ఎం.హెచ్.ఏ.ఐ 75--125 కోట్లు అంచనా ఏ జాతీయ రహదారి పనులు పూర్తయ్యాయి, ఆలస్యాలకు కారణం ఏమిటి ధర్మపురి పక్కనే ఉన్న నేరెళ్ల గుట్ట దగ్గర ఉన్న బ్రిడ్జి చిన్నపాటి వర్షానికి బ్రిడ్జి మీది నుంచి నీరు ప్రవహించి రాకపోకాలు స్తంభించి ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. మరి ఇంకా ఎన్ని రోజులకు బ్రిడ్జి నిర్మాణం చేస్తారు అని నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్న విషయం ఎంపీ కి తెలియకపోవడం విడ్డూరంగా ఉందని, ఎంపీ ఆధ్వర్యంలో ప్రజలకు పూర్తి ప్రయోజనం ఎప్పుడు అందుతుందని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఆరోగ్యం, విద్య 15--25 కోట్లు అంచనా ఆసుపత్రులు, పాఠశాలల్లో జరిగిన





అభివృద్ధి ఏమిటి, ప్రజలు అనుభవిస్తున్న మార్పులు ఏంటని ప్రశ్నిస్తున్న విషయం ఎంపీ కి తెలుసా ఈ నిధులన్నిటిపై శ్వేతపత్రం విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు. ప్రజల డబ్బు ప్రజల కోసమే ఖర్చు కావాలని, మేము వ్యక్తులపై కాదు, పనితీరుపై ప్రశ్నిస్తున్నాం అని ప్రజలకు పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం కావాలని ఈ సందర్భంగా బీజేపీ పట్టణ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్, సీనియర్ నాయకులు పల్లెర్ల సురేందర్, జిల్లా ధార్మిక ఎండోమెంట్ కో కన్వీనర్ కలకోట రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందాస్ సత్యనారాయణ, బీజేవైఎం పట్టణ మండల నాయకులు మండలజీ సూరజ్, కోడిగంటి కిరణ్, అసెంబ్లీ ధార్మిక ఎండోమెంట్ కన్వీనర్ పాత నాగరాజు, ఉపాధ్యక్షులు సుంకు మధుసూదన్, కార్యదర్శి ఠాగూర్ రాకేష్, అప్పం శ్రీనివాస్, సోమిశెట్టి శివ సాయి, మామిడిపల్లి రంజిత్, దివిటి శ్రీకాంత్, సోషల్ మీడియా ఇన్చార్జి కాశెట్టి హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

● 15, వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి ● రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి ● బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మూనవత్ దేవేందర్ నాయక్



**మహేశ్వరం ఆగస్టు 08, (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని విద్యార్థులకు చెల్లించాల్సిన 15 ,వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని రంగారెడ్డి జిల్లా బీజేవైఎం కార్యదర్శి మూనవత్ దేవేందర్ నాయక్ డిమాండ్ చేశారు. మహేశ్వరం మండల కేంద్రంలోని శారదా ఒకేషనల్ కాలేజీ విద్యార్థులతో కలిసి భారతీయ జనతా పార్టీ యువమోర్చా బీజేవైఎం ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడవ దేవేందర్ నాయక్, మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిల మొత్తాలను నమోదు చేస్తూ వారి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు .రాష్ట్రవ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో సుమారు లక్ష 50 వేల మంది విద్యార్థుల సంతకాలను సేకరించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో విద్యాశాఖకు సంబంధించిన కీలక బాధ్యతలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఎంఈఓ డిఈఓ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో పాఠశాలలు కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు ముయ్యడా శివ, రాహుల్ ,అభిలాష్ ,సాయి శారదా ఒకేషనల్ కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివారహస్వామి జయంతోత్సవాలను విజయవంతం చేయండి..!

- 23 నుంచి 26 వరకు ఉత్సవ వేడుకలు పూజలు.. - 25న కళ్యాణ మహోత్సవం- ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్



**కమాన్‌పూర్, ఆగస్టు 08(ది క్రైమ్ న్యూస్):** శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాలకు భక్తులు భారీ ఎత్తున తరలిరావాలని ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలో స్వయంభూ శ్రీ ఆదివరాహస్వామి జయంతోత్సవాలను ఈనెల 23 నుంచి 26 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కాంతారెడ్డి, ప్రధాన అర్చకులు వరప్రసాదాచార్యులు కోరారు. మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి క్షేతం వద్ద శనివారం స్వామి వారి జయంతోత్సవాలకు సంబందించిన కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. 23న విష్ణుసహస్రనామ పారాయణం, అంకురార్పణ, రక్షాబంధనం, మృత్సంగ్రహణం; 24న నిత్యాభిషేకం, గోపూజ, ఆదివరాహ హోమం చేపడతామన్నారు. 25న స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామన్నారు. 26న జయంతి సందర్భంగా అష్టోత్తర శతనామావళి, 108 కలశాలతో అభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. తెలంగాణతోపాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఏర్పాట్లు చేస్తున్నామని.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెకర్లు పాల్గొన్నారు.

## ధర్మపురి గురుకుల డిగ్రీ కళాశాలలో మైక్రోసాఫ్ట్ ఎక్సెల్ వర్క్ షాప్ ముగింపు: విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం



**ధర్మపురి, ఆగస్టు 08( ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడం, విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ఉన్న త విద్యా మండలి చేపట్టిన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ధర్మపురి లోని మహాత్మా జ్యోతిబాపూలే పురుషుల గురుకుల డిగ్రీ కళాశా లలో రెండు రోజుల వర్క్‌షాప్ విజయవంతంగా పూర్తయింది. శనివారం శాతవాహన విశ్వవిద్యాలయం సౌజన్యంతో డేటా మేనేజ్‌మెంట్ అనాలిసిస్ కోసం మైక్రోసాఫ్ట్ ఎక్సెల్ అనే అంశంపై కార్యక్ర మాన్ని నిర్వహించారు. కమలా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ. సంజీవ్ రాజు నిపుణుడిగా వ్యవహరించారు. ప్రొజెక్టర్ సహాయంతో డేటా ఎంట్రీ, డేటా ఆర్గనై జేషన్, మేనేజ్‌మెంట్ సమాచారాన్ని సమర్థవంతంగా నిర్వహించే విధానాలపై ప్రాక్టికల్ ఉదాహరణలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నా లజీ సమాచార సాంకేతిక విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ.రవి కుమార్ విచ్చేసి, మైక్రోసాఫ్ట్ ఎక్సె ల్‌లోని ప్రధాన విధులైన వీలూ కప్, హెచ్‌లూకప్, లాజికల్ ఫంక్ష న్స్ తో పాటు, అడ్వాన్స్ ఎక్సెల్ లో కృత్రిమ మేధను ఎలా ఉప యోగించాలో వివరించారు. అనంతరం విద్యార్థుల సందేహా లను నివృత్తి చేశారు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎల గందుల రాధాకిషన్ మాట్లాడు తూ ఆర్ట్స్, కామర్స్, సైన్స్ పరి శోధన వంటి వివిధ రంగాల్లో విద్యార్థులకు మైక్రోసాఫ్ట్ ఎక్సెల్ ఎంతో ఉపయోగకరమైన సాధ నమని తెలిపారు. ప్రాక్టికల్ సెష న్లను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించు కోవాలని సూచించారు. ఈ వర్క్‌షాప్ నిర్వహణకు సహ కరించిన శాతవాహన విశ్వవి ద్యాలయానికి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి, ప్రోగ్రామ్ కన్వీనర్ ఎ.వనిత మాట్లాడు తూ నిత్య జీవితంలోనూ,విద్య మరియు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలలో ఎక్సెల్ పాత్రను వివరించారు. స్వయంగా సాధన చేయడం ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు, నిపుణుల కు కళాశాల తరపున సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రేండ్ల ప్రశాంత్, అధ్యా పకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరవాది పున్నారెడ్డి విద్యారంగం సేవలు మరువలేనివి: పి ఆర్ టి యు బ్రహ్మా రెడ్డి



**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 8:** మధిర మండలం నిధానపురం గ్రామ మధిర మండలం జడ్పీ ఎస్ హెచ్ ఇల్లూరు ప్రధానోపాధ్యాయులు గా పనిచేసి రిటైర్డ్ అయిన అమరవాది పున్నా రెడ్డి ఇటీవల అనారోగ్య కారణంతో మరణించడంతో వారి సంస్మరణ సభను శనివారం నాడు, నిదానపురం గ్రామం లో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్తం లో ఘనం గా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సంఘం బాధ్యులు యర్రం వెంకట పున్నా రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో పున్నా రెడ్డి బంధువు జే ఎన్ టి యు మాజీ వీసి దగ్గుల నరసింహా రెడ్డి రిటైర్డ్ ప్రిన్సిపాల్ కర్నాటి రాం మోహన్ రావు మాట్లాడుతూ పున్నారెడ్డి సాధారణ రైతు కుటుంబం లో జన్మించి కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయి కి వెళ్లారని మంచి గణిత ఉపాధ్యాయునిగా మధిర చుట్టు ప్రక్కల ప్రాంతం లో చెరగని ముద్ర వేసారని ఎంతో మంది పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడం లో ఎంతో కృషి చేసారని విద్యారంగానికి వారు చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావ వేణు,భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ యర్రం రఘూరామి రెడ్డి, పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మా రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ,సుంకు రామకోటి రెడ్డి,పెన్షనర్స్ సంఘం మండల అధ్యక్షులు రామ బ్రహ్మా చారి తదితరులు మాట్లాడుతూ విద్యారంగానికి, నిధాన పురం గ్రామానికి వారు చేసిన కృషిని అభినందిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని. ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాధాకృష్ణారెడ్డి అమరవాది కోటిరెడ్డి పూర్వ విద్యార్థి సంఘం మాజీ బాధ్యులు అమరావతి శ్రీనివాసరెడ్డి బి గోవర్ధన్ రెడ్డి, పున్నా రెడ్డి బంధుమిత్రులు పాల్గొన్నారు.

# వల్బాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం: గ్రామస్తుల దరి చేరిన కార్పొరేట్ వైద్యం

**వీణవంక ఆగస్టు 8 (ది క్రైమ్ న్యూస్):** వల్బాపూర్ గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జమ్మికుంట ఆదిత్య అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సర్పంచ్ అందె శ్రీమతి–కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నకిలీ, కల్తీ ఆహార పదార్థాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతిరోజూ తగినంత మంచినీరు తీసుకోవడంతో పాటు ఆకుకూరలు, కూరగాయలను ఉడికించి తీసుకోవాలని, సమతుల్య ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించి, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వల్ల యువతలో ఊబకాయం పెరుగుతోందని, బరువును నియంత్రించుకోవడం ముఖ్యమని తెలిపారు. ఆదిత్య ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ఎలుక దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో బాలవికాస సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సంస్థ సహకారంతో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆదిత్య, అమృత ఆసుపత్రుల ఆధ్వర్యంలో గతంలో అనేక వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత పరీక్షలు, మందులు అందించామని, భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. తమ స్వగ్రామమైన వల్బాపూర్ ప్రజలకు ఆసుపత్రిలో ఉచిత ఓపీ సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ నామని విజేందర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని ఇంటిని ఆరోగ్యానికి తొలి కేంద్రంగా మార్చాలని సూచించారు. బాలవికాస కార్యక్రమాలు నిర్వహిస్తున్న 14 సెంటర్ల పరిధిలోని 180 గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు రూ.2 కోట్ల విలువైన మందులను ఉచితంగా





పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఆయా సెంటర్ల పరిధిలోని దాతల సహకారంతో ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ స్వాతి, కరోబార్ రాజశేఖర్, పాలకవర్గ సభ్యులు, ఆదిత్య ఆసుపత్రి పీఆర్వోలు రఫిక్, శ్రీకాంత్, దుర్గాప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది అనిల్‌రావు, మహేష్, శ్రావణ్, రంజిత్, పూజ, అనూష, శృతి తదితరులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రొంపి కుంటలో చేనేత దినోత్సవం: "ఆత్మీయ సన్మాన కార్యక్రమం"

**- పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు నేత ఆధ్వర్యంలో "ఆత్మీయ సన్మాన కార్యక్రమం"**

**రామగిరి,ఆగస్టు 08(ది క్రైమ్ న్యూస్):**–జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కమాన్‌పూర్ మండల పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు నేత ఆధ్వర్యంలో "ఆత్మీయ సన్మాన కార్యక్రమం" శుక్రవారం రాత్రి రొంపికుంటలోని పద్మశాలి భవనంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రామ్మూర్తి పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా హాజరైన ఇటీవల నూతనంగా ఎన్నికైన మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, రామగుండం కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి, శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానం డైరెక్టర్ కుందారపు శంకర్ లను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 2025–26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులకు పైగా సాధించి ఉమ్మడి కమాన్‌పూర్ మండలంలోని రొంపికుంట, నాగారం, గొల్లపల్లి, సిద్ధిపల్లి, జూలపల్లి, కల్వచర్ల, నాగెపల్లి గ్రామాలకు చెందిన పద్నాలుగు మంది పద్మశాలి విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిపి శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కల్వచర్లకు చెందిన వేముల చరత్ చంద్ర 576 మార్కులతో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అదేవిధంగా వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన పద్మశాలి కుల బంధువులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చేనేత వృత్తిని కాపాడుకోవడంతో పాటు విద్యలో పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. గత ఏడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తున్న కుందారపు బాపు సేవలను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, సాయిరి మహేందర్, డివిజన్ ఉపాధ్యక్షులు భీముని వెంకటస్వామి, మాజీ సర్పంచి ఎల్లే రామ్మూర్తి, రామగిరి కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు బండారి సదానందం, జర్నలిస్ట్ మాటేటి కుమార్, జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు కూచన మల్లయ్య, మహర్షి, ఓదెల పద్మశాలి మండల అధ్యక్షులు పర్ష రమేష్, సిద్ది పల్లె సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్, చిన్న ఓదాల సర్పంచ్ నాగుల రాజయ్య, మాజీ కౌన్సిలర్ ములుకుంట్ల కృష్ణస్వామి,





మాజీ సర్పంచులు రామ్ రాజశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ గుండేటి శ్రీమూర్తి, వార్డు సభ్యులు కొండి అనిల్, కనుకుంట్ల రాజేందర్, మానాల ప్రభాకర్, వేముల వెంకటేశం, మెరుగు శ్రీనివాస్, తదితర నాయకులు, పెద్దఎత్తున కుల బంధువులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి - బోనాల పండుగ వేడుకలు



**రామగిరి,ఆగస్టు 08(ది క్రైమ్ న్యూస్):**–తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన సంప్రదాయ పండుగ బోనాలు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పండుగను లిటిల్ మాస్టర్స్ స్కూల్ రొంపికుంటలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాల విశిష్టతను తెలియజేస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను చిన్నారులకు పరిచయం చేసి, వాటి గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లొ స్కూల్ కరస్పాండెంట్ జంగిలి మల్లేష్ యాదవ్, కొయ్యడ కుమార్ యాదవ్, రజిత, కొమలత, స్వాతి, శృతి, భాగ్యలక్ష్మి, నిరోష, ప్రవళిక,అంజలి పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 12ను వెంటనే రద్దు చేయాలి

**ఐ ఎఫ్ టి యు గుగులోత్ పటేల్**



**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 08:** ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం కోట రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు పటేల్ పాల్గొని మాట్లాడుతూ జీవో నెంబర్ 12 ను రద్దు చేయాలని జులై 24 2025 నుండి అమలులోకి వచ్చిందని కార్మికులకు 150 కోట్లు ఖర్చు చేస్తే 200 కోట్లు ప్రైవేటు సంస్థ మింగిందని దీనివల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 12 నీ వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సిఎస్సి హెల్త్ టెస్టుల పేరుతో 750 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని అవసరం లేని టెస్టులు చేసి కార్మికులపై భారీ నష్టాన్ని మోపుతున్నారని కార్మికులకు నష్టం చేసే సిఎస్సి టెస్ట్ లను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చరిత్రలో ఎప్పుడు లేనిది 2026 మే డే ను కలెక్టరేట్ లో సదస్సు టామ్ కామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు వారి వృత్తి నిమిత్తం భాష నిమిత్తం వారికి అవగాహన కల్పించి విదేశాల కంపెనీలలో పని చేయుటకు బోర్డు ద్వారా అన్ని ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని స్థానిక అదనపు కలెక్టర్ శ్రీజ, కమిషనర్ ఆఫ్ లేబర్ విజయభాస్కర్ రెడ్డి వారి వారి ప్రసంగాలతో కార్మికులకు భరోసా ఇచ్చారు. అర్హులైన కార్మికుల పిల్లలకు వెంటనే ఈ స్కీముని అమలు చేయాలని కోరారు. సంక్షేమ బోర్డులో 28 లక్షల 50 వేల మంది కార్మికులు నమోదై ఉన్నారు. కానీ 15,50,000 మంది కార్మికులకు మాత్రమే రెనివల్లో ఉన్నారు. మిగతా 13 లక్షల మంది కార్మికులను రెన్యువల్ చేయకుండా అర్హులు కాదని చూపడం దుర్మార్గపు చర్య అని అన్నారు వెంటనే పెండింగ్ లో ఉన్న రెన్యువల్స్ ని ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకొని రెన్యువల్ చేపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేయాలని అడ్డాలపై సేడ్లను మరియు మంచినీటి సౌకర్యం మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని 50 సంవత్సరాలు దాటిన కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా నెలకు పదివేల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని పెండింగ్ లో ఉన్న క్లైమ్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు ఉబ్బని దాసు, తీగల లాజర్, పడిశాల వీరబాబు, షేక్ పాషా, కుంట్ల సతీష్, మాలోతు రూపుల, దాసరి అనిల్, ఉబ్బని ఇజ్రాయిల్, ఉబ్బని బాబు, ఉబ్బని మధు, భాస్కర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పరుగులు పెడుతూ.. పతాకాలు సాధిస్తూ

**-400 మీటర్ల పరుగు పందెంలో ఆనందికి స్వర్ణ పతకం**

**- జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన కమాన్‌పూర్ క్రీడాకారిణి నల్లవెల్లి ఆనంది**



రామగిరి, ఆగస్టు 08(ది క్రైమ్ న్యూస్):–కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించుచున్న నల్లవెల్లి ఆనంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది.హనుమకొండలోని జేఎన్ఎం స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన ఐదో తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్లో కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనంది ప్రతిభ చాటింది. 18 సంవత్సరాల విభాగంలో నిర్వహించిన 400 మీటర్ల పరుగు పందెంలో 56 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణ పతకం సాధించింది.ఈ విజయంతో ఆనంది 21వ జాతీయ యువ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైంది. పంజాబ్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనుంది. కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి భారతి––శంకర్ దంపతుల రెండో కుమార్తె అయిన ఆనంది ప్రస్తుతం కమాన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. గతంలోనూ జాతీయ, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని పలు పతకాలు సాధించిన ఆమె, తాజాగా రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించి మరోసారి సత్తా చాటింది.ఆనంది జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో కమాన్‌పూర్ మండల ప్రజలు, కళాశాల అధ్యాపకులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయస్థాయిలోనూ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, కమాన్‌పూర్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

## కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్లు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన కమిటీ ఎన్నిక



**కరీంనగర్ టౌన్, ఆగస్టు8(ది క్రైమ్ న్యూస్):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం కరీంనగర్ జిల్లా కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్లు గ్రామంలో ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారం రామచంద్ర మాదిగ, కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంద రాజు మాదిగ హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా దండు అంజయ్య మాదిగ, దండు వరలక్ష్మీ మాదిగ వ్యవహరించగా, వారి ఆధ్వర్యంలోనే ఈ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ, మాదిగలు రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొమ్ముల రాజమల్లు మాదిగ, గాలి వెంకన్న మాదిగ, ఘోష్కి శంకర్ మాదిగ, ఎర్రోళ్ల ప్రసాద్ మాదిగ, దండు సరస్వతి, సాన కనకమ్మ, తార, కోరుకంటి రాజమ్మ, శనిగరం శారద, మాట్ల సుకన్య, కుమ్మరి మల్లమ్మ, నీళ్ల సుశీల తదితరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## యోగ పై విద్యార్థులకు అవగాహన...

**యోగ గురూజీ నాళ్ల శ్రీనివాసరావు ను సన్మానించిన విద్యార్థుల సంఘం**





**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 8:** మున్సిపాలిటీ పరిధిలో గల మధిర టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల శనివారం నాడు,విద్యార్థులకు, పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ యోగా గురూజీ నాళ్ల శ్రీనివాసరావు చే యోగ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యోగ ఆవశ్యకత వివరించుటయే గాక సూక్ష్మ వ్యాయామాలు , తేలికపాటి ఆసనాలు, మెదడు ఉద్దీపనకు కొన్ని ప్రాణాయామ ప్రక్రియలు, యోగా గురూజీ చేసి చూపించి, విద్యార్థులతో చేయించారు. అలాగే పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు మాధవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం,ఆసనాలు, ప్రాణాయామం,ఆచరించి తాము వివేకవంతులైన ఉత్తమ విద్యార్థులుగా రూపొంది పాఠశాలకు కుటుంబాలకు పేరు తెచ్చుటయే గాక శ్రద్ధగా చదువుకొని జీవితంలో సౌకర్యవంతంగా స్థిరపడాలని కోరారు. తాను కూడా ప్రతిరోజు ప్రాణాయామం చేస్తానని పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు తెలిపారు. అలాగే విద్యార్థులకు ప్రతిరోజు మీరంతా యోగ సాధన చేయాలని పిలుపునిచ్చారు. శిక్షణ అనంతరం యోగా గురూజీ నాళ్ళ శ్రీనివాసరావు ని పూర్వ విద్యార్థి సంఘం బాధ్యులు, ఉపాధ్యాయ వర్గం ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం బాధ్యులు ఖాన్, వెంకటరమణ గుప్తా, నాగభూషణం, టివిఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యజిత్, ఉపాధ్యాయ వర్గం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## హర్ష కేతన్ సేవ ఫౌండేషకు ఆర్థిక సహాయం




**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్): ఆగస్టు 8 :** మధిర పట్టణంలో బంజారా కాలనీలో త్వరలో ప్రారంభం కానున్న హర్షకేతన్ స్వచ్ఛంద సేవ ఫౌండేషన్ ఏర్పాటు నూతన కార్యాలయంనుకు సంఘ సేవ చేయాలని అనే దృఢ సంకల్పంతో తానే అన్ని ఐ నిరుపేదలకు మరియు అనాధలకు తన వంతుగా నిత్యం అన్నదాన కార్యక్రమం చేపట్టాలని సేవ చేయాలనుకుంటున్నా ప్రజా సేవకుడు హర్ష కేతన్ స్వచ్ఛంద సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరపాటి సురేష్ చమారుకు మిత్రుడు వైరా మండలం గరికపాడు నివాసి గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ హైడ్రా లాజిసు గెజిటెడ్ ఆఫీసర్ తాలూరి వెంకటేశ్వర్లు, సంఘ సేవకు చేయూతగా భోజనంపాత్రను నిమిత్తం 5000 రూపాయలను వితరణ గాను ఫౌండేషనకు మధిరలో తన కార్యాలయంలో శనివారం నాడు అందజేసినారు, మానవసేవే మాధవసేవగా ప్రతి ఒక్కరూనా యొక్క సేవ కార్యక్రమాలకు మీ వంతు గా చేయూత నివ్వాలని మిత్రుడు వెంకటేశ్వర్లుకు సురేష్ చమారు హృదయపూర్వక కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## గుమ్మడిదలలో అంగరంగ వైభవంగా బోనాలు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** గుమ్మడిదల మున్సిపల్లో శనివారం నిర్వహించిన దుర్గమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు నిర్వాహకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలంతా భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణలో బోనాల పండుగకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని, తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పండుగలను ప్రజలంతా ఐక్యతతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. గుమ్మడిదల ప్రాంతం మరింత అభివృద్ధి చెందేలా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తాము నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గుమ్మడిదల ప్రాంత ప్రజలందరికీ మంచి జరగాలని, నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూసేకరణ, పునరావాసానికి నిధుల కొరత రానివ్వం

● సాగునీటి ప్రాజెక్టుల పనులకు భూసేకరణ, ఆర్అండ్ఆర్‌ను సమాంతరంగా పూర్తి చేయాలి ● మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులు వెంటనే పునఃప్రారంభించాలి ● పత్తిపాక రిజర్వాయర్ డీపీఆర్ ఆగస్టు నెలాఖరులోగా సిద్ధం చేయాలి ● అనుమతుల పేరుతో సాగునీటి ప్రాజెక్టుల పనులు నిలిచిపోరాదు ● సాగునీటి ప్రాజెక్టుల పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం--పునర్నిర్మాణం పనులకు నిధుల కొరత రానివ్వబోమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతి అభివృద్ధి పనులపై ఇన్చార్జి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పొన్నం ప్రభాకర్ నాలుగు జిల్లాల కలెక్టర్ల తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం--పునర్నిర్మాణం కోసం రూ.5 వేల కోట్లు సమకూర్చేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని , ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదలయ్యాయని, మిగిలిన రూ.3 వేల కోట్ల విడుదల ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. నిధుల కొరత కారణంగా పూర్తికి చేరువలో ఉన్న ఏ సాగునీటి ప్రాజెక్టు పనులు నిలిచిపోవడానికి వీల్లేదని మంత్రి స్పష్టం చేశారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూసేకరణకు అవసరమైన నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు. ఏ ప్రాజెక్టుకు ఎంత నిధులు అవసరమో స్పష్టంగా పేర్కొంటూ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అవసరమైన ఆర్థిక అనుమతులు, టోకెన్లు పొందడంలో జాప్యం చేయరాదన్నారు.ఇంజినీరింగ్ పనులు కొనసాగుతుండగానే సాధ్యమైన ప్రాంతాల్లో భూసేకరణ, భూ యజమానులకు పరిహారం చెల్లింపు, నిర్వాసిత కుటుంబాల పునరావాస ప్రక్రియలను సమాంతరంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రక్రియల పేరుతో పనులు మరోసారి నిలిచిపోకుండా నిర్దిష్ట కాలపరిమితితో కార్యాచరణ రూపొందించాలని సూచించారు.మిడ్‌మానేరు ఎడమ కాలువ మిగులు పనులను తక్షణమే పునఃప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. సుమారు నాలుగున్నరేళ్లుగా నిలిచిపోయిన పనులకు అడ్డంకిగా ఉన్న భూసంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.సవరించిన అంచనాలు సిద్ధం చేయడం, భూసేకరణ, టెండర్ల ప్రక్రియ, చట్టబద్ధ అనుమతుల సాధన వంటి అన్ని ప్రక్రియలను సమాంతరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పత్తిపాక రిజర్వాయర్ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ప్రతిపాదించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ద్వారా కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు కాకతీయ ప్రధాన కాలువలో డి-83 నుంచి డి-94 వరకు ఉన్న 2.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ధర్మపురి, చొప్పదండి, పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుందని మంత్రి తెలిపారు.పత్తిపాక వద్ద 3 టీఎంసీలు లేదా 5 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించే రెండు ప్రత్యామ్నాయాలను అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు. లైడార్ సర్వే, డేటా ప్రాసెసింగ్ ఇప్పటికే పూర్తయ్యాయని, బోర్‌హోల్ డ్రిల్లింగ్, ట్రయల్ పిట్స్, జియోటెక్నికల్ పరిశోధనలు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు.ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక రిజర్వాయర్ డీపీఆర్ సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి సమస్యకు 'యాక్షన్ పాయింట్'గా కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులపై ప్రత్యేక జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు.ఏ ప్రాజెక్టులో ఏ సమస్య ఉంది, దాని పరిష్కారానికి ఎంత నిధులు అవసరం, ప్రస్తుతం ఏ దశలో ఉంది, ఎప్పటిలోగా పరిష్కరిస్తారనే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన ప్రతి సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చి, తదుపరి సమీక్ష నాటికి తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటికే వేల కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించిన సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేసి వాటి ఫలాలను రైతులకు అందించడంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్ లేదా అనుమతుల కారణంగా ఏ సాగునీటి ప్రాజెక్టు నిలిచిపోయినా వెంటనే ప్రతిపాదనలు పంపాలని, నిధులకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు మరింత ఆలస్యం లేకుండా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు : సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ పనులను శాఖల మధ్య సమన్వయంతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులకు సంబంధించిన సమస్యలను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సూచించారు. ప్రాజెక్టుల పనుల్లో జాప్యానికి కారణమవుతున్న



అంశాలను ప్రాజెక్టుల వారీగా గుర్తించి, వాటికి స్పష్టమైన కాలపరిమితితో పరిష్కారం చూపాలని తెలిపారు. ఇప్పటికే పూర్తయిన పనులను వినియోగంలోకి తీసుకురావడంతో పాటు మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి రైతులకు సాగునీటి ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష : జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులు ఎక్కడైనా అవసరమైతే వాటిని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో సమస్యలు తలెత్తిన వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు.పెద్దపల్లి, రామగుండం మున్సిపల్ పరిధిలో ఇంజినీరింగ్ విభాగంలో అధిక సంఖ్యలో ఖాళీలు ఉన్నాయని కలెక్టర్ మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఇంజినీరింగ్ విభాగంలోని ఖాళీలను భర్తీ చేస్తే మున్సిపల్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాలుగు జిల్లాల కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల సంబురాలు.. బోనమెత్తిన విద్యార్థినీ విద్యార్థులు

● ప్రగతి పాఠశాలలో ఘనంగా బోనాల సంబురాలు ● సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల సందడి
● కల్వచర్ల పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పణ ● పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి

**రామగిరి, ఆగస్టు 08(ది క్రైమ్ న్యూస్) :**-తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల వేడుకలు స్థానిక ప్రగతి పాఠశాలలో శనివారం నేత్ర పర్వంగా హోరెత్తాయి.రామగిరి మండలం సెంటనరీ కాలనీ లోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఆషాడమాసం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించినటువంటి ప్రగతి బోనాల జాతర కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి ప్రజ్వలన చేసి అమ్మవారి చిత్రపటానికి పూల మాల వేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై బోనం ను సంప్రదాయకరంగా తయారు చేసి, బోనాలతో పాఠశాల విద్యార్థులు అమ్మవారికి పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.అమ్మవారి, పోతురాజు వేషధారణలతో విద్యార్థులు కనువిందు చేశారు. విద్యార్థులు విద్యార్థినిలు చీరకట్టు సాంప్రదాయ దుస్తులలో బోనాల సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు భక్తిశ్రద్ధలతో బోనాలను తీసుకొని ఊరేగింపుగా కల్వచర్ల పోచమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ఉన్న విశిష్టతను చాటేలా విద్యార్థులు సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు విశిష్టమైన స్థానంతో పాటు కట్టు, బొట్టు, ఆచార వ్యవహారాలతో మహోన్నత స్థానం ఉందన్నారు. మారుమూల పల్లె నుంచి నగరం వరకు బోనాల సంబురాలు అంతట హోరు ఎత్తుతున్నాయని తెలిపారు. ఆషాడ మాసం, శ్రావణ మాసాలలో తెలంగాణ అంతట బోనాల సంబురాలతో మురిసిపోతున్నాయని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులలో బోనాల విశిష్టతను తెలియజేసేందుకు పాఠశాలలో ప్రతి సంవత్సరం బోనాల సంబురాలని జరుపుతున్నామని వివరించారు. బోనాల పండుగ తెలంగాణ ప్రజల భక్తి, విశ్వాసాలకు ప్రతీక మాత్రమే కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని అన్నారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచి ప్రజల ఆరోగ్యం,



సుఖసంతోషాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని కోరుకోవడం బోనాల పండుగ ప్రత్యేకత అని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం కూడా పాఠశాల బాధ్యతేనని పేర్కొన్నారు.పాఠశాల ఇంచార్జ్ కొప్పుల గోవర్ధన్ రావు మాట్లాడుతూ.. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మన సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యతా భావం పెంపొందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగ వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల సందడి, భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనం సమర్పణ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

## చట్టవిరుద్ధమైన పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు: టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్

### పెద్దంపేటలో పేకాట స్థావరంపై దాడి, ఏడుగురు వ్యక్తులు అరెస్ట్



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** చట్టవిరుద్ధమైన పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దంపేట గ్రామంలో డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కల పేకాట ఆడుతున్నారనే సమాచారంతో రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో, నార్కోటిక్/టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న ధర్మాజీ లక్ష్మణ్, లాయిశెట్టి మహేష్, బంగారి నారాయణ, ఆదిచర్ల శివ సాయి, మెరుగు వెంకటస్వామి, మాచర్ల ఆకాష్, ఆసర్ల మల్లేష్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 14,730 రూపాయల నగదు, 52 పేకముక్కలు, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడటం, నిర్వహించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు కోసం అంతర్గాం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

## గోదావరిఖని రామాలయంలో డ్రైవర్ సదానందం హఠాన్మరణం

### గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే మనోహర్



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని రామాలయంలో డ్రైవర్ సదానందం హఠాన్మరణం చెందినట్లు గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే మనోహర్ వెల్లడించారు. శనివారం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన జరిగింది. కృష్ణానగర్ కు చెందిన దాసరి సదానందం ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్నారు. బంధువైన మద్దెల పోసక్క దశదినకర్మ అనంతరం గుడిలో నిద్రించేందుకు 7.8.2026 రాత్రి గోదావరిఖని రామాలయానికి వెళ్లారు. 8.8.2026 తెల్లవారుజామున 2.30 గంటలకు ఆయన ఎంతకీ లేవకపోవడంతో బంధువులు కుమారుడికి సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు వచ్చి 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యులు సదానందం మృతి చెందినట్లు తెలిపారు. గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే మనోహర్ మాట్లాడుతూ మృతుడికి భార్య దాసరి శారద, ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు. భార్య దాసరి శారద ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు.

## కేరళ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

### ఆకట్టుకున్న విద్యార్థుల సాంప్రదాయ వేషాదరణ





**జమ్మికుంట ఆగస్టు 8 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ వేడుకలను జమ్మికుంట కేరళ పాఠశాలలో శనివారం రోజునఘనంగా నిర్వహించారు విద్యార్థుల్లో చిన్నతనం నుంచే మంచి విద్యను అభ్యసించడంతో పాటు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కల్పించడంలో ఎంతో ప్రాధాన్యత వహిస్తున్న కేరళ పాఠశాల విద్యార్థులు అమ్మవారికి పూజలు చేసి పోతురాజు వేషధారణలతో కనివిందు చేశారు ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కే ఎస్ బెన్ని గారు అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేస్తూ తద్వారా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీక అయినబోనాల పండుగ విశిష్టమైన స్థానంతో కట్టుబొట్టు ఆచార వ్యవహారాలతో మహోన్నత స్థానం ఉందన్నారు పాఠశాల ప్రాంగణమంతా విద్యార్థుల వేషధారణతో నృత్యాలతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొందని తెలియజేశారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## హుజురాబాద్ బీసీ గురుకులలో ఘనంగా బోనాల వేడుకలు..





**హుజురాబాద్ ఆగస్ట్ 8(ది క్రైమ్ న్యూస్)** హుజరాబాద్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలికల పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తుల్లో బోనాలు పెట్టుకుని అమ్మవారికి పూజలు చేశారు. పాఠశాల ఆవరణం మొత్తం భక్తిశ్రద్ధలతో జాతర వాతావరణంతో నిండిపోయింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ టి .శారద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగైన బోనాలను పాఠశాల ఆవరణంలో నిర్వహించి అమ్మవారికి బోనం సమర్పించామని పసుపు కుంకుమ వేపాకులతో అలంకరించిన బోనాలను ఎత్తుకొని ఉపాధ్యాయులు, విద్యార్థినిలు చేసిన ఊరేగింపు ప్రత్యేకంగా ఉందని తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ఉన్న ప్రాధాన్యతను చాటుతూ ఈ వేడుకను పాఠశాలలో నిర్వహించడం తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాలను విద్యార్థులకు తెలిసే విధంగా నిర్వహించామని ప్రిన్సిపల్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ టి.శారద, ఏటీపీ నాగరాణి, బి డబ్ల్యు నీరజ, కే రజిత, పి రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మద్యం దుకాణాలు బంద్

### ఫ్యూచర్ సిటీ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి



**మహేశ్వరం ఆగస్టు 08, (ది క్రైమ్ న్యూస్):** నేడు నగరంలో జరిగే బోనాల పండుగ సందర్భంగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో మద్యం దుకాణాలు బార్లు మూసివేస్తునట్లు ఫ్యూచర్ సిటీ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ ప్రజల ప్రశాంతత కోసం తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968 సెక్షన్ 20 ప్రకారం ఉత్తర్వులు జారీ చేశామన్నారు. నేడు ఉదయం 10 గంటల నుండి రేపు సోమవారం ఉదయం 10 గంటల వరకు ఉత్తర్వులు వర్తిస్తాయన్నారు. అయితే స్టార్ హోటల్ లోని బార్లు అలాగే రిజిస్టర్డ్ క్లబ్బులలోని బార్లకు ఈ ఉత్తర్వులు వర్తించవన్నారు. బోనాల పండుగ వేడుకలు ప్రశాంతత వాతావరణంలో జరిగేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలతో పాటు వ్యాపారస్తులు సంబంధిత నిర్వాహకులు ఈ ఉత్తర్వులను తప్పనిసరిగా పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని ఫ్యూచర్ సిటీ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి విజ్ఞప్తి చేశారు.

## రాజేందర్ రెడ్డి మృతికి నష్టపరిహరమేది...? నిందితులేరి....?: మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**గన్నేరువరం, ఆగస్టు8(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లిలో ఇటీవల ఆత్మాహత్య చేసుకున్న బేతెల్లి రాజేందర్ రెడ్డి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం పరామర్శించారు.అనంతరం రసమయి మాట్లాడుతూ.... రాజేందర్ రెడ్డిపై దాడికి పాల్పడి ఆయన మృతికి కారకులైన ఐదుగురిని పట్టుకోవడంలో పోలీసులు ఎందుకు శ్రద్ధ చూపడంలేని, ఎవరి మాటతో కేసును నీరుగార్చేందుకు చూస్తున్నారని ప్రశ్నించారు.ఎమ్మెల్యే పిఏ మురళీధర్ రెడ్డి వేదింపుల వల్లే రాజేందర్ రెడ్డి మృతి చెందాడు కనుక ఆయన కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, వారంరోజులైనా ఎమ్మెల్యే కవ్వంపల్లి స్పందిచకపోతే బాధిత కుటుంబంతో పాటు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని రసమయి హెచ్చరించారు.పార్టీ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, మాజీ జెడ్పీటీసీలు మాడుగుల రవీందర్, సిద్దం వేణు,తాళ్ళపల్లి శేఖర్ గౌడ్ నాయకులు పుల్లెల లక్ష్మణ్,నేత సుధాకర్, లింగాల మహేందర్ రెడ్డి,అటికం శ్రీనివాస్,అటికం రవి,నేలపట్ల శంకర్,బద్దం తిరుపతి రెడ్డి తదితరులు రసమయి వెంట పరామర్శలో పాల్గొన్నారు.

# సింగూర్ నీటిని తాగునీటి అవసరాలకే వినియోగించాలి

## ● వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** నిజామాబాద్, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం సింగూర్ జలాశయంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వినియోగిస్తూ, రానున్న వర్షాలను సద్వినియోగం చేసుకునేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన నిర్వహించిన జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వర్చువల్ విధానం ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, సింగూర్ జలాశయంలో ప్రస్తుతం 4.140 టీఎంసీల నీరు నిల్వ ఉందని, జలాశయానికి మరమ్మతులు చేపడుతున్నందున పూర్తి సామర్థ్యం మేరకు నీటిని నిల్వ చేయలేని పరిస్థితి ఉందని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకు వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ సుమారు 60 నుంచి 90 రోజుల వరకు తాగునీటి అవసరాలను తీర్చగలదని తెలిపారు. రానున్న రోజుల్లో సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సింగూర్ జలాశయాల్లో మరో 4 టీఎంసీల వరకు వరద నీటిని నిల్వ చేసుకునేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తద్వారా నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రానున్న ఐదారు నెలల పాటు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడవచ్చని పేర్కొన్నారు. జలసిరి కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాల పెంపు వర్షపు ప్రతి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో కామారెడ్డి జిల్లాలో జలసిరి కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేయడం, భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టాలను పెంచేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అలాగే కామారెడ్డి జిల్లాలోని కౌలాస్ నాలా, పోచారం ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటిమట్టాన్ని సంతరించుకున్నాయని తెలిపారు. ఆయకట్టు పరిధిలోని పంటలకు సాగునీటిని అందించేందుకు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి నిర్వహణ, పంటల ప్రణాళికపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని నిజాంసాగర్, శ్రీరాంసాగర్, సింగూర్, కౌలాస్ నాలా, పోచారం, రామడుగు తదితర జలాశయాల నీటి నిల్వల పరిస్థితి, ఆయకట్టు పంటలకు సాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే



పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా,ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, అదనపు కలెక్టర్ వి. భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా రెవెన్యూ అధికారి గీత, నీటి పారుదల, భూగర్భ జలాలు, వ్యవసాయ, ఉద్యానవన కామారెడ్డి అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. బాన్స్వాడ ఆర్డిఓ రవీందర్ రెడ్డి. కామారెడ్డి వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి.

# విద్యా వైద్యం అందరికీ అందేటట్లు అందుబాటులోకి తేవాలి

## సిపిఐ నేత పశ్య పద్మ డిమాండ్






**కామారెడ్డి ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను నిరసిస్తూ సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు శనివారం నాడు బాన్సువాడ పట్టణంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ విచ్చేసి అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయిలో మెరుగైన విద్య వైద్యం అందించాలని ప్రతి యువకుడికి ఉపాధి కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను అరికట్టాలని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించింది. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర కు సంబంధించి చట్టబద్ధత కల్పించాలని కార్మికుల హక్కులను పరిరక్షించాలని, కార్మికులు సాధించుకున్న చట్టాలను అమలు చేయాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు మహిళలకు రిజర్వేషన్ అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని మహిళా రిజర్వేషన్ను తక్షణమే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని యధాతనంగా కొనసాగించాలని ఆమె తెలిపారు.కాబట్టి కేంద్ర ప్రభుత్వం అవినీతి కార్పోరేట్ అనుకూల విధానాలను నిలిపివేసి ప్రజా సంక్షేమ పాలన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభమైన పాదయాత్ర సంగమేశ్వర కాలనీ, హరిజనవాడ, పాత బాన్సువాడలో కొనసాగింది. ఈ కార్యక్రమంలోసిపిఐ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ దుబాస్ రాములు, డి శంకర్, శ్రీనివాస్, గంగాధర్, ఎల్లయ్య,, అబ్రహం, సర్దార్, అశోక్ గౌడ్, శివాజీ, అడబల్లి. రాజు, పోశెట్టి వారు మాధవరావు, బసవంతరావు,

## హాలియా పట్టణంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి.. రోడ్లపై చెత్త వేస్తే జరిమానా: చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**నల్గొండ జిల్లా ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** హాలియా మున్సిపాలిటీలో రోజువారీ పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు హరితహారం మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి తెలిపారు. రోజువారీ పారిశుద్ధ్య, మొక్కల సంరక్షణ పర్యవేక్షణ కార్యక్రమాల్లో భాగంగా మెయిన్ రోడ్డులోని మీడియన్ ప్లాంటేషన్‌లో హరితహారం మొక్కల చుట్టూ పాదులు తీసి, కలుపు మొక్కలను తొలగించే పనులను ఆయన పర్యవేక్షించారు. అనంతరం మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా మెయిన్ రోడ్డు వెంట పేరుకుపోయిన మట్టి కుప్పలు, రాళ్లు, చెత్తాచెదారాన్ని శానిటేషన్ సిబ్బందితో తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారస్తులు రోడ్లపై చెత్త వేయవద్దని సూచించారు. ప్రతిరోజూ సాయంత్రం మున్సిపల్ ట్రాక్టర్ చెత్త సేకరణ కోసం వస్తుందని, వ్యాపారులు తమ చెత్తను ట్రాక్టర్‌లోనే వేయాలని కోరారు. రోడ్లపై చెత్త వేసే వారికి నిబంధనల ప్రకారం జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. ప్రజలు, వ్యాపారులు మున్సిపాలిటీకి సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన సూచించారు. "పరిశుభ్రమైన హాలియా.. ఆరోగ్యకరమైన హాలియా" లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చైర్మన్ పిలుపునిచ్చారు.

## మదీనాగూడలో బెలూన్ల గ్యాస్ సిలిండర్ పేలుడు..

### ముగ్గురికి తీవ్ర గాయాలు




**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదీనాగూడలో శనివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బెలూన్లలో గ్యాస్ నింపే సమయంలో ఒత్తిడి పెరగడంతో సిలిండర్ ఒక్కసారిగా పేలిపోయింది. ఈ ఘటనలో సమీపంలో ఉన్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం.. మదీనాగూడ సమీపంలో బెలూన్లలో గ్యాస్ నింపుతుండగా సిలిండర్‌లో ఒత్తిడి అధికమై ఒక్కసారిగా పేలిపోయింది. భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదంలో సమీపంలో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సిలిండర్ నాణ్యత లోపం వల్ల పేలిందా.. లేక పరిమితికి మించి గ్యాస్ నింపడం కారణమా అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు. అనుమతులు లేకుండా నాసిరకం సిలిండర్లతో వ్యాపారాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## పేదలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోంది: ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అత్యవసర వైద్య చికిత్స కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీకి చెందిన జయలక్ష్మికి రూ.4 లక్షల ఆర్థిక సహాయం మంజూరైంది. మంజూరు పత్రాన్ని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతిగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఆపన్నహస్తంగా నిలుస్తోందన్నారు. ఆపదలో ఉన్న వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ నిరంతరం సేవలందిస్తోందని తెలిపారు. వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి ప్రగడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేస్తాం

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని స్ప్రింగ్ వ్యాలీ కాలనీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించి, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శనివారం కాలనీలో పర్యటించారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పర్యటించిన ఆయన స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ స్ప్రింగ్ వ్యాలీ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో అసంపూర్తిగా ఉన్న రోడ్లు, డ్రైనేజీ పనులను పూర్తి చేయడంతో పాటు తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచాలని, అవసరమైన ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీ వాసుల సమస్యలను విన్న గాంధీ మాట్లాడుతూ.. వారి దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలనీ అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని, అసంపూర్తిగా ఉన్న రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని చెప్పారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని, తాగునీటి వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు అవసరమైన చోట వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్కులను అభివృద్ధి చేసి కాలనీ వాసులకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని పేర్కొన్నారు. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని గాంధీ హామీ ఇచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఈ పర్యటనలో నాయకులు, స్ప్రింగ్ వ్యాలీ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కుర్రాటి లింగారెడ్డి



**నల్గొండ జిల్లా ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పరిధిలోని నాయినవానిగూడెం గ్రామానికి చెందిన రైతు కుటుంబ సభ్యుల విషాదంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కుర్రాటి లింగారెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి చెందిన రైతు వెంకటేశ్వర్లు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఈ నెల 7వ తేదీ ఉదయం 10:30 గంటల సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కుర్రాటి లింగారెడ్డి నాయినవానిగూడెం గ్రామానికి చేరుకుని వెంకటేశ్వర్లు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు, స్థానికులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ సురేష్ షెట్కర్ జన్మదిన వేడుకలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** :కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని బాన్సువాడ పట్టణంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జన్మదిన వేడుకలను రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ స్వగృహంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షెట్కర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీ సురేష్ షెట్కర్ ఆయురారోగ్యాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలో మరిన్ని సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్, కృష్ణ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మోసీన్ , జిల్లా యువజన అధ్యక్షులు మధు సుధన్ , షాహబ్ , రవీందర్ రెడ్డి , అశోక్ రెడ్డి , గుడాల నగేష్ , కొట్టం గంగాధర్ నాయకులు గోపాల్ రెడ్డి, నార్ల రవీందర్ ,ఎజాస్ , హకీమ్ , నర్సన్న చారి శివదయాళ్ , వెంకన్న సెట్ రమేష్ , కాశీరాం షోయెబ్ , గౌస్ తదితరులు నాయకులూ పాల్గొన్నారు.

## ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టాలి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

### నల్గొండ జిల్లాలో నీటి వనరుల పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ




**నల్గొండ ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లాలో నీటి వనరుల పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ నల్గొండ: జిల్లాలో నీటి వనరులను పరిరక్షించడంతో పాటు భూగర్భ జలాలను పెంపొందించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నల్గొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా నీటి పారుదల, నీటి వనరుల సంరక్షణపై సమీక్ష సమావేశంలో ఆయన అధికారులతో చర్చించారు. జిల్లాలో ప్రస్తుతం వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, నీటి వనరుల లభ్యత తదితర అంశాలపై అధికారులు మంత్రికి వివరించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటి నిల్వ, సంరక్షణకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. జలశక్తి కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల పెంపుదలకు మరింత విస్తృతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఫామ్ పాండ్స్, ఇంకుడు గుంతలు, చెక్‌డ్యామ్‌లు, పంట కుంటలు వంటి నీటి సంరక్షణ నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. అలాగే ఇప్పటికే ఉన్న నీటి వనరుల పునరుద్ధరణతో పాటు కొత్తగా నీటి నిల్వ నిర్మాణాలను ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. పట్టణాలు, గ్రామాల్లో రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ విధానాన్ని విస్తృతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. "వర్షపు ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలి. నీటి వనరులను పరిరక్షించి, భూగర్భ జలాలను పెంచేందుకు సమన్వయంతో పనిచేయాలి" అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. జిల్లాలో నీటి వనరుల పరిరక్షణకు అవసరమైన చర్యలను ప్రాధాన్యతతో చేపట్టి, ప్రజలకు భవిష్యత్‌లో నీటి కొరత లేకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## కడుపునొప్పి బాధ భరించలేక ఉరి వేసుకుని మహిళా మృతి



**కామారెడ్డి ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బాన్సువాడ పట్టణానికి చెందిన రజిని, భర్త పేరు బాలరాజు, వయసు 34 సంవత్సరాలు, కుల మోచి వృత్తి బిజినెస్ ,నివాసం టీచర్స్ కాలనీ, బాన్సువాడ అను ఆమె గత మూడు సంవత్సరాల నుండి తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రిలో చూపించిన నయం కాకపోవడంతో జీవితం మీద విరక్తి చెంది 07.08 2026 రోజున మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో లోపల నుండి గడియ పెట్టుకొని, తనకు తానుగా చున్నీతో ఫ్యాన్కు ఉరిరవేసుకొని చనిపోయినదని మృతురాలి తండ్రి ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనయినది.

## చికిత్స పొందుతూ ఆర్మీ జవాన్ మృతి....



**బెజ్జంకి, ఆగస్టు8(ది క్రైం న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం బేగంపేటకు చెందిన ఆర్మీ జవాన్ బొల్లం సత్తయ్య డిల్లీలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. సత్తయ్య అనారోగ్యంతో బాదపడుతూ ఆసుపత్రిలో చేరగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. సత్తయ్యకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉండగా జవాన్ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

# ఆంధ్రప్రదేశ్

## మెగా డీఎస్సీని.. దగా డీఎస్సీ అంటే ఎలా

### అసలు డీఎస్సీ అంటే జ్ఞతం తెలియని వరే విమర్శలు

### కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే నిందలేస్తారా

### కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద డీఎస్సీ టీచర్ల ధర్నా

కర్నూలు : వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరుతూ మెగా డీఎస్సీ 2025 ఉపాధ్యాయులు కదం తొక్కారు. కడప, అనంతపురం నుంచి భారీగా చేరుకున్న టీచర్లు కర్నూలు కొండారెడ్డి బురుజు నుంచి జెడ్పీ కార్యాలయం వరకు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయుల నియామకాలపై కుట్రలు చేయొద్దంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. వాస్తవాలు వివరించినా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు చేసిన వారికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మెగా డీఎస్సీపై వైకాపా కుట్రలను తిప్పికొట్టేందుకే శనివారం చలో కర్నూలు కార్యక్రమాన్ని చేపట్టామని ఉపాధ్యాయులు తెలిపారు. 2025 మెగా డీఎస్సీలో తాము కష్టపడి ఉద్యోగాలు సాధిస్తే ఓర్చుకోలేని వైకాపా నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దగా డీఎస్సీ అంటే టీచర్లందరూ వైసీపీపైన యుద్ధం చేస్తారని వార్నింగ్ ఇచ్చారు. మెగా డీఎస్సీ నిర్వహించిన మంత్రి నారా లోకేశ్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. డీఎస్సీ అంటే చంద్రబాబు... చంద్రబాబు అంటే డీఎస్సీ అని తెలిపారు. టీచర్లపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్తామంటూ ఉపాధ్యాయులు హెచ్చరించారు. వైకాపా ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ ప్రకటన లేక ఎంతోమంది నిరుద్యోగులు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకంతో 16 వేలకు పైగా డీఎస్సీ ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. వైకాపా తప్పుడు ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు. జిల్లాలోని కొండారెడ్డి బురుజు నుంచి మెగా డీఎస్సీ 2025 ఆత్మ గౌరవ ర్యాలీ ప్రారంభమైంది. ఉపాధ్యాయుల హక్కు – న్యాయమైన నియామకాలకు మద్దతు అంటూ ఉపాధ్యాయ సంఘాలు పిలుపునిచ్చాయి. మెగా డీఎస్సీ నియామకాలపై జరుగుతోన్న తప్పుడు ప్రచారం, నిరాధార ఆరోపణలను ఖండిద్దాం అంటూ ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన వందలాది నూతన ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. కర్నూలు కొండారెడ్డి బురుజు నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగనుంది. కర్నూలు నడిబొడ్డున కొండారెడ్డి బురుజు వద్ద 'థ్యాంక్యూ సీఎం సార్... థ్యాంక్యూ మినిస్టర్ నారా లోకేశ్' అంటూ టీచర్స్ నినాదాలు చేశారు. కొండారెడ్డి బురుజుపైకి ఎక్కిన ఉపాధ్యాయులు.. వైసీపీకి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. 'కష్టపడి చదివి ఉద్యోగాలు పొందాం... ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు. మాపై వైసీపీ దుష్ప్రచారం చేయడం తగదు' అంటూ ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ అంటే మీనింగ్ తెలియని వాళ్లు తమపై ఆరోపణలు చేస్తున్నారని ఉపాధ్యాయులు మండిపడ్డారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వని వారు నేడు విమర్శించడం సిగ్గు చేటన్నారు. డీఎస్సీ పరీక్షలు రాయని వారు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు.. ఆరు నెలల్లో నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయులతో పెట్టుకొని 11 సీట్లకు పరిమితమైందని.. టీచర్స్‌ను అవమానిస్తే వచ్చే ఎన్నికల్లో వైసీపీ పీఠం మళ్లీ కదిలిస్తామని హెచ్చరించారు.

## 17 నుంచి ఎపి శాసనభ సమావేశాలు

అమరావతి,ఆగస్ట్8 : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 17వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. 17వ తేదీన ఉదయం 10 గంటలకు శాసన మండలి మొదలు కానుంది. ఈ మేరకు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ శనివారం నోటిఫికేషన్ విడుదల చేశారు. శాసనసభ, శాసనమండలి సెషన్ సమావేశానికి అధికారిక నోటిఫికేషన్ జారీ చేశారు. నాలుగు రోజుల పాటు 50వ వర్షాకాల సమావేశాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. 17వ తేదీ ఉదయం 9 గంటలకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు మొదలవుతాయని నోటిఫికేషన్‌లో గవర్నర్ పేర్కొన్నారు. 17వ తేదీ ఉదయం 10 గంటలకు శాసన మండలి సమావేశాలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. 17వ తేదీ ఉదయం ఉభయ సభల బీఏసీలు సమావేశం కానున్నాయి. సమావేశాలు ఎన్ని రోజులు జరగాలి, అజెండాను ఉభయ సభల బీఏసీలు ఖరారు చేయనున్నాయి.

## అత్యవసర సమయాల్లో సిపిఆర్ ఆవశ్యకం

### సిపిఆర్‌తో వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చు

### కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సి.హెచ్.వెంకటరమణ

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు8 : గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్‌కు గురైన వ్యక్తికి అత్యవసర సమయంలో సకాలంలో సీపీఆర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సి.హెచ్.వెంకటరమణ అన్నారు. జీ.ఎం ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులకు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై ప్రాథమిక అవగాహనతో పాటు శిక్షణ కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా పని ప్రదేశాల్లో అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్యం, భద్రతకు సంస్థ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు ప్రాథమిక సహాయం అందించే విధానాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్‌కు గురైన వ్యక్తిని గుర్తించడం, స్పందన, శ్వాసను పరిశీలించడం, అత్యవసర వైద్య సహాయం కోసం సమాచారం అందించడం, ఛాతీపై కంప్రెషన్స్ చేయడం, అవసరమైన సందర్భాల్లో ఏఈడీ పరికరాన్ని వినియోగించడం వంటి అంశాలపై శిక్షకులు అవగాహన కల్పించారు. అనంతరం ఉద్యోగులతో ప్రాక్టికల్‌గా సీపీఆర్ చేయించి, సరైన విధానాన్ని ఎంఆర్‌ఎస్ సిబ్బంది వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో తొలి కొన్ని నిమిషాలు ఎంతో కీలకమని, వైద్య సిబ్బంది చేరుకునేలోపు సరైన పద్ధతిలో సీపీఆర్ అందించడం ద్వారా బాధితుడి ప్రాణాలను నిలబెట్టే అవకాశం ఉంటుందని శిక్షకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, ఇన్‌చార్జ్ ఎంఆర్‌ఎస్ అనంతరామయ్య, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌర్య, డీవైపీఎం హరీష్, సీనియర్ పీఓ మురళి, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ సి.హెచ్. సాగర్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ కె. సౌజన్యతో పాటు వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# జలధార - జలహారతి ఇక నిరంతర కార్యక్రమం

### ఎల్‌నినోతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### సాగు,తాగునీటితో పాటు, పరిశ్రమలకు నీటి సరఫరా

### పక్కా ప్రణాళికతో ముందుకు సాగాల్సిందే

### అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి,ఆగస్టు8 : జలధార – జలహారతి ఇక నిరంతర కార్యక్రమమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. జలధార – జలహారతిపై సీఎం శనివారం సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు ప్రణాళికతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నీటి లభ్యత తగ్గినా పరిశ్రమలకు అవసరమైన నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. నీటి పొదుపు, వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ ఏడాది సాధారణం కంటే 39 శాతం తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జూన్ నుంచి డిసెంబర్‌లో సాధారణ వర్షపాతం 867 మిల్లీమీటర్లుగా ఉందని వెల్లడించారు. కాగా.. ప్రస్తుతం 525 మిల్లీమీటర్లు మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఆగస్టులో 56 శాతం లోటు వర్షపాతం ఉండే అవకాశం ఉందని తెలిపారు. రిజర్వాయర్ల నీటి నిల్వలపైనా ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశాలు ఉన్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. ఏపీలోని వివిధ బేసిన్లలో ప్రస్తుతం 563.05 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. గతేడాది ఇదే సమయానికి 825.67 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. ఆగస్టు నుంచి భూగర్భ జలమట్టాలు మరింత పడిపోయే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తాగునీటి నిల్వలు, సరఫరాపై పక్కా ప్రణాళిక రూపొందించాలని సీఎం మార్గనిర్దేశర చేశారు. వెలుగోడు, గోరకల్లు, అవుకు, జీడిపల్లి, చెర్లోపల్లి రిజర్వాయర్లలో తాగునీటిని నిల్వ చేయాలని సూచించారు. నాగార్జునసాగర్ కాలువల ద్వారా వివిధ జిల్లాలకు తాగునీటి కేటాయింపులు సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. అందుబాటులోకి వచ్చిన నీటిని ఒడిసి పట్టుకోవాలని సూచించారు. ఆయా ప్రాజెక్టుల్లోకి వస్తున్న నీటిని సమర్థంగా వినియోగించి రిజర్వాయర్లు నింపాలని మార్గనిర్దేశర చేశారు. తాగునీటి వసతి లేని ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాలకు నీటి సరఫరా కోసం ట్యాంకర్లను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ సాగులో ఉన్న పంటలను కాపాడాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని ప్రాధాన్యం మేరకు వినియోగించాలని మార్గనిర్దేశర చేశారు. తక్కువ నీటి వినియోగంతో సాగు చేసే పంటలను భవిష్యత్తులో ప్రోత్సహించాలని సూచించారు. వర్షాభావంతో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పశువులకు మేత, నీటి లభ్యతను ముందుగానే నిర్ధారించాలని పేర్కొన్నారు. అవసరమైన ప్రాంతాల్లో గోకులాలను సిద్ధం చేయాలని సూచించారు. పశుసంపద రక్షణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. నీటి వనరుల సంరక్షణ నిరంతరం కొనసాగాలని సీఎం తెలిపారు. చాలాకాలంగా నీటి లభ్యత లేని చెరువులు, కాల్వలను గుర్తించి నీరు అందించాలని సూచించారు. అదనపు నీరు ఉన్న ప్రాంతాల నుంచి కొరత ఉన్న ప్రాంతాలకు మైక్రో బేసిన్ అనుసంధాన అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. జలధార – జలహారతి కింద 82,865 పనులు గుర్తించామని.. 79,826 పనులు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. జలధార – జలహారతి కింద రూ.3,409.35 కోట్ల పనులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. చెరువులు, ఫీడర్ ఛానళ్లు, ఫార్మ్ పాండ్లు, ట్రెంచ్‌ల తవ్వకం పనులు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ముందస్తు ప్రణాళికతో పనిచేస్తే భవిష్యత్తు నీటి సమస్యలను సమర్థంగా ఎదుర్కొవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## 2028 నాటికి ఎయిర్ ట్యాక్సీలు

### కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై పరీక్షలు

### విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

బెంగళూరు,ఆగస్టు8 : 2028 నాటికి దేశంలో ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని, ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై పరీక్షలు వచ్చే ఏడాది వేగవంతం కానున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. బెంగళూరులో సర్లా ఏవియేషన్ కొత్త ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవంలో రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. ఎలక్ట్రిక్ వర్టికల్ టేక్-ఆఫ్ అండ్ ల్యాండింగ్ విమానాలు బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి రద్దీగా ఉండే మహానగరాలకు కొత్త రవాణా మార్గాన్ని అందించగలవని అన్నారు. బెంగళూరులోనే కాకుండా, ముంబై, ఢిల్లీలలో కూడా వీటికి చాలా అవసరం ఉందని ఆయన చెప్పారు. 2028 నాటికి దేశంలో ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీలను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఎలక్ట్రిక్ వర్టికల్ టేక్-ఆఫ్ అండ్ ల్యాండింగ్ సాంకేతికత ద్వారా బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి మహానగరాల్లో ట్రాఫిక్ సమస్య భారీగా తగ్గుతుందని మంత్రి తెలిపారు. గంటన్నర నుంచి రెండు గంటలు పట్టే ప్రయాణ సమయం కేవలం 20 నుంచి 30 నిమిషాలకు తగ్గుతుందని స్పష్టం చేశారు. 'సర్లా ఏవియేషన్' కంపెనీకి డిజైన్ ఆర్గనైజేషన్ అప్రూవల్ ను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ మంజూరు చేసిందని, నిబంధనలు, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా వచ్చే ఏడాది పూర్తిస్థాయి టెస్టింగ్ ఫేజ్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఎయిర్ ట్యాక్సీ ప్రత్యేకతలు ముఖ్యంగా ఇది పైలట్‌తో పాటు ఆరుగురు ప్రయాణికులను తీసుకెళ్లగలదు. ఇందులో మొత్తం 7 ఎలక్ట్రిక్ మోటార్లు ఉంటాయి (6 టేకాఫ్ కోసం, 1 ముందుకు వెళ్లేందుకు) ఇది ప్యూర్ ఎలక్ట్రిక్ ఆధారిత విమానం అయినప్పటికీ, అవసరమైతే గాల్లోనే బ్యాటరీ ఛార్జ్ చేసుకునేలా టర్బో-జెనరేటర్ అమర్చే వెసులుబాటు కూడా దీని డిజైన్‌లో ఉంది. స్వదేశీ తయారీ కావడంతో తక్కువ ధర: విమానయాన పరికరాలు (అవియోనిక్స్) మినహా మిగిలిన విడిభాగాలన్నీ భారత్‌లోనే తయారు కానున్నందున ప్రయాణ ధరలు సామాన్యులకు సైతం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. నిఖిల్ కామత్ (జెరోధా), బిన్నీ బన్సాల్ (ఫ్లిప్‌కార్ట్) వంటి దిగ్గజాల మద్దతు ఉన్న ఈ స్టార్టప్‌తో ఇప్పటికే బెంగళూరు ఎయిర్‌పోర్ట్ శంషాబాద్/లాస్ట్ మైల్ కనెక్టివిటీ కోసం, మణిపాల్ హాస్పిటల్స్ ఎయిర్ అంబులెన్స్ సేవల కోసం ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ సాంకేతికత అందుబాటులోకి వస్తే నగర ప్రయాణాలే కాకుండా ఎయిర్ అంబులెన్స్, అత్యవసర వైద్య రవాణా, కార్గో సేవల రంగంలో భారత్ సరికొత్త రికార్డు సృష్టించడమే కాక విదేశాలకు కూడా విమానాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటుందని కేంద్ర మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

## మహిళా ఎస్ఐపై దాడి కేసు

### వైసీపీ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ అరెస్ట్

శ్రీకాకుళం,ఆగస్ట్8 : శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలస వైసీపీ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్‌ను ఏపీ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. చిలకపాలెం వద్ద రవిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహిళా ఎస్ఐపై దాడి కేసులో అతను ఏ-1గా ఉన్నారు. పది రోజులుగా పోలీసులు కళ్లుగప్పి రవి తిరుగుతున్నాడు. గత నెల 30వ తేదీన మాజీమంత్రి అప్పలరాజు ములాఖత్ కోసం వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకాకుళం జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా భారీగా కార్యకర్తలతో జగన్‌కు స్వాగతం పాలకటానికి చింతాడ రవి వచ్చాడు. కొట్టారోడ్డు వద్ద బందోబస్తులో ఉన్న మహిళా ఎస్ఐపై దురుసుగా ప్రవర్తించటంతో పాటు అసభ్యంగా రవి, అతని అనుచరులు వ్యవహరించారు. ఈ ఘటనపై ఏపీ ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ క్రమంలోనే చింతాడ రవితో పాటు 28 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి అతను పరారీలో ఉన్నాడు. రవి కోసం విస్తృతంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు గాలించారు. ఇవాళ సాయంత్రం 7 గంటల సమయంలో ఎచ్చెర్ల మండలం చిలకపాలెం వద్ద చింతాడ రవికుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## సీతారామ నీళ్లను నిర్వాసితులకే అందించాలి

### బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకూరి రమేష్

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు8 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వర్షాధార సాగు భూములకు ప్రాణాధారమైన సీతారామ ఎత్తిపోతల పథకం నీళ్లను ముందుగా స్థానిక భూ నిర్వాసితులకే మళ్లించాలని, స్థానిక అవసరాలు తీర్చకుండా ఇతర ప్రాంతాలకు తరలించడం సరికాదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకూరి రమేష్ అన్నారు. జూలూరుపాడు మండల కేంద్రంలో శనివారం జరిగిన బీజేపీ కిసాన్ మోర్చా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ?గోదావరి జలాలు తమ పొలాలకు మళ్లుతాయనే ఆశతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులు సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి తమ విలువైన భూములను త్యాగం చేశారన్నారు. ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా గత రెండు నెలలుగా ఈ ప్రాంత రైతులకు నీళ్లు అందించకుండా నాగార్జునసాగర్ కాలువల్లోకి జలాలను తరలించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నీటి ఎద్దడి ఉన్న స్థానిక ప్రాంతాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించిన తర్వాతే మిగులు జలాలను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులపై నిజమైన ప్రేమ ఉంటే, తక్షణమే ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ?సీతారామ ప్రాజెక్టు భూసేకరణ కింద నిర్వాసితులైన రైతులకు ఎకరానికి రూ.21 లక్షల చొప్పున నిధులు కేటాయించి చెల్లించాలని, సాగునీరు అందక నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే అవకాశం ఉన్న ప్రతి చెరువుకూ సీతారామ జలాలను తక్షణమే విడుదల చేయాలని, రాబోయే రబీ సీజన్ నాటికి జిల్లాలోని ప్రతి వ్యవసాయ భూమికీ సాగునీరు అందేలా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ?మరోవైపు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఎరువుల సబ్సిడీ రూపంలో లక్షల కోట్లు భరిస్తూ ఒక్కో బస్తాపై సుమారు రూ.2,000 వరకు వెసులుబాటు కల్పిస్తోందని తెలిపారు. అయితే, కనీసం బస్తాకు అయ్యే రూ.20 నుండి రూ.30 రవాణా ఛార్జీలను కూడా రాష్ట్ర ప్రభుత్వం భరించకపోవడం శోచనీయమని, ఆ రవాణా ఛార్జీలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మాదినేని సతీష్, మండల అధ్యక్షులు బుక్యా రమేష్, నాయకులు సిరిపురపు ప్రసాద్, తెల్లం నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సిరిపురపు పుల్లారావు, బయ్యవరపు వెంకటేశ్వర్లు, కృష్ణ పాల్గొన్నారు.

## బాబాయి మృతిని తట్టుకోలేక అబ్బాయి ఆత్మహత్య

ఒంగోలు : ప్రకాశం జిల్లా కంభంలో తీవ్ర విషాదం ఘటన చోటుచేసుకుంది. బాబాయి మృతి చెందడాన్ని తట్టుకోలేక ఓ యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. బాబాయి మణికుమార్ మృతి చెందిన విషయం తెలుసుకున్న క్లైమ్ బాబు అనే యువకుడు.. తీవ్ర మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ బాధలోనే కంభం రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ప్రాణాలు తీసుకున్నాడు. ఒకే కుటుంబంలో వరుసగా ఇద్దరు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న మణికుమార్ కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితి విషమించడంతో ఆయనను గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ మణికుమార్ మృతి చెందారు. బాబాయి మృతి వార్త క్లైమ్ బాబును తీవ్రంగా కలిచివేసినట్లు తెలుస్తోంది. బాబాయితో ఉన్న అనుబంధం కారణంగా ఆయన మృతిని జీర్ణించుకోలేక తీవ్ర మనోవేదనకు గురైన బాబు.. కంభం రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మణికుమార్, ÷–లకైమ్ బాబు మృతదేహాలకు కుటుంబ సభ్యులు ఒకేసారి అంత్యక్రియలు నిర్వహించారు. ఒకే కుటుంబంలో ఇద్దరి అంత్యక్రియలు ఒకేసారి జరగడం చూసి స్థానికులు సైతం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన కంభం ప్రాంతంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## 10న కలిదిండికి సిఎం చంద్రబాబు రాక

### రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొననున్న సిఎం

అమరావతి,ఆగస్ట్8 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 10న ఏలూరు జిల్లా కలిదిండి మండలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమంతో పాటు ప్రజా వేదిక, క్యాడర్ సమావేశాల్లో ఆయన పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించిన అధికారిక పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఆ రోజు ఉదయం 10:45 గంటలకి కలిదిండి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌కు హెలికాప్టర్‌లో సీఎం చంద్రబాబు చేరుకుంటారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలకనున్నారు. అనంతరం ఉదయం 11 గంటలకు కలిదిండి తహసీల్దార్ కార్యాలయానికి ఆయన చేరుకుంటారు. 11 గంటల నుంచి 11:45 వరకు రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి నిర్వహిస్తారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కారాల దిశగా చర్యలు చేపడతారు. ఆ తర్వాత కలిదిండిలో ప్రజా వేదిక వద్దకు చేరుకుంటారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించనున్నారు. ఉదయం 11:55 నుంచి మధ్యాహ్నం 2:05 వరకు ప్రజా వేదిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. మధ్యాహ్నం 2:55 గంటలకు వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో పార్టీ శ్రేణులతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహిస్తారు. 2:55 నుంచి సాయంత్రం 4:25 వరకు క్యాడర్ సమావేశంలో పాల్గొని వారికి దిశానిర్దేశర చేయనున్నారు. సాయంత్రం 4:35 గంటలకు కలిదిండి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌కు చేరుకుంటారు. అనంతరం 4:40 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 4:55 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకోనున్నారు.


### రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యం

### పికిల్‌బాల్ లీగ్ ప్రారంభోత్సవం

విజయవాడ, ఆగస్టు 7 : ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా నిర్వహిస్తున్న అమరావతి పికిల్‌బాల్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజయవాడలోని నైట్రో పికిల్‌బాల్ కేఫే వేదికగా ఈ నెల 9వ తేదీ వరకు ఈ లీగ్ పోటీలు జరగనున్నాయి

క్రైమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక






# రామాయణ తొలుత విదేశాల్లో విడుదల

రామాయణం ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ' ప్రపంచవ్యాప్త విడుదలపై నిర్మాత నమిత్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు. ఈ సినిమాను అంతర్జాతీయ మార్కెట్‌లో ముందుగా.. ఆ తర్వాత భారత్‌లో విడుదల చేసేలా వినూత్న వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో ఆయన మాట్లాడారు. నవంబర్ 6న విదేశాల్లో 'రామాయణ' విడుదల చేస్తున్నాం. విదేశీ మార్కెట్లలో సినిమాల విడుదల సాధారణంగా శుక్రవారం నుంచే ప్రారంభమవుతుంది. ఇండియాలో మాత్రం దీపావళి నవంబర్ 8 రోజే విడుదల చేస్తాం అని చెప్పారు. దిగ్గజ దర్శకుడు నితీశ్ తివారీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ బ్జడెట్ దృశ్యకావ్యంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణాసురుడిగా యష్, హనుమంతుడిగా సన్నీ దేవోల్, లక్ష్మణుడిగా రవి దూబె నటిస్తున్నారు. ఆస్కార్ విజేతలు ఏ.ఆర్. రెహమాన్, హన్స్ జిమ్మర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇండియాలో ధర్మ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండగా, ఓవర్సీస్ హక్కులను సోనీ పిక్చర్స్ దక్కించుకుంది. సంగీత హక్కులను టీ-సిరీస్ రూ. 75 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సమాచారం.



# కొరియన్ కనకరాజుతో హిట్ కొట్టిన వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌కు గత కొంతకాలంగా హిట్ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కొరియన్ కనకరాజు' వరుణ్ తేజ్‌కు భారీ ఊరటనిచ్చేలా బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ హారర్ కామెడీ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితిక నాయక్ హీరోయిన్‌గా నటించింది. సత్య కీలక పాత్రలో కనిపించారు. విడుదలకు ముందు నుంచే మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. తాజా సమాచారం ప్రకారం 'కొరియన్ కనకరాజు' ప్రీమియర్స్, తొలి రోజు కలిపి రూ.10.2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కిన సినిమాకు ఇది మంచి ఓపెనింగ్‌గా చెప్పొచ్చు. అంతేకాదు.. వరుణ్ తేజ్ కెరీర్‌లో ఇదే బిగ్గెస్ట్ ఓపెనర్గా నిలిచినట్లు మేకర్స్ వెల్లడించారు. గోతంలో వరుణ్ తేజ్‌కు అత్యధిక ఓపెనింగ్ అందించిన 'గద్దలకొండ గణేశ్' సినిమాను 'కొరియన్ కనకరాజు' అధిగమించింది. దీంతో చాలా కాలం తర్వాత వరుణ్ తేజ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.దేశీయ మార్కెట్‌తో పాటు ఓవర్సీస్‌లోనూ సినిమా మంచి ఆరంభాన్ని అందుకుంది. ముఖ్యంగా అమెరికాలో ఇప్పటివరకు 1.75 లక్షల డాలర్ల గ్రాస్ సాధించినట్లు సమాచారం. సినిమా థియేట్రికల్ రైట్స్‌కు అనుగుణంగా చూస్తే ఇదే ట్రెండ్‌ను కొనసాగిస్తే బ్రేక్ ఈవెన్ దిశగా వెళ్లే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్స్‌లో కూడా 'కొరియన్ కనకరాజు' మంచి జోరు చూపించింది. బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ యాప్‌లలో కలిపి 2.5 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు చిత్ర బృందం వెల్లడించింది. తొలి రోజు వసూళ్లతో పాటు సినిమాకు వస్తున్న మౌత్ టాక్ కూడా పాజిటివ్‌గా ఉండటం మేకర్స్‌కు మరింత కలిసొచ్చే అంశంగా మారింది.




# తుడురుమ్‌లో అద్భుత నటన

### టాలెట్ ప్రూవ్ చేసుకున్న శోభన



ఇప్పటి జనరేషన్ కు అంతగా తెలియని ఓ అద్భుతమైన నటి శోభన. పేరుకు మలయాళమ్మాయి అయినప్పటికీ తెలుగులో ఆమెకు కల్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. 80-90స్‌లో వెండి తెరను ఓ ఊపు ఊపేసిందీ ఈ భామ. క్లాసికల్ డ్యాన్సరైన శోభన కళ్లతోనే హావా భావాలు పలికించగలదు. 40 ప్లస్, 50 ప్లస్‌లో హీరోయిన్లుగా రాణించాలంటే మాటలు కాదు. శోభన మరోసారి సిల్వర్ స్క్రీన్ పై మెరుపులు మెరిపించడమే కాదు ఆమె నటిస్తే రికార్డులు క్రియేట్ అయ్యేలా ఇంపాక్ట్ క్రియేట్ చేస్తోంది. అప్పుడెప్పుడో 18 ఏళ్ల క్రితం తెలుగు తెరకు దూరమైన శోభన కల్కి 2898ఏడీ మరియంగా మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి పవర్ ఫుల్ ఫెర్మామెన్స్ చూపించింది. 2024లో వచ్చిన కల్కి ఆ ఏడాది హయ్యెస్ట్ సెకండ్ గ్రాసర్ చిత్రంగా నిలిచింది. తెలుగులోనే కాదు మలయాళంలో కూడా సరికొత్త రికార్డులు సృష్టిస్తోన్న తుడరుమ్‌లో కూడా వన్ ఆఫ్ ది పార్ట్ అయ్యింది శోభన. సుమారు 15 ఏళ్ల తర్వాత మోహన్ లాల్‌తో జోడీ కట్టింది. ఏప్రిల్ 25న రిలీజైన ఈ సినిమా 20 రోజుల్లోనే రూ. 200 కోట్లను కొల్లగొట్టి మలయాళంలో అతిపెద్ద బ్లాక్ బస్టర్ చిత్రంగా నిలిచింది. లలితగా లాలట్టన్ భార్యగా చాలా సింప్లీ లుక్కులో కట్టిపడేసింది. ఇలా బ్యాక్ టు- బ్యాక్ హిట్ చిత్రాలను తన ఖాతాలో వేసుకుని 55 వయస్సులో ఏజ్ ఈజ్ జస్ట్ ఎ నంబర్ అని ప్రూవ్ చేస్తూ.. తన తరం నటీమణులకు ఇన్స్పిరేషన్ అవుతోంది. ఈ ఏడాదే ఆమెను పద్మ భూషణ్ అవార్డ్ వరించింది.



# స్కూల్ రోజులు గుర్తుకొచ్చాయి!

'నిర్మాతలు వరుసగా ఎందుకు సినిమాలు చేస్తారో ఇప్పుడర్థమైంది. ప్రేక్షకుల్ని నవ్వించాలన్నదే వారి లక్ష్యం. ఈ సినిమా షూటింగ్ టైంలో నాకు స్కూల్ రోజుల్లోని వేసవి సెలవులు గుర్తుకొచ్చాయి. మాకు ఎలాగైనా సినిమా చూపించాలని అమ్మ తపన పడేది. థియేటర్‌లో సినిమా చూస్తూ అన్నయ్యతో గొడవపడటం, సినిమా గురించి అదే పనిగా చర్చించుకోవడం%ొ%ఇలాంటి జ్ఞాపకాలను ప్రేక్షకులకు అందించాలనే సంకల్పంతోనే నిర్మాణ సంస్థను స్థాపించాను' అని చెప్పింది అగ్ర కథానాయిక సమంత. ఆమె నిర్మాతగా మారి ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన 'శుభం' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ హారర్ కామెడీ మూవీకి ప్రవీణ్ కండ్రేగుల దర్శకుడు. శుక్రవారం సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ పై విధంగా స్పందించింది. నిర్మాతగా మారిన తర్వాత సినిమాను చూసే దృష్టికోణం మారిందని, నటిగా ఉన్నప్పుడు సినిమా రివ్యూల్లో తనకు సంబంధించిన విషయాలను ముందుగా చదివేదాన్నని, ఇప్పుడు అందరి గురించి ఆలోచిస్తున్నానని సమంత తెలిపింది. ఈ సినిమా నిర్మాణం విషయంలో మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో సపోర్ట్ చేసిందని, టీమ్ అందరి కృషి వల్లే ఇంతటి విజయం సాధ్యమైందని సమంత ఆనందం వ్యక్తం చేసింది.

# కన్నప్ప చరిత్ర తెలియని వారే తప్పు పడతారా ?

### మూవీ ప్రమోషన్‌లో మంచు విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు

నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న విష్ణు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కన్నప్ప సినిమా ఎలా ఉంటుందో తెలియకుండానే కొంతమంది ఇందులోని సన్నివేశాలను తప్పుపడుతూ సెన్సార్ బోర్డ్‌కు లెటర్లు రాశారు. అది తెలిసి వాళ్లకు మన చరిత్ర గురించి తెలియదని నవ్వుకున్నాను. శ్రీకాళహస్తి లోని అర్చకులందరికీ 'కన్నప్ప'ను చూపించాం. ఏమైనా పొరపాట్లు- ఉంటే చెప్పమని అడిగాం. ఇందులో ఒక్క ఫ్రేమ్ కూడా మార్చొద్దని వారు అన్నారు. 'భక్తి అంటే ఏంటో ఇందులో చూపించారుని ప్రశంసించారు. అదే నా బలం. ఈ చిత్రం కోసం అనుకున్న దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టాను. ఎంత అనేది మాత్రం చెప్పను. ఇటీవల ఎదురైన పరిస్థితుల వల్ల నేను బాధ పడ్డాను. బాధ అనేది చిన్న పదం అవుతుంది. ప్రస్తుతం నేను దేని గురించి ఆలోచించడం లేదు. మా నాన్న సంతోషంగా ఉండాలి. ఆయన పడిన కష్టానికి నేను ఆయనకు మంచి పేరు తీసుకురాకపోయినా ఫర్వాలేదు. కానీ.. ఆయనకు చెడ్డపేరు తీసుకురాకుడదు. అదే నా తపన. నేను ఇప్పుడు పూర్తిగా శివ భక్తుడిగా మారిపోయాను. ఆయన ధ్యానం చేసుకుంటున్నా కాబట్టి పాజిటివ్‌గా ఉండగలుగుతున్నాను. నేను, ప్రభాస్ చాలా క్లోజ్. అతడు ఎంత గొప్ప నటుడో అతడికి కూడా తెలియదు. ప్రభాస్‌లా చాలా తక్కువమంది ఉంటారు. కెరీర్ ప్రారంభంలో అందరూ సింపుల్‌గానే ఉంటారు. కానీ.. ఇంతపెద్ద స్టార్‌గా ఎదిగాక కూడా అలానే ఉండడం అతని గొప్పతనం. మేము ఎప్పటికీ సోదరులమే. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనం కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరుకుంటున్నాడు. అందుకే ఎన్ని జన్మలకైనా అతడికి రుణపడి ఉంటాను. ఈ కథ కోసం ఎంతోమంది సాయం చేశారు. విజయేంద్రప్రసాద్ సలహాలు కూడా తీసుకున్నాను. మోహన్‌లాల్ పాత్ర అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుంది. 'కన్నప్ప' భారీ స్థాయిలో విడుదల కానుంది. 2000లకు పైగా థియేటర్‌లలో దీన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ స్థాయిలో విడుదల అవుతున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. ఈ విషయంలో ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్‌లకు థాంక్స్ చెప్పాలి. ఒక నటుడిగా మంచి పేరు సొంతం చేసుకోవాలన్నదే నా కోరిక అన్నారు.




# హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్‌తో నీహారిక

### నమ్మలేక పోతున్నానంటూ ఎమోషనల్

ప్రపంచవ్యాప్తంగా యాక్షన్ ప్రియులు ఎంతగానో అభిమానించే టామ్ క్రూజ్‌ను కలవడం సంతోషంగా ఉందని నటి నీహారిక చెప్పారు. ఇది నిజమేనని నమ్మడానికి చాలా సమయం పట్టేలా ఉందని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అంతేకాకుండా.. కలలో కూడా తాను ఇలాంటిది ఊహించలేదంటూ తన ఆనందాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని చూసిన సినీ ప్రముఖులు, నెటిజన్లు.. నువ్వు సూపర్ లక్కీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హాలీవుడ్ ప్రముఖ నటుడు టామ్ క్రూజ్‌ను సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, నటి నిహారిక కలిశారు. టామ్ క్రూజ్ నటించిన 'మిషన్ ఇంపాసిబుల్: ద ఫైనల్ రెకనింగ్' సినిమా ప్రీమియర్ యూకేలో జరిగింది. తమ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సోషల్‌మీడియా తారలను ఈ ప్రీమియర్ షోకు టీ-మ్ ఆహ్వానించింది. ఇందులో పాల్గొన్న నిహారిక.. టామ్ క్రూజ్‌తో ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్న 'మిషన్ ఇంపాసిబుల్' ఫ్రాంఛైజీల్లో భాగంగా రూపొందిన ఎనిమిదో చిత్రమిది. స్పై యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో క్రిస్టోఫర్ మేక్‌క్వారీ దీనిని రూపొందించారు. శనివారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టామ్ క్రూజ్ కేన్స్ వేడుకల్లోనూ పాల్గొన్నారు. 'మిషన్ ఇంపాసిబుల్: ది ఫైనల్ రెకనింగ్' ను కేన్స్‌లో ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఐదు నిమిషాల పాటు- నిలబడి చప్పట్లు- కొట్టడం విశేషం. దీంతో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. 'ఈ ఫ్రాంఛైజీలో నన్ను భాగం చేసినందుకు దర్శకుడికి కృతజ్ఞతలు. నా దశాబ్దాల ప్రయాణంలో నేను వేసిన ప్రతి అడుగుకు మీరు సహకరించారు. ఈరోజు ఇక్కడ కేన్స్‌లో ఇలాంటి అద్భుతమైన క్షణాలు గడుపుతానని కలలో కూడా ఊహించలేదని అన్నారు. సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా పేరు తెచ్చుకున్న నిహారిక ప్రస్తుతం సినిమాల్లోనూ యాక్ట్ చేస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com